

# మహిళలపై అనుచిత వ్యాఖ్యలు

**మాజీ చైర్మన్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన మహిళలు**

**కల్వకుర్తి, అక్టోబరు 5 (వుదయం ప్రతినిధి):**

మహిళలకు అక్రమ సంబంధాలు అంటగడుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యంపై కల్వకుర్తి పట్టణ మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను అగౌరవంగా మాట్లాడుతూ నీచపు రాజకీయాలు చేస్తున్నారంటూ సోమవారం పట్టణ మహిళలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు.

ముందుగా పట్టణ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న మహిళలు ఎడమ సత్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడటం, లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదని ఫిర్యాదులో పేర్కొన్నారు.అనంతరం పాలమూరు చౌరస్తాకు చేరుకుని మాజీ చైర్మన్ ఎడమ సత్యం దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. తమ నీచపు రాజకీయాల్లోకి మహిళామణులను లాగవద్దని హెచ్చరించారు.గృహిణులు కుటుంబం కోసం అహర్నిశలు కష్టపడుతుంటే వారిని కించపరిచేలా అసభ్య పదజాలంతో దూషించడం దారుణమని మండిపడ్డారు. ఇంకోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. మనుషుల్లా కాకుండా రాక్షసుల్లా వ్యవహరిస్తున్న రాజకీయ నాయకులకు మహిళలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.ఒక ఆడదాని గర్భంలో జన్మించి ఇంత నీచమైన రాజకీయాలు చేయడం అవసరమా అని ప్రశ్నించారు. మహిళలను గౌరవించడం తెలియని వ్యక్తులు రాజకీయాల్లో ఉండటానికి అనర్హులని విమర్శించారు. బహిరంగంగా మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, స్థానిక నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ కార్యవర్గంలో
# పేట జిల్లాకు పెద్దపీట





**నారాయణపేట టౌన్ అక్టోబర్5 (వుదయం ప్రతినిధి)**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పాలమూరు విభాగ్ ఆధ్వర్యంలో 3,4 తేదీల్లో వనపర్తి జిల్లాలో నిర్వహించిన విభాగ్ అభ్యాస వర్గలో నూతనంగా వివిధ జిల్లాల వారికి బాధ్యతలు ఇచ్చారు. నేపథ్యంలో నారాయ ణపేట జిల్లాకు పెద్దపీట వేశారు.ఎస్ ఎఫ్ డి జిల్లా ఇన్చార్జి గాసందీప్ కుమార్ ,సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి గా తరుణ్ నామాజీ,ఖేలో భారత్ ఇంఛార్జి గా శరణ్ లను పాలమూరు విభాగ్ ప్రముఖ కర్నే రామచందర్ వీరిని నియమించారు.ఈ విభాగ అభ్యాస వర్గలో రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు, విభాగ ప్రముఖ కర్ణ రామచంద్ర , విభాగ సంఘటన మంత్రి కాయం నరేంద్ర, పాలమూరు విభాగ్ కన్వీనర్ అర్జున్, పాలమూరు నగర సంఘ టన మంత్రి పృథ్వి, నారా యణపేట పూర్వ జిల్లా కన్వీనర్ నరేష్ , నారా యణపేట జిల్లా కన్వీనర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిలోనే ముక్తి ఉంది



**పొర దేవి మహారాజ్**

**నారాయణఖేడ్ అక్టోబర్ 05 (వుదయం)**

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలంజీవుల తండాలో ఘనంగా భోగ్ బండారా అన్నదాన కార్యక్రమం భక్తితోనే ముక్తి అన్నరు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండలం జీవుల తండాలో భోగ్ బండారా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమం మాజీ సర్పంచ్ దివ్యభారతి చరణ్ సింగ్ స్వగృహంలో ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోరా దేవి మహారాజ్ శేఖర్ మహారాజ్, బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ చౌహాన్ హాజరయ్యారు. అంతరం ఆయన మాట్లాడుతూ భక్తి మార్గంలో ప్రతి మానవుడు నడవడం వల్ల ముక్తి దొరుకుతుందన్నారు.

ఈకార్యక్రమంలో ఎక్స్ ఎంపీటీసీ రామచందర్, ఎక్స్ జెడ్పీటీసీ రవీందర్ నాయక్, మాజీ సర్పంచ్ లు రాజు నాయక్, విట్టల్, ఎక్స్ ఎంపీటీసీ హనుమంతు నాయక్, చంద్ర నాయక్, బాబు మహారాజ్ మరియు తండా నాయకులు, పూజారులు, భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అన్నదాన కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# న్యాయవాదులపై దాడులు అరికట్టాలి

**న్యాయవాది గూడెపు శ్రీధర్‌పై దాడిని ఖండిస్తూ చేర్యాల బార్ అసోసియేషన్ నిరసన**

**చేర్యాల, అక్టోబర్ 5 (వుదయం ప్రతినిధి):**

న్యాయవాదులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చేర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆరెళ్ల వీర మల్లయ్య డిమాండ్ చేశారు. చేర్యాల కోర్టు పరిధిలో న్యాయవాది గూడెపు శ్రీధర్ ఇంటిపై జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వీర మల్లయ్య మాట్లాడుతూ.. న్యాయవాది గూడెపు శ్రీధర్ ఇంటిపై దుండగులు దాడి చేసి, కారు అద్దాలను ధ్వంసం చేయడంతో పాటు ఆస్తి నష్టం కలిగించారని తెలిపారు. ఆయనను చంపుతామని బెదిరించినట్లు పేర్కొంటూ, ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులపై దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మెరుగు రమేష్, సీనియర్ న్యాయవాదులు భూమిగారి మనోహర్, పొన్నం సురేష్, నల్గొండ సంతోష్, తాటికొండ ప్రణీత్, గుస్క వెంకటేష్, పర్వతం రాములు, మోకు రాజిరెడ్డి, నీరటి రాజలింగం, దర్శనం ప్రశాంత్, అంకణి సురేందర్, బైరగోని ప్రసాద్, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి.. బాధితులకు భరోసా

**18 మంది ఫిర్యాదుదారుల సమస్యలను నేరుగా విన్న జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు**

**గద్వాల అక్టోబర్ 05 (వుదయం కరస్పాండెంట్)**



ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, బాధితులకు న్యాయం అందించాలనే లక్ష్యంతో ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు భరోసానిస్తోంది. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు, ఐపీఎస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 18 మంది ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్‌లో మాట్లాడి, ఫిర్యాదులపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నమ్మకమే పోలీస్‌శాఖకు బలమని పేర్కొంటూ, సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్లలో సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రజలు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని ఎస్పీ సూచించారు. ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణికి హాజరై తమ సమస్యలను తెలియజేసి పరిష్కారం పొందాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులుభూ వివాదాలు - 05

వ్యక్తిగత గొడవలు - 02భర్త వేధింపులు - 02కుటుంబ తగాదాలు - 03చీటింగ్ - 03ఇతర సమస్యలు - 03

ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పురోగతిని జిల్లా పోలీసు కార్యాలయం నుంచి నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఎస్పీ తెలిపారు. ప్రతి ఫిర్యాదుదారుడికి న్యాయం జరిగేలా పోలీస్‌శాఖ కట్టుబడి పనిచేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

# వృద్ధుల అనుభవాలు.. భావితరాలకు బాటలు

**పెద్దల విలువలు.. యువతకు దిక్సూచి**
**వయోవృద్ధుల హక్కులకు చట్టపరమైన రక్షణ**
**సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల, అక్టోబర్ 05 (వుదయం బ్యూరో)**




వయస్సు పెరిగిన కొద్దీ అనుభవం సంపదగా మారుతుందని.. వయోవృద్ధులు జీవితంలో నేర్చుకున్న పాఠాలు, సమాజంపై వారికి ఉన్న అవగాహన భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. వృద్ధుల సంక్షేమం, గౌరవప్రదమైన జీవనం కోసం ప్రభుత్వం కల్పిస్తున్న చట్టపరమైన హక్కులు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గద్వాలలోని బాలభవన్‌లో జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. హక్కులపై అవగాహన పెంచుకోవాలి' కుటుంబ వ్యవస్థలో వస్తున్న మార్పుల నేపథ్యంలో వయోవృద్ధులు కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. తమ హక్కులను తెలుసుకుని.. వాటిని కాపాడుకునేందుకు చట్టపరమైన మార్గాలను వినియోగించుకోవాలని సూచించారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ యాక్ట్-2007 ద్వారా వృద్ధుల సంక్షేమానికి అనేక రక్షణలు, అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పిల్లల పేరిట ఆస్తులు రాసిన తర్వాత వారు తల్లిదండ్రులను పట్టించుకోని పరిస్థితి ఎదురైతే.. చట్టంలోని నిబంధనల మేరకు ఆస్తులను తిరిగి పొందే అవకాశం ఉందని వివరించారు. ఇలాంటి అంశాలపై వృద్ధులు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వృద్ధ మహిళలకు రుణాలు' మహిళా సంఘాల ద్వారా 65 ఏళ్ల వయస్సు కలిగిన వృద్ధ మహిళలకు సైతం ప్రభుత్వం రుణాలు అందిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాలను వినియోగించుకుని స్వయం ఉపాధి, ఆర్థిక కార్యకలాపాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. వృద్ధాప్యాన్ని భారంగా భావించకుండా.. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, తమకు ఇష్టమైన వ్యాపకాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. యోగాతో ఆరోగ్యం.. ఆహ్లాదంతో జీవనం' గద్వాల లోని స్మృతివనంలో వయోవృద్ధుల కోసం యోగా షెడ్ నిర్మాణానికి చర్యలు చేపట్టి నట్లు కలెక్టర్ వెల్లడించారు. రెడ్‌క్రాస్ భవనంలో రిక్రియేషన్ సౌకర్యాలను కూడా కల్పించినట్లు తెలిపారు. వృద్ధులు ఒకరికొకరు కలుసుకుని తమ అనుభవా లను పంచుకునేలా అనుకూల వాతావ రణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇబ్బంది వస్తే.. నా దృష్టికి తీసుకురండి' వయోవృద్ధులకు ఏదైనా సమస్య ఎదురైతే సంబంధిత అధికారులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుం టామని భరోసా ఇచ్చారు. వయోవృద్ధులకు గౌరవం, భద్రత కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సేవలందించిన పెద్దలకు సన్మానంవివిధ రంగాల్లో విశేష సేవలందించిన వయోవృద్ధులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. సీనియర్ సిటిజన్ల హక్కులు, చట్టాలకు సంబంధించిన పుస్తకాలను విడుదల చేశారు. వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా నిర్వహిం చిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో సెర్ప్ రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్లు గిరిజా కళ్యాణి, మైథిలి, డీడబ్ల్యూఓ సునంద, డీఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, ఏపీడీ శ్రీనివాస్, డీసీపీఓ నరసింహ, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ అయ్యపూ రెడ్డి, సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షుడు మోహన్‌రావు, విశ్రాంత ఉద్యోగ సంఘం అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, పలువురు అధికారులు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

# గ్రంథాలయమా.. నిర్లక్ష్యాలయమా!

**మహిళలకు బాత్రూం సౌకర్యం కరవు.. నిరుద్యోగులకు అప్‌డేట్ పుస్తకాలు కరువు**
**ఏళ్లుగా సమస్యలపై మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథుడే లేరా?**
**కలెక్టర్ హామీ ఇచ్చినా ముందుకు సాగని బాత్రూం పనులు**
**లైబ్రేరియన్ తీరుపై పాఠకుల మండిపాటు.. బదిలీ చేయాలని డిమాండ్**
**సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం: కురువ పల్లయ్య**

**గద్వాల, అక్టోబర్ 05 (వుదయం బ్యూరో)**



విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన జిల్లా గ్రంథాలయం.. సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. చదువుకోవడానికి వచ్చే విద్యార్థులు, నిరుద్యోగులకు కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్న పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా మహిళా పాఠకులకు బాత్రూం సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నా సంబంధిత అధికారులు స్పందించడం లేదని పాఠకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏళ్లుగా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా పరిష్కారం కాకపోవడంపై పాఠకులు మండిపడ్డారు. సమస్యల పరిష్కారంలో లైబ్రేరియన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ.. తక్షణమే ఆయనపై చర్యలు తీసుకుని బదిలీ చేయాలని కోరుతూ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మహిళలకు కనీస గౌరవం లేదా?గ్రంథాలయంలో గంటల తరబడి చదువుకునే మహిళా పాఠకులకు కనీసం బాత్రూం సౌకర్యం లేకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందని వారు తెలిపారు. ఒకవైపు మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వాలు చెబుతుంటే.. మరోవైపు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో వారికి కనీస వసతి కల్పించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. బాత్రూం ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు చెప్పాలి? ఇంకా ఎన్ని రోజులు ఇబ్బందులు పడాలి?" అంటూ మహిళా పాఠకులు ఆవేదన వ్యక్తం చేశారు.

**చదువుకునే వారికి పుస్తకాలు కూడా లేవు!**

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులు, విద్యార్థులకు అవసరమైన తాజా పుస్తకాలు అందుబాటులో లేవని పాఠకులు తెలిపారు. ఉద్యోగ పరీక్షల సిలబస్ మారుతున్నా అందుకు అనుగుణంగా పుస్తకాలను అప్‌డేట్ చేయకపోవడంతో గ్రంథాలయంపై ఆధారపడుతున్న అభ్యర్థులు నష్టపోతున్నారని అన్నారు.గ్రంథాలయంలో చదువుకునే వాతావరణం ఉండాలి.. అందుకు కావాల్సిన పుస్తకాలు, మౌలిక సదుపాయాలు ఉండాలి. కానీ ఇక్కడ పరిస్థితి అందుకు పూర్తి విరుద్ధంగా ఉందని పాఠకులు ఆవేదన వ్యక్తం చేశారు.

కలెక్టర్ హామీకి విలువ లేదా? బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు, జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ.. గత రెండు, మూడు సంవత్సరాలుగా గ్రంథాలయ సమస్యల పరిష్కారం కోసం ఎన్నోసార్లు వినతిపత్రాలు సమర్పించినా పరిస్థితిలో మార్పు లేదని అన్నారు. బాత్రూం నిర్మాణానికి జిల్లా కలెక్టర్ స్వయంగా రూ.1.50 లక్షలు ఇస్తానని చెప్పినా, సంబంధిత గ్రంథాలయ సెక్రటరీ, లైబ్రేరియన్ ఆ పనులను ముందుకు తీసుకెళ్లకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.జిల్లా కలెక్టర్ స్వయంగా చొరవ తీసుకుని నిధులు ఇస్తానని చెప్పిన తర్వాత కూడా పని ఎందుకు మొదలు కాలేదు? అసలు అడ్డంకి ఎక్కడుంది? బాధ్యత ఎవరిది?" అని కురువ పల్లయ్య ప్రశ్నించారు. కొత్త భవనం నిర్మాణం.. ఎప్పటికి పూర్తవుతుంది? నిర్మాణంలో ఉన్న కొత్త గ్రంథాలయ భవనాన్ని కూడా వెంటనే పూర్తి చేసి పాఠకులకు అందుబాటులోకి తీసుకురా వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత గ్రంథాలయంలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, మహిళలకు బాత్రూం సౌకర్యం కల్పించాలని, అవసరమైన అప్‌డేట్ పుస్తకాలను అందుబాటులో ఉంచాలని కోరారు. గ్రంథాలయ నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యత నిర్ణయించాలని డిమాండ్ చేశారు. లైబ్రేరియన్ తీరుపై పాఠకులు చేసిన ఫిర్యాదును కూడా సీరియస్‌గా తీసుకోవాలని కోరారు.

ఇక మాటలు కాదు.. చర్యలు కావాలి ఇన్నాళ్లు వినతిపత్రాలు ఇచ్చాం.. అధికారుల చుట్టూ తిరిగాం.. ఇక ఓపిక పట్టే పరిస్థితి లేదు. విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళా పాఠకుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి. ప్రస్తుత గ్రంథాలయంలో మౌలిక వసతులు కల్పించడంతో పాటు కొత్త భవనాన్ని పూర్తి చేయాలి. లేదంటే పాఠకులు, విద్యార్థులను సమీకరించి పెద్దఎత్తున ఉద్యమం చేపడతాం" అని కురువ పల్లయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాఠకులు లక్ష్మీదేవి, రామేశ్వరి, మహేశ్వరి, భవాని, అనూష, జ్యోతి, ప్రియాంక, మధుప్రియ, శ్రావణి, వనిత, నీరజ, కిరణ్, నటరాజ్, సునీల్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి




**ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారం చూపాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ .**

**సంగారెడ్డి, అక్టోబర్ 5:వుదయం.**

ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలను స్వయంగా ఆలకించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులకు అర్జీలను పంపించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..**

ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి నిర్ణీత సమయంలో సత్వర పరిష్కారం చూపాలన్నారు. జిల్లా ప్రజావాణి దరఖాస్తులతో పాటు పెండింగ్‌లో ఉన్న సీఎం ప్రజావాణి దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 81 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. వీటిలో కలెక్టరేట్‌కు 53, సంగారెడ్డి డివిజన్‌కు 22 , నారాయణఖేడ్ డివిజన్‌కు 5 , జహీరాబాద్ డివిజన్‌కు 1 వినతి అందగా, అందోల్ డివిజన్‌కు ఎలాంటి వినతులు అందలేదని అధికారులు వెల్లడించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, సమస్యకు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, బీసీ సంక్షేమాధికారి జగదీష్, సంగారెడ్డి ఆర్డీఓ రాజేందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, పీడీ గృహనిర్మాణ శాఖ చలపతిరావు, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ ఎస్.బి. రామాచారి, జిల్లా సంక్షేమాధికారిణి లలిత కుమారి, అదనపు డీఆర్డీఓ బాలరాజ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



## వికలాంగులకు 4 శాతం
# రిజర్వేషన్ అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ కు వినతి**

**నారాయణపేట టౌన్ అక్టోబర్5 (వుదయం ప్రతినిధి)**

నారాయణపేట జిల్లాలోని జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ విభాగాల్లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయనున్న ఉద్యోగ పోస్టుల్లో వికలాంగులకు చట్టబద్ధంగా 4 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ( ఎన్ పి ఆర్ డి)నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల, జిల్లా ఆసుపత్రిలో వివిధ విభాగాల్లో ఔట్‌సోర్సింగ్ 149 ఉద్యోగాలు భర్తీకి సర్క్యులర్ జారీ చేయగా, ప్రస్తుతం అభ్యర్థుల నుంచి దరఖాస్తులు సమర్పించారు.వికలాంగుల హక్కుల చట్టం-2016 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలలో వికలాంగులకు 4 శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఈ చట్టం స్ఫూర్తిని దృష్టిలో ఉంచుకుని అర్హత కలిగిన వికలాంగ అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు.నారాయణపేట జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయనున్న అన్ని సంబంధిత పోస్టుల్లో అర్హత కలిగిన వికలాంగ అభ్యర్థులకు 4 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని వారిచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కే కాశప్ప, జిల్లా సహాయ కార్యదర్శి బసవరాజ్, జిల్లా నాయకులు చంద్రశేఖర్, రవి, అరవింద్, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బరిలో గద్వాల బాలికలు!



**ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌కు పవిత్ర, లక్ష్మి ఎంపిక**
**క్రీడాకారిణులను అభినందించిన జిల్లా కలెక్టర్**

**గద్వాల అక్టోబర్ 05 (వుదయం కరస్పాండెంట్)**

గద్వాల క్రీడా కీర్తిని జాతీయస్థాయికి తీసుకెళ్లేందుకు ఇద్దరు బాలికలు సిద్ధమయ్యారు. జాతీయస్థాయి జూనియర్ బాలికల ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు పవిత్ర, లక్ష్మిని జిల్లా కలెక్టర్ సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో అభినందించారు. గద్వాలలోని ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థిని పవిత్ర, బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని లక్ష్మి ఇటీవల ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచారు. క్రీడా మైదానంలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ ఉమెన్ యూత్ లీగ్ అండర్ 15 విభాగంలోని కేడీఆర్ క్లబ్‌కు ఎంపికయ్యారు. జాతీయ స్థాయి పోటీలకు సన్నద్ధం: ఈ నెల 7వ తేదీ నుంచి నిజామాబాద్‌లో నిర్వహించనున్న ఫుట్‌బాల్ శిక్షణ శిబిరంలో పవిత్ర, లక్ష్మి పాల్గొననున్నారు. శిక్షణ అనంతరం కర్ణాటకలోని బెలగావిలో నిర్వహించే జాతీయస్థాయి ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రాతినిధ్యం వహించనున్నారు. జాతీయస్థాయి వేదికపై తమ ప్రతిభను చాటి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని ఉత్సాహంగా ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రీడాకారిణులను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల్లో ప్రతిభ కనబరు స్తున్న విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, జాతీయస్థా యిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్ర మంలో 34 వ వార్డు మాజీ కౌన్సిలర్ మండల పాండు డీవైఎస్ఓ రామలింగేశ్వర గౌడ్, ఫుట్‌బాల్ శిక్షకులు హైమావతి, స్రవంతి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వరాలయంలో
# అట్టహాసంగా రుద్రాభిషేకం



**జహీరాబాద్, అక్టోబర్ 5:(వుదయం )**

జహీరాబాద్ పట్టణం అల్గోల్ రోడ్డులోని మంగళ గౌరీ సమేత శ్రీ సిద్దేశ్వరాలయంలో భాద్రపద మాసం పురస్కరించుకొని సోమవారం ఉదయం స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు సంగమేశ్వర స్వామి పట్టణానికి చెందిన చీలమామిడి విఠల్, గుండమ్మ, చీలమామిడి దత్తు, ఉమా, చీలమామిడి మణి, పూజ చీలమామిడి ప్రభు లా చేత రుద్రాభిషేకం క్రతువును జరిపించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి శివరుద్రప్ప ఆదేశాలమేరకు పలువురు మహిళల చేత కుంకుమార్చన కార్యక్రమం సైతం నిర్వహించారు. మహిళలు విష్ణు సహస్ర నామం, హనుమాన్ చాలీసా, శివాష్టకం, లలితా సహస్ర నామ పారాయణం చేశారు. ప్రతి అమావాస్య తో పాటు ప్రతి సోమవారం నాడు భక్తులకోసం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు సంగమేశ్వర స్వామి పేర్కొన్నారు. స్వామివారికి రుద్రాభిషేకం జరిపించిన భక్తుల ద్వారా అన్న ప్రసాద వితరణ జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ, హనుమాన్ చాలీసా కమిటీ, శివశక్తి సభ్యులు, భక్త జన మండలి బృందం, వివిధ ఆధ్యాత్మిక కేంద్రాల బాధ్యులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నగర్ కాలనీలో కుక్కల స్వైర విహారం

**తల్లిదండ్రుల్లో భయాందోళన, మున్సిపల్ కమిషనర్ స్పందించాలని వినతి**

**అచ్చంపేట, అక్టోబర్ 5 (వుదయం ప్రతినిధి )**



అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీలో వీధి కుక్కల బెడద తీవ్రంగా పెరిగింది. కుక్కలు గుంపులుగా తిరుగుతూ కాలనీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలను పాఠశాలలకు పంపాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు. ఏ సమయంలో కుక్కలు దాడి చేస్తాయోనని ఆందోళన చెందుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో నడవాలంటేనే భయంగా ఉందని కాలనీవాసులు వాపోతున్నారు.కావున అచ్చంపేట మున్సిపల్ కమిషనర్ మురళి వెంటనే స్పందించి కుక్కల బెడద నుండి కాలనీ ప్రజలను కాపాడాలని, వీధి కుక్కల సమస్య మళ్లీ పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని లక్ష్మీ నగర్ కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# అలుగులో అంగన్వాడీ మెడిసిన్



**- వైద్యారోగ్య శాఖ మెడిసిన్ తో పాటు అంగన్వాడీ మెడిసిన్ గా గుర్తింపు**

**బిజినేపల్లి, అక్టోబరు 05 (వుదయం ప్రతినిధి):**

గాంధీ జయంతి రోజున పాలెం చెరువు అలుగులో వెలుగు చూసిన వైద్యారోగ్య శాఖ మెడిసిన్ తో పాటు అంగన్వాడీ కేంద్రానికి చెందిన మెడిసిన్ కూడా ఉన్నట్లు తెలిసింది.వైద్యారోగ్య శాఖ మెడిసిన్ కాలం చెల్లిన మెడిసిన్ గా గుర్తించగా, అంగన్వాడీ కేంద్రానికి చెందిన మెడిసిన్ 2027 మార్చి వరకు చెల్లుబాటులో ఉందని అధికారులు గుర్తించారు.ఇప్పటికే వైద్యారోగ్య శాఖలో పని చేసే ఏఎన్ఎం విజయకు ఆ రోజే మెమో జారీ చేశారు. అంగన్వాడీ కేంద్రానికి చెందిన మెడిసిన్ పట్ల నిర్లక్ష్యంగా ఎవరు వ్యవహరించారనేది తేలాల్సి ఉంది. ఈ విషయంలో అధికారులు విచారణ చేస్తారా లేక వదిలేస్తారా అని ఆ శాఖలో పని చేసే సిబ్బంది గుసగుసలాడుతున్నారు.

# ధనసిరిలో జాయింట్ సర్వే



**జహీరాబాద్, అక్టోబర్ 5:(వుదయం)**

మొగుడంపల్లి మండలం ధనసిరి గ్రామంలో ఒక కుంటకు సంబంధించి మండల సర్వేయర్, ఇరిగేషన్ అధికారులు కలిసి సోమవారం నాడు జాయింట్ సర్వే నిర్వహించారు. గ్రామంలోని ఒక సామాజిక వర్గానికి చెందిన స్మశాన వాటికకు సంబంధించి రెండు వర్గాల మధ్య గత కొద్ది రోజులుగా వివాదం తలెత్తింది. గ్రామంలోని 178 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిలో ఒక సామాజిక వర్గం వారికి, అదే సామాజిక వర్గంలోని ఇతర కులస్తుల మధ్య స్మశాన వాటికకు సంబంధించి జరుగుతున్న వివాదంలో ఇరు వర్గాలవారు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. ఈ క్రమంలో 178 సర్వే నంబర్ భూమిలో ఉన్న ఈద్గా కుంట స్థలం, దాని శిఖం, మిగిలిన ప్రభుత్వ భూమికి సంబంధించి మండల సర్వేయర్ లాల్ సింగ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ జానకిరామ్, వర్క్ ఇన్స్పెక్టర్ లు రమ, జహీర్, సిబ్బంది మహబూబ్ అలీ, చోటు మియా, పాండు, ఆరిఫ్ లు కలిసి సంయుక్తంగా సర్వే జరిపారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనకుండా చిరాగ్ పల్లి ఎస్ ఐ వినయ్ కుమార్, పోలీస్ సిబ్బంది పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చారు. సర్వే కు సంబంధించి ఒక వారం లోగా హద్దులను ఏర్పాటు చేయనున్నట్లు రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు.

# కాగ్నా తీరంలో ఇసుక మాఫియాపై పోలీసుల కొరడా



*** నాలుగు ట్రాక్టర్లు సీజ్.. కేసులు నమోదు**
*** అనుమతులు లేకుంటే కఠిన చర్యలు తప్పవు: ఎస్ఐ విఠల్**

**బషీరాబాద్ (వుదయం, అక్టోబరు 5):**

కాగ్నా నది కేంద్రంగా సాగుతున్న అక్రమ ఇసుక రవాణాపై బషీరాబాద్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా వీరిశెట్టిపల్లి వాగు నుంచి కాశీంపూర్ గ్రామం వైపు ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. వీరిశెట్టిపల్లి వాగు నుంచి కాశీంపూర్ వైపు అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో బ్లూకోల్ట్స్ సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే రంగంలోకి దిగిన సిబ్బంది మార్గమధ్యంలో వాహనాలను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ట్రాక్టర్లను తనిఖీ చేయగా ఇసుక రవాణాకు సంబంధించి ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో నాలుగు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ట్రాక్టర్లలో TS34TB4520ను గోవింద్ (తండ్రి రాములు, గోనూరు, తాండూర్ మండలం), TS34B 4318ను అనంతప్ప (తండ్రి భీమప్ప, గోనూరు), TS34D7728ను రాజు (తండ్రి భీమప్ప, గోనూరు), TS34TR 2722ను ప్రసాద్ (తండ్రి పకీరప్ప, రెడ్డి గణాపూర్) నడుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. నాలుగు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ విఠల్ వెల్లడించారు. కాగ్నా నది పరివాహక ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణాపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టేందుకు నిఘాను మరింత ముమ్మరం చేస్తామని పేర్కొన్నారు. కాగ్నా నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై మరింత కఠిన చర్యలు తీసుకోవాలని పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# దోచుకెళ్లాడు.. బైక్ వదిలేశాడు!



**పట్టపగలే ఇంట్లోకి చొరబడి బంగారం, నగదు చోరీ**
**రెండు తులాల బంగారం.. రూ.90 వేలు మాయం**
**స్థానికుల రాకతో పరార్.. ఇంటి ముందే బైక్ వదిలిన దొంగ**

**ధరూర్ అక్టోబర్ 05 (వుదయం బ్యూరో)**

పట్టపగలే ఇంట్లోకి చొరబడి అందినకాడికి దోచుకున్న దొంగ.. చివరకు తన బైకునే అక్కడే వదిలి పరారైన ఘటన జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం పెద్ద చింతరేవులలో చోటు చేసుకుంది. ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని గమనించిన గుర్తుతెలియని వ్యక్తి చోరీకి పాల్పడినట్లు సమాచారం. సుమారు రెండు తులాల బంగారు ఆభరణాలు, రూ.90 వేల నగదును అపహరించినట్లు తెలుస్తోంది.

**చోరీ చేస్తుండగా.. కదలికలతో కలవరం**

గ్రామానికి చెందిన తంబాలి నాగరాజు ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగ లోపలికి ప్రవేశించినట్లు సమాచారం. ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, నగదును తీసుకున్న అనంతరం బయటకు వస్తుండగా స్థానికుల కదలికలను గమనించినట్లు తెలుస్తోంది. దీంతో అప్రమత్తమైన దొంగ అక్కడి నుంచి హడావుడిగా పరారైనట్లు సమాచారం. పట్టుబడతాననే.. బైక్ వదిలి పరారు! ఈ క్రమంలో తన వెంట తెచ్చుకున్న బైక్ను ఇంటి ముందే వదిలేసి వెళ్లాడు. దీంతో పోలీసులు సంఘటన స్థలంలో లభించిన బైక్ను ఆధారంగా తీసుకొని కేసు దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇంటిని, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. దొంగ వదిలి వెళ్లిన బైక్ను స్వాధీనం చేసుకున్న పోలీసులు దాని వివరాల ఆధారంగా నిందితుని ఆచూకీ కోసం దర్యాప్తు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. చోరీకి పాల్పడింది ఎవరనే దానిపై వివిధ కోణాల్లో విచారణ సాగిస్తున్నట్లు సమాచారం. పట్టపగలే జరిగిన ఈ ఘటనతో పెద్ద చింతరేవుల గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. బైక్ ఆధారంగా పోలీసులు నిందితుడిని ఎంత త్వరగా పట్టుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

# సమాచార హక్కు చట్టం వారోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంగీత .**

**సంగారెడ్డి, అక్టోబర్ 5 : వుదయం**

తెలంగాణ సమాచార కమిషన్ కార్యదర్శి ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం-2005పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు నేటి ( అక్టోబర్ 5) నుంచి 12వ తేదీ వరకు సమాచార హక్కు చట్టం RTI వారోత్సవాలు -2026 నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ సంగీత తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికారులతో ఆర్టీఐ వారోత్సవాల నిర్వహణపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం-2005పై సాధారణ ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, చట్టం ప్రకారం ప్రభుత్వ అధికారులు, సిబ్బంది నిర్వహించాల్సిన బాధ్యతలపై చైతన్యం కల్పించడం వారోత్సవాల ప్రధాన ఉద్దేశమన్నారు. జిల్లా, రెవెన్యూ డివిజన్, మండల స్థాయిలలో సంబంధిత శాఖలు, పబ్లిక్ అథారిటీస్ భాగస్వాములను చేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.



ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రభుత్వ శాఖలు స్వచ్ఛందంగా సమాచారాన్ని వెల్లడించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ నెల 9 న రాష్ట్ర స్థాయిలో నిర్వహించే కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు జిల్లా కేంద్రంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఏ పి ఐ ఓ లు , పి ఐ ఓ లు , ఫస్టు అప్పీలేట్ అథారిటీ అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు. ఆర్టీఐ వారోత్సవాలను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు .

# కోర్టు వివాదంలో ఉన్న భూమి కి నిర్మాణ అనుమతి!

**సర్వే పూర్తికాకముందే వాణిజ్య నిర్మాణానికి పర్మిషన్?**
**పనులు నిలిపివేయాలని గతంలో నోటీసు.. అయినా అనుమతి ఎలా?**
**పంచాయతీ కార్యదర్శిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు**

**సంగారెడ్డి, అక్టోబర్ 5:వుదయం.**



కోర్టు పరిధిలో ఉన్న భూ వివాదంలో, సరిహద్దు సర్వే పూర్తికాకముందే వాణిజ్య నిర్మాణానికి అనుమతి మంజూరు చేశారన్న ఆరోపణలు సంగారెడ్డి మండలం కులబ్‌గూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిపై వెల్లువెత్తాయి. ఈ వ్యవహారంపై మహమ్మద్ ముస్తఫా, మహమ్మద్ అన్వర్ ఖాన్ అలియాస్ సలీం అధికారులు ఫిర్యాదు చేశారు. వివాదాస్పద నిర్మాణ అనుమతిని వెంటనే నిలిపివేయడంతో పాటు, సర్వే పూర్తయ్యే వరకు నిర్మాణ పనులను అడ్డుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా అనుమతి ఇచ్చినట్లు తేలితే బాధ్యులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఫిర్యాదుదారుల వివరాల ప్రకారం.. కులబ్‌గూర్ గ్రామంలోని సర్వే నంబర్ 228లో మహమ్మద్ షోయబ్ అహ్మద్ హక్కు కోరుతున్న భూమి, సర్వే నంబర్ 235లో మహమ్మద్ అన్వర్ ఖాన్ అలియాస్ సలీం, మహమ్మద్ ముస్తఫా హక్కు కోరుతున్న భూముల మధ్య సరిహద్దుపై వివాదం కొనసాగుతోంది. ఈ అంశం సంగారెడ్డిలోని సమర్థ సివిల్ కోర్టుతో పాటు తెలంగాణ హైకోర్టు పరిధిలోనూ విచారణలో ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**సర్వే చేయాలని కోర్టు ఆదేశాలు**

భూముల మధ్య అసలు సరిహద్దులను గుర్తించి నిర్ధారించేందుకు సర్వే అవసరమని కోర్టు విచారణలో స్పష్టమైనట్లు ఫిర్యాదుదారులు తెలిపారు. తాత్కాలిక నిషేధాజ్ఞతో పాటు ప్రధాన దావా పరిష్కారానికి సరిహద్దుల నిర్ధారణ కీలకమని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా.. వివాదం గురించి పంచాయతీ అధికారులకు ముందే సమాచారం ఉన్నప్పటికీ, గతంలో నిర్మాణ పనులు నిలిపివేయాలని నోటీసులు జారీ చేసినప్పటికీ, అదే భూమిపై వాణిజ్య షట్టర్లు/నిర్మాణానికి అనుమతి ఎలా మంజూరు చేశారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు.

**అనుమతి రద్దు చేయాలి**

కోర్టు విచారణలు కొనసాగుతున్న సమయంలో, సరిహద్దు వివాదం పరిష్కారం కాకముందే నిర్మాణ అనుమతి ఇవ్వడం నిబంధనలకు విరుద్ధమా? అనే అంశంపై సమగ్ర విచారణ జరపాలని వారు కోరారు. నిర్మాణ అనుమతిని తక్షణమే నిలిపివేసి, కోర్టు ఆదేశించిన సర్వే పూర్తయ్యే వరకు ఎలాంటి నిర్మాణ పనులు జరగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతి మంజూరు చేసినట్లు విచారణలో తేలితే అనుమతిని రద్దు చేసి, బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

అధికారులు స్పందించి వివాదాస్పద అనుమతిపై ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

# ప్రజావాణికి అధికారులు డుమ్మా

*** సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన ప్రజలకు నిరాశ**
*** మధ్యాహ్నం 12 గంటలైనా కార్యాలయానికి రాని ఎంపీడీవో, అధికారులు**
*** ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్**

**బషీరాబాద్(వుదయం అక్టోబర్ 5):**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి సోమవారం బషీరాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించాల్సిన ప్రజావాణిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి నిర్వహించాల్సి ఉండగా, మధ్యాహ్నం 12 గంటలైనా ఎంపీడీవో సంపత్ కుమార్‌తో పాటు సంబంధిత అధికారులు హాజరు కాలేదని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు ఆరోపించారు. తమ సమస్యలను అధికారులకు వివరించేందుకు కార్యాలయానికి వచ్చినప్పటికీ అధికారులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారు. గంటల తరబడి వేచి చూసినా అధికారులు రాకపోవడంతో తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని వారు ప్రశ్నించారు. అధికారుల కోసం వేచి చూసి చివరకు కొందరు ప్రజలు వెనుదిరిగి వెళ్లిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు.




ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణికే అధికారులు హాజరుకాకపోతే సామాన్య ప్రజల సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకే ప్రజా పాలన.. మా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలి? అంటూ వివిధ గ్రామాల ప్రజలు ప్రశ్నించారు. ప్రజావాణి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను తెలుసుకునే వేదికగా ఉండాల్సిన ప్రజావాణి అధికారుల గైర్హాజరుతో కాళీ కుర్చీలకే పరిమితమైన ప్రజావాణిగా మారిందని పలువురు విమర్శించారు.

# వివాదాలకు మారు పేరుగా దౌల్తాబాద్ షాపింగ్ కాంప్లెక్స్!

*** లక్షల్లో కిరాయి బకాయిలు.. పూర్తయినా అందుబాటులోకి రాని దుకాణాలు**
*** రూ.10 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో పనులు పూర్తి.. ఆరు నెలలుగా నిరుపయోగం**
**స్వాధీనం చేసుకోవడంలో జాప్యంపై స్థానికుల విమర్శలు**
*** ప్రైవేటు భవన యజమానులకు మేలు చేసేందుకేనా? అంటూ అనుమానాలు**

**దౌల్తాబాద్,అక్టోబర్ 5(వుదయం):**



మండల కేంద్రంలోని షాపింగ్ కాంప్లెక్స్ వివాదాలకు మారు పేరుగా మారుతోంది. ఒకవైపు గతంలో దుకాణాల కిరాయికి సంబంధించిన బకాయిలు పేరుకుపోయినట్లు ఆరోపణలు ఉండగా. మరోవైపు అసంపూర్తిగా ఉన్న భవనానికి రూ.10 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో పనులు పూర్తి చేసినా, ఇప్పటికీ ప్రజలకు అందుబాటులోకి రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ నిధులతో నిర్మాణ పనులు పూర్తి చేసి ఆరు నెలలు గడుస్తున్నా భవనం నిరుపయోగంగా ఉండటంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**నిధులు వెచ్చించినా ఉపయోగం శూన్యం**

దౌల్తాబాద్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ గతంలో అసంపూర్తిగా ఉండేది. భవనాన్ని పూర్తిచేసేందుకు ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి సుమారు రూ.10 లక్షలు వెచ్చించి పనులు చేపట్టారు. ప్రస్తుతం నిర్మాణ పనులు పూర్తయి ఆరు నెలలు దాటినప్పటికీ.. దుకాణాలను ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావడంలో మాత్రం జాప్యం జరుగుతోంది. దీంతో ప్రజాధనం వెచ్చించినా ప్రయోజనం లేకుండా పోతోందని స్థానికులు వాపోతున్నారు.

**కిరాయిల బకాయిలు.. ఆదాయానికి గండి**

ఇప్పటికే షాపింగ్ కాంప్లెక్స్‌కు సంబంధించిన దుకాణాల కిరాయిల విషయంలో కూడా పలు సమస్యలు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. గతంలో దుకాణాలను అద్దెకు తీసుకున్న కొందరి నుంచి లక్షల రూపాయల మేర కిరాయి బకాయిలు రావాల్సి ఉందనే చర్చ ఉంది. పంచాయతీకి ఆదాయం సమకూర్చాల్సిన వాణిజ్య సముదాయం నుంచే బకాయిలు పేరుకుపోవడం. కొత్త భవనం పూర్తయినా వినియోగంలోకి రాకపోవడం పంచాయతీ నిర్వహణ తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

**షాపింగ్ కాంప్లెక్స్ స్వాధీనం ఎప్పుడు?**

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు పూర్తయిన నేపథ్యంలో సంబంధిత శాఖ నుంచి గ్రామ పంచాయతీ భవనాన్ని స్వాధీనం తీసుకుని, దుకాణాలను అందుబాటులోకి తీసుకురావాల్సి ఉంది. అయితే ఆ ప్రక్రియ పూర్తికాకపోవడంతో భవనం వినియోగంలోకి రావడం లేదని స్థానికులు చెబుతున్నారు. నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నా. సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**పంచాయతీకి అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నాం**

ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ రామ్‌కుమార్‌ను వివరణ కోరగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, గ్రామ పంచాయతీకి అప్పగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. దీంతో భవనాన్ని స్వాధీనం చేసుకుని వినియోగంలోకి తీసుకురావాల్సిన బాధ్యత పంచాయతీపై ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**జాప్యానికి కారణమేంటి?**

నిర్మాణం పూర్తయిన భవనాన్ని పంచాయతీ ఎందుకు స్వాధీనం చేసుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భవనం అందుబాటులోకి వస్తే పంచాయతీకి దుకాణాల ద్వారా క్రమం తప్పకుండా ఆదాయం వచ్చే అవకాశం ఉంది. అయినప్పటికీ ప్రక్రియలో జాప్యం ఎందుకు జరుగుతోందో అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.

**ప్రైవేటు భవన యజమానులకు మేలు చేసేందుకేనా?**

షాపింగ్ కాంప్లెక్స్ వినియోగంలోకి వస్తే స్థానికంగా అద్దె దుకాణాల లభ్యత పెరిగి, ప్రైవేటు భవనాల్లో దుకాణాలకు డిమాండ్ తగ్గే అవకాశం ఉందని కొందరు స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే పంచాయతీ కార్యదర్శి ఉద్దేశపూర్వకంగా భవనాన్ని పంచాయతీరాజ్ శాఖ నుంచి స్వాధీనం చేసుకోవడంలో జాప్యం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి సంబంధిత పంచాయతీ అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వాల్సి ఉంది.

**ప్రజాధనం పంచాయతీ ఆదాయం.. ఎవరి బాధ్యత?**

ప్రభుత్వ నిధులతో పనులు పూర్తి చేసిన భవనం నెలల తరబడి నిరుపయోగంగా ఉండటం వల్ల ఒకవైపు ప్రజాధనం వృథా అవుతుండగా.. మరోవైపు పంచాయతీకి రావాల్సిన ఆదాయం కూడా కోల్పోతున్న పరిస్థితి నెలకొంది. షాపింగ్ కాంప్లెక్స్‌ను వెంటనే పంచాయతీ ఆధీనంలోకి తీసుకుని, నిబంధనల ప్రకారం దుకాణాలను కేటాయించి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. భవనం అప్పగింతలో జాప్యానికి అసలు కారణమేంటి? గతంలో పేరుకుపోయిన కిరాయి బకాయిల వసూళ్ల పరిస్థితి ఏమిటి? కొత్త దుకాణాలను ఏ నిబంధనల ప్రకారం కేటాయించనున్నారు? పంచాయతీకి సమకూరాల్సిన ఆదాయంపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోనున్నారు? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

# నిలిచిన రూ.48 కోట్ల నిధులు విడుదల చేయాలి

**గంగాయి పల్లి నుంచి చండి వరకు బీటీ రోడ్డు పనులు.....**
**ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి....**

**వుదయం న్యూస్ శివ్వంపేట, అక్టోబర్ 5....**

గంగాయిపల్లి నుంచి తండా మీదుగా చండి గ్రామం వరకు బీటీ రోడ్డు పనులను నర్సాపూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డి సోమవారం సర్పంచ్ రావెల్లి సాయిలుతో కలిసి



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మంజూరైన రూ.7 కోట్లతో మండలంలో ఏడు లింకు రోడ్లను బీటీ రోడ్లుగా మార్చుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలు, తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు గత ప్రభుత్వం రూ.108 కోట్లు మంజూరు చేసిందని, అందులో 26 రోడ్లకు సంబంధించిన రూ.48 కోట్ల నిధులు నిలిచిపోయాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఆ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బిల్లులు నిలిచిపోయినప్పటికీ కాంట్రాక్టర్ కాంతారావు ముందుకొచ్చి రోడ్డు పనులు ప్రారంభించడం అభినందనీయమని ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పవన్‌కుమార్ గుప్తా, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గౌరి వెంకట్‌రెడ్డి, సర్పంచులు ప్రవీణ్‌గౌడ్, నారాయణరావు, బానోత్ కవిత, బీఆర్ఎస్ నాయకులు మర్రి మహేందర్‌రెడ్డి, రాజశేఖర్‌గౌడ్, జగన్‌రెడ్డి, లాయక్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# కెనాల్ నీళ్లతో బొమ్మారెడ్డిగూడెం చెరువులు నింపే దిశగా సర్వే

**చౌటకూరు వుదయం**

చౌటకూర్ మండలంలోని బొమ్మారెడ్డిగూడెం గ్రామ శివారులోని చెరువులకు కెనాల్ ద్వారా నీటిని మళ్లించే దిశగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు ఏఈ మధుసూదన్ అధికారులు సోమవారం సర్వే నిర్వహించారు

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. గ్రామంలోని చెరువులకు కెనాల్ ద్వారా నీటిని మళ్లించేలా చర్యలు తీసుకుంటున్న మంత్రి దామోదర్ రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు. నీరు అందుబాటులోకి వస్తే గ్రామ రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బొమ్మారెడ్డిగూడెం గ్రామ అధ్యక్షుడు, రిటైర్డ్ ఎంపీడీవో హరిసింగ్ నాయక్, సీనియర్ నాయకులు కుమ్మరి సాయిలు, మేఘరాజ్ నాయక్, లక్ష్మణ్, లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి మహేష్ రాథోడ్, గణేష్ జాదవ్, కిషన్ డీలర్, చిరంజీవి, మూడు శ్రీనివాస్, శివరాం, శివ, కుమ్మరి బిచ్చపచ్చి తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికులకు పింఛన్లు మంజూరు చేయాలి



**వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధి అక్టోబర్ 5**

సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కల్లు గీతా కార్మికులు దరఖాస్తు చేసుకునే సమయాన్ని పొడిగించాలని, అర్హులైన ప్రతి గీత కార్మికునికి పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ కల్లుగీత కార్మిక సంఘ మండల అధ్యక్షులు చింతల సాయిబాబా గౌడ్, గౌడ సంఘాల సమితి రాష్ట్ర కోకన్వీనర్ అంబటి బాలచందర్ గౌడ్ ఎంపీడీఓ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజా గౌడ్, కొడకండ్ల కనకరాజు గౌడ్, సాధుపల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్యాక్స్ భారం పై ప్రభుత్వ వైఖరికి నిరసనగా బార్ బంద్




**నారాయణపేట టౌన్ అక్టోబర్5 (వుదయం ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వం బార్ రెస్టారెంట్లపై అధికంగా విధిస్తున్న టాక్స్ వైఖరికి నిరసనగా తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ పిలుపుమేరకు నారాయణ పేట జిల్లా కేంద్రంలోని పలు బార్లను అక్టోబర్5 సోమవారం స్వచ్ఛందంగా బార్ రెస్టారెంట్ల యజమానులు మూసివేశారు. బార్ రెస్టారెంట్ల పైన 8 శాతం నుండి 20 శాతానికి పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో దీనికి నిరసనగా ఈ బార్లను స్వచ్ఛందంగా మూసివేసినట్లు యజమానులు తెలిపారు. గత ఏడాది అధిక భారం మోపడంతో ప్రస్తుత పరిస్థితుల్లో బార్లు నష్టాలలో నడుస్తున్నాయని వారు తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రస్తుతం టార్గెట్ పూర్తి చేయలేని పరిస్థితిలో సేల్స్ పడిపోయాయని అదనపు భారం వేస్తే నడిపేది ఎలా అని వారు ప్రశ్నిస్తున్నారు. బార్ రెస్టారెంట్లపై ప్రభుత్వం విడుదల చేసిన జీవో వెంటనే రద్దు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# లోకుర్తికి కదిలిన అధికార యంత్రాంగం



వుదయం

General 04 Oct 2026 Page 2
https://epaper.voodayam.com/clip/148004

లోకుర్తిలో దళితుల ఇళ్ల కూల్చివేత పై ఆందోళన

(వుదయం ప్రతినిధి)

దామరగిద్ద మండలం లోకుర్తి గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన దళితుల ఇళ్లను కూల్చివేసి, తమపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై జరుగుతున్నట్లు ఆరోపిస్తున్న దౌర్జన్యాలు, ఇళ్ల కూల్చివేతలపై ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధితుల కథనం ప్రకారం లోకుర్తి గ్రామంలోని ఎస్సీ కాలనీలో అనేక కుటుంబాలు 30 సంవత్సరాలుగా గుడిసెలు, ఇళ్లు, బేస్‌మెంట్లు నిర్మించుకుని నివాసముంటున్నామని తెలిపారు. అంతకు ముందు తమ తాతముత్తాతల కాలం నుంచి, తరతరాలుగా ఇదే ప్రాంతంలో నివాసం ఉంటున్నామని చెప్పారు. లతో సమగ్ర విచారణ నిర్వహించాలని బాధితులు కోరారు. సర్వే నంబర్లు, పాత రికార్డులు, పట్టాలు, పాస్‌బుక్కులు, పహాణీలు, ఆన్‌లైన్ భూ రికార్డులు, రైతుబంధు వివరాలు తదితరాలను పరిశీలించి అసలు వాస్తవాలను తేల్చాలని విజ్ఞప్తి చేశారు. అర్హత ఉన్న బాధిత కుటుంబాల ఇళ్లు, భూములకు రక్షణ కల్పించాలని, సమస్య పరిష్కారమయ్యే వరకు ఎలాంటి బలవంతపు ... బాధిత కుటుంబాల ఫిర్యాదులను వెంటనే స్వీకరించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని, తప్పు చేసినట్లు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, బాధితులకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని లోకుర్తి గ్రామస్థులు డిమాండ్ చేశారు. గ్రామంలో నెలకొన్న భూ వివాదం, ఇళ్ల కూల్చివేతలు, నోటీసులు, దౌర్జన్యాల ఆరోపణలపై ప్రభుత్వం వెంటనే స్పందించి వాస్తవాలను నిగ్గు తేల్చి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

**"వుదయం" ఎఫెక్ట్....**

**నారాయణపేట అక్టోబర్5 (వుదయం ప్రతినిధి)**

దామరగిద్ద మండలం లోకుర్తిలో దళితుల ఇళ్ల కూల్చివేత పై ఆందోళన అనే శీర్షిక అక్టోబర్ 3న ప్రచురితం అయ్యింది. కుటుంబాల ఇళ్ల కూల్చివేత, వారిపై జరుగుతున్న దౌర్జన్యాలపై 'వుదయం'లో ప్రచురితమైన కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది. సోమవారం ఆర్డిఓ ఎల్. రమేష్ ఆదేశాల మేరకు దామరగిద్ద ఆర్ఐ శ్రవణ్ కుమార్ సర్వేయర్లతో కలిసి లోకుర్తి గ్రామానికి చేరుకున్నారు. అధికారులు గ్రామస్థులతో పాటు సర్పంచ్‌ను కలిసి గ్రామంలో నెలకొన్న పరిస్థితులపై వివరాలు సేకరించినట్లు గ్రామస్థుల సమాచారం. ఇళ్ల కూల్చివేతకు సంబంధించిన ప్రాంతాలతో పాటు గ్రామంలోని పలు కీలక ప్రాంతాలను అధికారులు పరిశీలించి, కొన్ని ప్రాంతాలను గుర్తించినట్లు తెలుస్తోంది. ఇళ్ల నిర్మాణం, స్థలాల హద్దులు, గ్రామ పరిధి తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించిన అధికారులు. పాత రికార్డులు, ప్రస్తుత పరిస్థితులను పరిశీలించనున్నట్లు సమాచారం.ఈ క్రమంలో మంగళవారం లోకుర్తి గ్రామంలో సమగ్ర సర్వే నిర్వహించేందుకు అధికారులు సిద్ధమవుతున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. సర్వే అనంతరం వాస్తవ పరిస్థితులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం 2026 అక్టోబర్ 2 నుండి 8 వరకు



**వుదయం మనూరు అక్టోబర్ :5**

ఈ కార్యక్రమానికి పాల్గొన్న సంగారెడ్డి జిల్లా DCC అధ్యక్షులు పట్లోళ్ల చంద్రశేఖర్. రెడ్డి మనూరు మండల్ సిపిఐ.జిల్లా కార్యదర్శి.ఆనంద్ అశోక్ సతీష్,అలాగే, భారత ఎన్నికల సంఘం సంస్థాగత స్వతంత్రతకు సంబంధించిన అంశాలపై, అలాగే CEC జ్ఞానేష్ కుమార్ ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం...

ఈ పోరాటాన్ని కొనసాగించే క్రమంలో తదుపరి కార్యాచరణపై
ఇండియా కూటమి ఆధ్వర్యంలో పత్రికా విలేఖరుల సమావేశం.
ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం దేశాన్ని కాపాడుకుందాం.

# విద్యుత్ కోతలతో రైతుల కంటతడి

**గంగాయిపల్లిలో ఎండిపోయిన వరి పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.... పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల పరిహారం అందించాలని డిమాండ్ ....**

**వుదయం న్యూస్ శివ్వంపేట, అక్టోబర్ 5....**



విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గంగాయి పల్లి గ్రామంలో రైతులు గొల్ల బిక్షపతి యాదవ్, పెద్ద దాసరి రవికి చెందిన ఎండిపోయిన వరి పంటలను ఆమె పరిశీలించారు. రైతులతో మాట్లాడగా విద్యుత్ సక్రమంగా అందక పెట్టుబడులు పెట్టిన పంటలు ఎండిపోయాయని, ఏకరానరం నుంచి మూడు ఎకరాల వరకు నష్టపోయామని రైతులు ఎమ్మెల్యేకు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వ్యవసాయ అధికారులకు ఫోన్ చేసి పంటలను పరిశీలించి ఉన్నత అధికారులకు నివేదిక అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన సింగరేణి బొగ్గును అమ్ముకుంటూ నాణ్యత లోపించిన బొగ్గుతో విద్యుత్ తయారు చేయడంతో తరచూ లో ఓల్టేజ్ సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. దీంతో బోరు మోటార్లు సైతం చెడిపోతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు 24 గంటల విద్యుత్ అందించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కనీసం 6 గంటలు కూడా సక్రమంగా విద్యుత్ అందించకపోవడం దుర్మార్గం అన్నారు. పంటలు చివరి దశలో ఉన్నందున నాణ్యమైన 24 గంటల విద్యుత్ అందించాలని, విద్యుత్ సమస్యతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతుల పక్షాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పవన్‌కుమార్ గుప్తా, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, సర్పంచులు ప్రవీణ్‌గౌడ్, నారాయణరావు, బానోత్ కవిత, బీఆర్ఎస్ నాయకులు మర్రి మహేందర్‌రెడ్డి, రాజశేఖర్‌గౌడ్, జగన్‌రెడ్డి, లాయక్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# నార్లపూర్ గ్రామంలో కుక్కల బెడదను నివారించాలి

**మెదక్ జిల్లా వుదయం**



నిజాంపేట్ మండలం నార్లపూర్ గ్రామంలో వందల సంఖ్యలో కుక్కలు సంచరిస్తున్నాయి వాడ వాడలా పది ల సంఖ్యలో కుక్కలు వుండటం వల్ల సొంత ఇంటికి వెళ్ళాలన్న ప్రజలు బయపడుతున్నారు దీనికి తోడు స్కూల్ విద్యార్థులు రోడ్డు పై నుంచి వెళ్దామని అనుకున్న ఎక్కడ పడితే అక్కడ కుక్కలు వున్నాయి ఇప్పటికే కుక్కలు కరవడంతో రేబిస్ వైరస్ సోకి కుక్కల మారుతున్నారని నార్లపూర్ గ్రామంలో నివారించేలా అధికారులు చొరవ తీసుకోవాలని గ్రామ ప్రజలు యువత తెలిపారు.

# ప్రభుత్వ భూమిని కాపాడండి



**అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోండి**

**సంగారెడ్డి వుదయం.**

సంగారెడ్డి పట్టణంలోని సర్వే నంబర్ 374లో ఉన్న ప్రభుత్వ భూమిలో అక్రమ కబ్జా, నిర్మాణం జరుగుతోందని ఆరోపిస్తూ మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమికి బై నంబర్లు వేసి, నకిలీ పత్రాలు సృష్టించి, ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మాణం చేపడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాజంపేట-మల్కాపూర్ వెళ్లే మార్గంలో ఈ అక్రమ నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణం చేపడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకుని, నిర్మాణ పనులను నిలిపివేయాలని అధికారులను కోరారు. సర్వే నంబర్ 374లోని భూమిపై సమగ్ర విచారణ జరిపి, భూమి ప్రభుత్వానికి చెందినదిగా తేలితే అక్రమ నిర్మాణాన్ని తొలగించి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కోరారు.



# తల్లి ఆరోగ్యంగా ఉంటే పాప ఆరోగ్యంగా ఉంటుంది

**గర్భవతులు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి.**

**అక్షరాభ్యాస కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్.**

**వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధి అక్టోబర్ 5**

మండల పరిధిలోని బందారం గ్రామంలో సోమవారం రోజు 3 వ అంగన్వాడీ కేంద్రం లో అంగన్వాడీ టీచర్ రజిత అద్వర్యం లో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గంగాధర్ పాల్గొని మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి గర్భవతిఅంగన్వాడీలో అందించే పౌష్టిక ఆహారాన్ని తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం పేదల కొరకు అంగన్వాడి కేంద్రాలను గ్రామాల్లో ఏర్పాటు చేసి మంచి పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నారని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని గర్భవతులకు, తల్లులకు, సూచించారు. అంగన్వాడి కేంద్రంలోని 7 నెలల పిల్లల నుండి ఏడు సంవత్సరాల పిల్లలకు బాలామృతం పంపిణీ చేశారు. గర్భవతులు, తల్లులు ,తప్పకుండా అంగన్వాడి కేంద్రంలో నే భోజనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రాజమణి ,జిపిఓ జమున ,ఏఎన్ఎం, ఆశావర్కర్,తల్లులు ,తదితరులు పాల్గొన్నారు.

# హామీలు కాదు... అమలు కావాలి పిడిఎస్ యు ధర్నా

**నారాయణపేట టౌన్ అక్టోబర్5 (వుదయం ప్రతినిధి)**




నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ను పడగొట్టి నూతనంగా నిర్మిం చాలని పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆర్డీఓ కార్యాలయం ముందు సోమవారం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా హామీలు కాదు చేతలలో నిరూపించాలని పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్ స్పష్టం చేశారు. 2021 నుండి 2026 వరకు అనేకసార్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలను పడగొట్టి నూతనంగా నిర్మించాలని ప్రభుత్వాధికారుల దృష్టికి తీసు కొచ్చిన ఎలాంటి చలనం లేదు అని అన్నారు. కారణాలు చెబుతున్నారు తప్ప ఒక్కసారి కూడా ఆ కళాశాలకు వచ్చి విజిట్ చేయని పరిస్థితి ఉందని అన్నారు. కనీసం ఆ కాలేజీలో పూర్తిగా టాయిలెట్స్ లేవని గర్ల్స్ కూడా ఒకే ఒక టాయిలెట్ ఉండడంతో గంటల తరబడి వెయిట్ చేయాల్సిన పరిస్థితి ఉందని వారు అన్నారు. అంతేకాకుండా సోమవారం మా కళ్ళ ముందే పైన ఉన్న పెచ్చులూడి మా ముందు ఉన్న బెంచ్ పైన పడిన పరిస్థితి ఉందని వారు అన్నారు.అంతే కాదు అక్కడ ల్యాబ్,గ్రౌండ్ లాంటి ఎలాంటి సౌకర్యం లేదు అని అన్నారు.ఒక్కొక్కసారి ఆ కాలేజీ వాతావరణంలో పాములు కూడా తిర్లాడు తున్న పరిస్థితి ఉందని అన్నారు. అసలు అధికా రులు దేనికోసం వేచి చూస్తున్నారా అనే విషయం అర్థం కావట్లేదు అని అన్నారు. అందుకే హామీ లతో కాదు చేతలతో నిరిపించేంతవరకు ఈ పోరాటం ఆగదని వారు అన్నారు. ఇప్పటి కైనా ఆ కాలేజీకి వెళ్లి విజిట్ చేసి వెంటనే కూల్చివేసి నూతనంగా నిర్మించాలని వారు హెచ్చరించారు. ఒకవేళ లేని పక్షంలో ఇంకా తీవ్ర ఆందోళనలు చేపడ తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పి.డి. ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి రాజు, జిల్లా కమిటీ సభ్యులు సురేష్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ పి.డి.ఎస్.యు కాలేజ్ అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్, మోహన్, జ్యోతి, గాయత్రి,పి.డి.ఎస్.యు నాయకులు శ్రీకాంత్,శివ, శ్రీను, మంజునాథ్, శివకుమార్, విగ్నేష్,బాను, అంజి,మారుతీ, మోహన్, అఖిల, అంజమ్మ,అశ్విని, విక్రమ్ రాథోడ్, అశ్వినీ తో పాటు, సిపిఐఎంఎల్ మాస్ లైన్ పట్టణ అధ్యక్షులు కెంచి నారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత విజ్ఞాన సేవలు



**ఆర్థిక ఇబ్బందులు ఉన్నత విద్యకు అడ్డంకి కాకూడదు**

**టీవైఆర్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ జంగ తేజ**

**దౌల్తాబాద్ అక్టోబర్ 05(వుదయం)**

విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో టీవైఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత విద్యా, విజ్ఞాన సేవలు అందిస్తున్నట్లు ఫౌండేషన్ కో ఆర్డినేటర్ జంగ తేజ తెలిపారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఫౌండేషన్ అందిస్తున్న ఉచిత శిక్షణ, విద్యా సేవలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా జంగ తేజ మాట్లాడుతూ గజ్వేల్ ప్రధాన రహదారిలోని టీవైఆర్ ప్రైడ్ భవనంలో గత నాలుగేళ్లుగా అత్యాధునిక సౌకర్యాలతో విజ్ఞాన కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగులు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం ఈ కేంద్రాన్ని ఉచితంగా అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. కేంద్రంలో వేలాది పుస్తకాలు, లక్షలాది ఈపుస్తకాలు, ఉచిత కంప్యూటర్లు, విశాలమైన పఠన గదులు, చల్లదన సౌకర్యాలు, పెద్ద సమావేశ మందిరం వంటి వసతులు ఉన్నాయని వివరించారు.

**ఉచితంగా ప్రతుల సౌకర్యం**

విద్యార్థులకు అవసరమైన పాఠ్య, విద్యా సంబంధిత పత్రాలను ఉచితంగా పొందేందుకు నెలకు లక్షా యాభై వేల కాపీలు తీసే సామర్థ్యం కలిగిన ప్రతుల యంత్రాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విజ్ఞాన కేంద్రంలో శిక్షణ పొందిన వందలాది మంది ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు సాధించినట్లు పేర్కొన్నారు.

**32 పాఠశాలల్లో గ్రంథాలయాలు**

టీవైఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 32 ప్రభుత్వ పాఠశాలలు, యువజన సంఘాల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేసి నిరంతరం నిర్వహిస్తున్నట్లు జంగ తేజ తెలిపారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన సమాచారాన్ని అందించడమే లక్ష్యంగా సేవలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు.

**ఉపకార వేతనాల సమాచారం ఉచితం**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేటు సంస్థలు, ట్రస్టులు, ఫౌండేషన్లు, బ్యాంకులు, కంపెనీలు అందించే వేలాది ఉచిత ఉపకార వేతనాల సమాచారాన్ని తమ వెబ్‌సైట్ ద్వారా ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమైన ఉపకార వేతనాల వివరాలను కరపత్రాల రూపంలో పాఠశాలలు, కళాశాలలకు చేరవేస్తున్నామని చెప్పారు.అర్హులైన విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునేందుకు టీవైఆర్ ఫౌండేషన్ గ్రంథాలయం, విజ్ఞాన కేంద్రంలో ఉచిత సహాయాన్ని పొందవచ్చని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక భారం లేకుండా ఉన్నత విద్యను కొనసాగించాలని సూచించారు. అన్ని పోటీ పరీక్షలకు అవసరమైన ప్రాథమిక అంశాలపై ఉచిత శిక్షణ తరగతులను కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టీవైఆర్ ఫౌండేషన్ అందిస్తున్న విద్యా, విజ్ఞాన సేవలను విద్యార్థులు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు నాగరాజు, టీవైఆర్ ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహా ధర్నాను విజయవంతం చేయాలి

**తోట కమలాకర్ రెడ్డి**

*** దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంచాలి**

**మిరుదొడ్డి , అక్టోబర్ 5, వుదయం:**



దివ్యాంగుల పింఛన్‌ను నెలకు రూ.6 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6న నిర్వహించనున్న దివ్యాంగుల మహా ధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మిరుదొడ్డిలో దివ్యాంగులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగుల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న మహా ధర్నాకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి దివ్యాంగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, జీవన వ్యయాలను దృష్టిలో ఉంచుకుని దివ్యాంగుల పింఛన్‌ను రూ.6 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల హక్కుల కోసం చేపడుతున్న ఈ ఉద్యమానికి రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల దివ్యాంగులు పెద్ద ఎత్తున హాజరై మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి, పింఛన్ పెంపుపై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. మహా ధర్నా ద్వారా దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో దివ్యాంగుల ఐక్య వేదిక నాయకులు వల్లాల సత్యనారాయణ, బాలరాజు, రాములు, ఐలయ్య, మైసయ్య, చంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, రాజేశ్వరరావు, ఎల్లం, చార్వక కుమార్, మల్లయ్య, ఎల్లయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# రేపు శ్రీ వేంకటాచల దివ్య క్షేత్రంలో శ్రీ గోదా అమ్మవారికి పంచామృత అభిషేకం

**సదాశివపేట అక్టోబర్ 05 (వు దయం):**




బహుళ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇక్కడి శ్రీ వేంకటాచల దివ్య క్షేత్రంలో కొలువైన శ్రీ పద్మావతీ గోదా సమేత శ్రీ అద్భుత వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం (06 102026) ఉదయం 9:00 గంటలకు శ్రీ గోదా అమ్మవారికి శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ, భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అభిషేక సేవలో పాల్గొని, పవిత్ర తీర్థ ప్రసాదాలను స్వీకరించి శ్రీ గోదా అమ్మవారి కృపా కటాక్షాలను పొందాల్సిందిగా కోరారు. ఈ అభిషేకంలో పాల్గొనదలచిన భక్తులు ₹1116/ చెల్లించి తమ గోత్ర నామాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే భక్తులు తమ యథాశక్తి పాలు, పెరుగు, తేనె మొదలగు పూజా ద్రవ్యాలను సమర్పించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొనే భక్తులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఇతర వివరాలకు మరియు గోత్ర నామాల నమోదుకు +91 99592 34997 నంబరును సంప్రదించవచ్చని ఆలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి.

# డీపీవోపై ఆరోపణలు

**ప్రజా సమస్యలపై స్పందన కరువు..**

**అక్రమ నిర్మాణాలపై నిఘా ఏదీ?**

**ప్రజావాణికి పంచాయతీరాజ్ ఫిర్యాదుల వెల్లువ..**

**సమాధానాల కోసం ప్రజల ఎదురుచూపులు**

**జిల్లా పాలనాధికారి సమగ్ర విచారణ జరపాలని డిమాండ్**

**సంగారెడ్డి వుదయం :**



జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) తీరుపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన అనేక సమస్యలు నెలకొంటున్నా.. వాటిపై జిల్లా స్థాయి అధికారి స్పందన అంతంతమాత్రంగానే ఉంటోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా గ్రామపంచాయతీల పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు వస్తున్నప్పటికీ వాటిపై సమర్థవంతమైన నిఘా, క్షేత్రస్థాయి పరిశీలన, చర్యలు కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ**

జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజావాణికి పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన సమస్యలపై ప్రజలు పెద్ద సంఖ్యలో వినతిపత్రాలు అందిస్తున్నట్లు తెలుస్తోంది. అక్రమ నిర్మాణాలు, అనుమతుల ఉల్లంఘనలు, పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం, ప్రజలకు అందాల్సిన సేవల్లో జాప్యం వంటి అంశాలపై ఫిర్యాదులు వస్తున్నా.. వాటి పరిష్కారంలో ఆశించిన స్థాయిలో పురోగతి లేదని బాధితులు వాపోతున్నారు.

**పేపర్ కటింగ్ వస్తే స్పందించ లా..**

కొన్ని సమస్యలపై మీడియా ద్వారా ప్రశ్నలు లేవనెత్తిన తర్వాతే అధికారులు కదులుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రజలు నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ.. వార్త ప్రచురితమైతేనే స్పందించాలా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్యపై స్పష్టమైన సమాచారం కోరితే సమాధానం ఇవ్వకుండా ఒకరిపై ఒకరు బాధ్యతను నెట్టే పరిస్థితి నెలకొందని పలువురు ఆరోపిస్తున్నారు.

**సమాధానాల కంటే తప్పించుకునే ధోరణేనా?**

ప్రజా సమస్యలపై వివరణ కోరేందుకు అధికారులను సంప్రదించినప్పుడు సమస్యకు సంబంధించిన వాస్తవ పరిస్థితిని వివరించకుండా.. తప్పించుకునే సమాధానాలు ఇస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఫిర్యాదు ఎక్కడ ఉంది? దానిపై ఏం చర్యలు తీసుకున్నారు? క్షేత్రస్థాయిలో పరిశీలన జరిగిందా? బాధ్యులపై ఏమైనా చర్యలు తీసుకున్నారా? వంటి ప్రశ్నలకు స్పష్టత లేకపోవడంతో ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**అక్రమ నిర్మాణాలపై నిఘా ఎక్కడ?**

గ్రామపంచాయతీల పరిధిలో అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయనే ఆరోపణలు తరచూ వస్తున్నాయి. ఇలాంటి నిర్మాణాలను ప్రారంభ దశలోనే గుర్తించి అడ్డుకోవాల్సిన యంత్రాంగం ఉన్నప్పటికీ..సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. నిర్మాణం పూర్తయిన తర్వాత ఫిర్యాదులు రావడం, నోటీసులు జారీ చేయడం, ఆ తర్వాత కూడా చర్యలు ముందుకు సాగకపోవడం వల్ల అక్రమ నిర్మాణదారులకు పరోక్షంగా ప్రోత్సాహం లభిస్తోందని ప్రజలు అంటున్నారు.

**ఉన్నతాధికారుల పర్యవేక్షణ అవసరం**

జిల్లా పంచాయతీ అధికారి స్థాయిలోనే ప్రజా సమస్యలకు పరిష్కారం లభించాల్సి ఉండగా.. ప్రతి సమస్యకు ప్రజలు ఉన్నతాధికారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి రావడం ఆందోళనకరమని పలువురు పేర్కొంటున్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, అక్రమ నిర్మాణాలపై జరిగిన విచారణ, జారీ చేసిన నోటీసులు తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా.. ప్రతి అంశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. డీపీవో వ్యవహారశైలిపై జిల్లా పాలనాధికారి సమగ్ర విచారణ జరిపి, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ఎక్కడ జరుగుతోందో గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# అభివృద్ధి పనుల బిల్లులు స్వాహా




**కలెక్టర్ కు ఫిర్యాదుచేసిన మాజీ సర్పంచ్ బొడ్కా నాయక్**

**అచ్చంపేట అక్టోబర్ 5 (వుదయం ప్రతినిధి ):**

అచ్చంపేట నియోజకవర్గం బొమ్మనపల్లి గ్రామ పంచాయతీలో గతంలో గ్రామసభ, GPDP తీర్మానాల ప్రకారం తాను చేసిన అభివృద్ధి పనుల బిల్లులను ప్రస్తుత పాలకవర్గం మరియు పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు అక్రమంగా డ్రా చేసుకున్నారని, విచారణ జరిపి రికవరీ చేసి తన డబ్బులు ఇప్పించాలని కోరుతూ మాజీ సర్పంచ్ రాత్లవత్ బొడ్కా నాయక్ సోమవారం ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ కు ఫిర్యాదు చేశారు.

2013 నుండి 2018 వరకు మరియు 2019 నుండి 2024 వరకు రెండు పర్యాయాలు సర్పంచ్ గా బాధ్యతలు నిర్వర్తించానని, 202223 మరియు 202324 ఆర్థిక సంవత్సరాల్లో గ్రామ సభ తీర్మానం, పరిపాలనా అనుమతులు (Administrative Sanction), సాంకేతిక అనుమతులు (Technical Sanction) పొంది, GPDP నిబంధనల ప్రకారం పలు అభివృద్ధి పనులు పూర్తి చేశానని తెలిపారు.

ప్రభుత్వ గ్రాంట్లు, నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని స్వంత ఖర్చులతో పనులు పూర్తి చేశానని, అయితే నిధుల కొరత వల్ల ఆ బిల్లులు అప్పట్లో గ్రామ పంచాయతీ నుండి చెల్లించబడలేదని పేర్కొన్నారు. తదుపరి 2025లో నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన తర్వాత, గతంలో చేసిన పనులకు సంబంధించి ప్రభుత్వం నుండి నిధులు విడుదలయ్యాయని తెలిపారు.నిబంధనల ప్రకారం తన పదవీకాలంలో GPDP అప్రూవల్, రికార్డులు కలిగి ఉన్న ఆ పనులకు సంబంధించిన నిధులను తనకు చెల్లించాల్సి ఉండగా, ప్రస్తుత సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి కుమ్మక్కై చట్టవిరుద్ధంగా ఆ బిల్లుల సొమ్మును డ్రా చేసుకున్నారని ఆరోపించారు.

కావున గౌరవ కలెక్టర్ ఈ అంశంపై విచారణకు ఆదేశించి, గ్రామ రికార్డులు మరియు నిధుల జమఖర్చులను పరిశీలించి,సంబంధిత వ్యక్తుల నుండి నిధులను రికవరీ చేయించి తనకు రావాల్సిన బిల్లుల సొమ్మును ఇప్పించాలని, అలాగే ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.

ఫిర్యాదుతో పాటు పనులకు సంబంధించిన గ్రామసభ తీర్మానాల కాపీలు, GPDP అప్రూవల్ పత్రాలు, పరిపాలనా ,సాంకేతిక అనుమతుల ప్రతులు జతపరిచారు.

# మూన్‌రే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో ఓరియంటేషన్ ప్రోగ్రామ్

**శాద్‌నగర్, అక్టోబర్ 5, వుదయం ప్రతినిధి**




శాద్‌నగర్ సమీపంలోని మూన్‌రే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో నూతన విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం ఓరియంటేషన్ ప్రోగ్రామ్-2026 ఘనంగా నిర్వహించారు. “A New Beginning... A Brighter Tomorrow అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కార్యక్రమానికి IIM ముంబై ప్రొఫెసర్ డా. ప్రసాద్ తేగలపల్లి (మండీ సర్) ముఖ్య అతిథిగా, క్లినోసోల్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు & CEO ప్రొఫెసర్ సి.ఎస్. ముజీబుద్దీన్ అతిథిగా హాజరయ్యారు.

**ఈ సందర్భంగా ముఖ్య అతిథి డా. ప్రసాద్ తేగలపల్లి మాట్లాడుతూ,** విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా “Learning by Doing” విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను ఆచరణలో పెట్టడం, కొత్త ఆలోచనలను ప్రయోగించడం, స్టార్టప్ ఆలోచనా విధానాన్ని పెంపొందించుకోవడం, వినియోగదారుల అవసరాలను అర్థం చేసుకోవడం ద్వారా విద్యార్థులు తమ కెరీర్‌లో ప్రత్యేక గుర్తింపు సాధించగలరని అన్నారు. ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా, భవిష్యత్తులో అవకాశాలను సృష్టించే స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.అతిథి ప్రొఫెసర్ సి.ఎస్. ముజీబుద్దీన్ మాట్లాడుతూ, ఫార్మసీ విద్యార్థులకు క్లినికల్ రీసెర్చ్, ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీ, ఇండస్ట్రీ-అకాడమియా సహకారం, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని వివరించారు. విద్యార్థులు విద్యతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో TASK, R.R. జిల్లా జిల్లా మేనేజర్ శ్రీ శ్రీనాథ్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు అకడమిక్ జ్ఞానంతో పాటు కమ్యూనికేషన్, టెక్నికల్ మరియు ప్రొఫెషనల్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు.

కార్యక్రమంలో R&D అడ్వైజర్ డా. కె. ప్రకాష్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి, గౌరవ అతిథులను ఘనంగా సన్మానించారు. మూన్‌రే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ PCI ఆమోదం, JNTUH అనుబంధం, NAAC ‘B++’ గుర్తింపు, UGC 2(f) గుర్తింపు మరియు Autonomous Institution హోదాతో ఫార్మసీ విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో ముందుకు సాగుతోందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరు మృతి

**వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధి అక్టోబర్ 5**

స్కూటీ పై రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన సోమవారం రోజు ఉదయం 7:30 గంటలకు జరిగింది. వివరాల్లోకి వెళ్తే కోలా సంత్యనారాయణ అలియాస్ సత్తయ్య తండ్రి పెద్ద కొండయ్య వయస్సు 61 అనునతను సోమవారం ఉదయం రాజీవ్ రహదారి తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ఉన్న హోటల్స్ వద్ద రోడ్ క్రాస్ చేస్తుండగా సిద్దిపేట వైపు నుండి హైదరాబాద్ వెళ్తున్న సిద్దిపేట డిపో కి చెందిన ఆర్టీసీ బస్సు టీజీ 36 జెడ్0131 నంబర్ గల బస్సు డ్రైవర్ చంద్రం బస్సును నిర్లక్షంగా, వేగంగా నడిపి మృతుని స్కూటీ కి ఢీ కొనగా సత్తయ్య అక్కడిక్కడే మృతి చెందగా అతని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కుకునూర్ పల్లి ఎస్సై బాలకృష్ణ తెలిపారు.



# మొక్కుబడి ప్రజావాణి.. అధికారుల గైర్హాజరుపై చర్యలేవీ?




ప్రజల గోడు వినేందుకు రాని అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

**చర్ల, అక్టోబర్ 5: (వుదయం ప్రతినిధి)**

చర్ల మండల ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం మొక్కుబడి కార్యక్రమంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం చర్ల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి పలువురు సంబంధిత అధికారులు హాజరుకాకపోవడంతో తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు నిరాశతో వెనుదిరిగారు. ప్రజల సమస్యలను వినేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికే అధికారులు హాజరు కాకపోతే ప్రజావాణి నిర్వహించడం వల్ల ప్రయోజనం ఏమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.రహదారులు ఛిద్రం.. ప్రయాణం నరకప్రాయంమండలంలోని పలు ప్రాంతాల్లో రహదారులు అధ్వానంగా మారడంతో ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతలు, బురద, దెబ్బతిన్న రహదారులతో ప్రయాణం నరకప్రాయంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులు, గర్భిణులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రహదారుల సమస్యపై ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.బస్సు సౌకర్యం లేక ప్రైవేట్ వాహనాలపైనే ఆధారం

చర్ల నుంచి దూర ప్రాంతాలకు సరైన ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ బస్సులను ఆశ్రయించాల్సి వస్తోందని తెలిపారు. ప్రయాణికుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ బస్సుల ఛార్జీలు ఒక్కోసారి ఒక్కో విధంగా వసూలు చేస్తున్నారని, దీంతో సామాన్యులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.రహదారులు బాగోలేవనే కారణంతో ఆర్టీసీ బస్సులు నడపడం లేదని చెబుతున్న అధికారులు, అదే రహదారులపై ప్రైవేట్ బస్సులు ఎలా నిత్యం తిరుగుతున్నాయో సమాధానం చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రోజూ సుమారు నాలుగు ప్రైవేట్ బస్సులు రాకపోకలు సాగిస్తున్న పరిస్థితుల్లో ఆర్టీసీ బస్సులు మాత్రం ఎందుకు నడవడం లేదని ప్రశ్నిస్తున్నారు.ప్రజావాణికి రాని అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలిప్రజావాణికి హాజరుకాని అధికారుల వివరాలను ఎంపీడీవో నుంచి సేకరించి, విధులకు గైర్హాజరై ప్రజల సమస్యలను పట్టించుకోని అధికారులపై జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓలు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజావాణి అంటే కేవలం హాజరు నమోదు చేసుకునే కార్యక్రమం కాదని, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే వేదికగా అధికారులు భావించాలని కోరుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రతి ప్రజావాణికి సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా ఆదేశాలు జారీ చేయడంతో పాటు, రహదారుల దుస్థితి, ఆర్టీసీ బస్సుల కొరతపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో తదుపరి ప్రజావాణి కార్యక్రమంలో ఆందోళన చేపడతామని మండల ప్రజలు హెచ్చరించారు.a

# మొక్కుబడి ప్రజావాణి.. అధికారుల గైర్హాజరుపై చర్యలేవీ?

ప్రజల గోడు వినేందుకు రాని అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

చర్ల, అక్టోబర్ 5: (వుదయం ప్రతినిధి)

చర్ల మండల ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం మొక్కుబడి కార్యక్రమంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం చర్ల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి పలువురు సంబంధిత అధికారులు హాజరుకాకపోవడంతో తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు నిరాశతో వెనుదిరిగారు. ప్రజల సమస్యలను వినేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికే అధికారులు హాజరు కాకపోతే ప్రజావాణి నిర్వహించడం వల్ల ప్రయోజనం ఏమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.రహదారులు ఛిద్రం.. ప్రయాణం నరకప్రాయం మండలంలోని పలు ప్రాంతాల్లో రహదారులు అధ్వానంగా మారడంతో ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతలు, బురద, దెబ్బతిన్న రహదారులతో ప్రయాణం నరకప్రాయంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులు, గర్భిణులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రహదారుల సమస్యపై ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.బస్సు సౌకర్యం లేక ప్రైవేట్ వాహనాలపైనే ఆధారంచర్ల నుంచి దూర ప్రాంతాలకు సరైన ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ బస్సులను ఆశ్రయించాల్సి వస్తోందని తెలిపారు. ప్రయాణికుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ బస్సుల ఛార్జీలు ఒక్కోసారి ఒక్కో విధంగా వసూలు చేస్తున్నారని, దీంతో సామాన్యులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారులు బాగోలేవనే కారణంతో ఆర్టీసీ బస్సులు నడపడం లేదని చెబుతున్న అధికారులు, అదే రహదారులపై ప్రైవేట్ బస్సులు ఎలా నిత్యం తిరుగుతున్నాయో సమాధానం చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రోజూ సుమారు నాలుగు ప్రైవేట్ బస్సులు రాకపోకలు సాగిస్తున్న పరిస్థితుల్లో ఆర్టీసీ బస్సులు మాత్రం ఎందుకు నడవడం లేదని ప్రశ్నిస్తున్నారు.ప్రజావాణికి రాని అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలిప్రజావాణికి హాజరుకాని అధికారుల వివరాలను ఎంపీడీవో నుంచి సేకరించి, విధులకు గైర్హాజరై ప్రజల సమస్యలను పట్టించుకోని అధికారులపై జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓలు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజావాణి అంటే కేవలం హాజరు నమోదు చేసుకునే కార్యక్రమం కాదని, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే వేదికగా అధికారులు భావించాలని కోరుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రతి ప్రజావాణికి సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా ఆదేశాలు జారీ చేయడంతో పాటు, రహదారుల దుస్థితి, ఆర్టీసీ బస్సుల కొరతపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో తదుపరి ప్రజావాణి కార్యక్రమంలో ఆందోళన చేపడతామని మండల ప్రజలు హెచ్చరించారు.

## సమీకృత కూరగాయల మార్కెట్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలి.



**మధిర, అక్టోబర్ 5,వుదయం, ప్రతినిధి:**

మధిర పట్టణంలోని ప్రజాధనంతో నిర్మించిన సమీకృత కూరగాయల మార్కెట్ భవనాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరారు. మార్కెట్ 3భవనంలోని పై అంతస్తు ఖాళీగా ఉండటంతో ప్రజాధనం సక్రమంగా వినియోగం కావడం లేదని పేర్కొంటూ సోమవారం ప్రజావాణిలో ఎంపీడీవో బి. వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం మార్కెట్‌లో వ్యాపారం చేస్తున్న కూరగాయల వ్యాపారులకు మున్సిపాలిటీ ఆవరణలో గతంలో ఉన్న విధంగా రేకుల షెడ్లు ఏర్పాటు చేసి నామమాత్రపు అద్దెకు షాపులు కేటాయించే అంశాన్ని పరిశీలించాలని,అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలను మార్కెట్ భవనంలోని ఖాళీ ప్రదేశాల్లోకి తరలించే అవకాశాలను పరిశీలించాలని కోరారు. దీనివల్ల కూరగాయల వ్యాపారులకు సౌకర్యం కల్పించడంతో పాటు ప్రభుత్వానికి అద్దె భారం తగ్గి, ప్రజాధనంతో నిర్మించిన భవనం ప్రజాప్రయోజనాలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పల్లపోతుల ప్రసాదరావు, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, ఆదూరి అబ్రహం,గండూరి రాంబాబు, లింగంపల్లి అప్పారావు,ఏలూరు దుర్గాప్రసాద్,ఇన్‌స్టైల్ రాము, మాచర్ల శ్రీనివాసరావు, వేమిరెడ్డి పిచ్చిరెడ్డి, శాఖమూడి బ్రహ్మయ్య, ఒట్టే సైదులు, వాసంశెట్టి జనార్దన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మధిర మిర్చి మార్కెట్ యార్డులో నిలిచిన కొనుగోళ్లు





లైసెన్సులు,పన్నుల వివాదంతో రైతుల్లో ఆందోళన.

**మధిర, అక్టోబర్ 5, వుదయం, ప్రతినిధి:**

మధిర వ్యవసాయ మార్కెట్ యార్డులో మిర్చి కొనుగోళ్లకు సంబంధించి మార్కెట్ కమిటీ అధికారులు, దళారులు, బయ్యర్ల మధ్య నెలకొన్న విభేదాలతో కొనుగోళ్లు స్తంభించే పరిస్థితి ఏర్పడింది. కొందరు వ్యాపారులు, దళారులు లైసెన్సులు లేకుండా లావాదేవీలు నిర్వహిస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో అధికారులు లైసెన్సులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించడంతో వివాదం తలెత్తినట్లు తెలుస్తోంది. మరోవైపు పన్నుల భారం కారణంగా బయటి నుంచి వచ్చే బయ్యర్లు మధిరలో మిర్చి కొనుగోళ్లకు వెనుకడుగు వేస్తున్నారని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. కొనుగోళ్లు నిలిచిపోతే పంటను కోల్డ్‌స్టోరేజీల్లో నిల్వ చేసుకోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు మధిరలోనే గిట్టుబాటు ధర లభించేలా మార్కెట్ కార్యకలాపాలు కొనసాగించేందుకు అధికారులు, బయ్యర్లు, దళారుల మధ్య సమన్వయం సాధించాలని రైతులు కోరుతున్నారు. ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని సంబంధిత వర్గాలతో సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరించి, మిర్చి కొనుగోళ్లు నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది.

# డ్రైనేజీ గోతులతో మధిర లడక్ బజార్ విలవిల



**మధిర, అక్టోబర్ 5, వుదయం, ప్రతినిధి:**

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల పేరుతో లడక్ బజార్‌లో తవ్వి వదిలేసిన గోతులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెలలుగా పనులు పూర్తికాకపోవడంతో ప్రధాన రహదారులు గోతులమయంగా మారి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకచోట పనులు పూర్తికాకముందే మరోచోట తవ్వకాలు చేపట్టడం, తవ్విన ప్రాంతాలను సక్రమంగా పూడ్చకపోవడంతో బజార్ మొత్తం అస్తవ్యస్తంగా మారిందని ఆరోపిస్తున్నారు. వర్షం కురిసిన సమయంలో గోతుల్లో నీరు చేరడంతో ప్రమాదకర పరిస్థితులు నెలకొంటున్నాయని చెబుతున్నారు. దసరా నవరాత్రి ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో అమ్మవారి మండపాల ఏర్పాటుతో పాటు భక్తుల రాకపోకలకు ఇబ్బందులు తప్పవని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే గోతులను పూడ్చి డస్ట్ వేసి రహదారులను పూర్వస్థితికి తీసుకురావాలని లడక్ బజార్ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

# మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలి.....



***జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* గడ్డం.వెంకట స్వామి (కాక) జయంతి వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి)**

మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలోనిర్వహించిన గడ్డం.వెంకట స్వామి (కాక) జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మారుమూల ప్రాంతంలో జన్మించినప్పటికీ జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన మహనీయులు గడ్డం.వెంకట స్వామి (కాక) కేంద్ర మంత్రిగా, వివిధ పదవులు చేపట్టి, ప్రజలకు సేవ చేశారని, అటువంటి మహనీయులు మన ప్రాంతంలో జన్మించడం మనందరికీ గర్వ కారణమని అన్నారు. జి.వెంకట స్వామి అందించిన స్ఫూర్తితో మనందరం పని చేయాలని, విధులు నిర్వహించే సమయంలో అట్టడుగు వర్గాల వారికి మన వంతు సహకారం అందేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మన ప్రాంతంలోని పేదలకు వెంకటస్వామి అనేక సేవలు అందించారని, ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వాలలో కీలక పాత్ర పోషించి, పేదల అభ్యున్నతి కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించి పని చేశారని, తెలంగాణ సమాజం పడే బాధలను అర్థం చేసుకున్నారని, ప్రజల కష్టాల నివారణకు కృషి చేశారని అన్నారు. కోల్ బెల్ట్ ఏరియాలో కార్మికుల గుండెల్లో చిరస్థాయి స్థానం పొందారని అన్నారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్, సిపిఓ రవీందర్, ఇంటర్మీడియట్ అధికారిణి కల్పన, యువజన, క్రీడా శాఖ అధికారి సురేష్, కలెక్టరేట్ సిబ్బంది, జిల్లా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# నంబర్ ప్లేట్ లేకుండా తిరిగితే చర్యలు.. వాహనదారులకు ఏసీపీ హెచ్చరిక



**పెద్దపల్లి, (రామగుండం) అక్టోబర్ 5 (వుదయం ప్రతినిధి)**

గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి సప్తగిరి కాలనీలో ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. దీనిలో భాగంగా పోలీసులు కాలనీలోని ఇళ్లను తనిఖీ చేసి నివాసితుల వివరాలను పరిశీలించడంతో పాటు, నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా గోదావరిఖని ఏసీపీ ఎం.రమేశ్ స్థానికులకు శాంతిభద్రతలు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా పోలీసులు 65 వాహనాలు, 6 ఆటోలను తనిఖీ చేసి వాటికి సంబంధించిన ధ్రువపత్రాలను పరిశీలించారు. సరైన ధ్రువపత్రాలు లేని 15 వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సంబంధిత వాహనదారులు సరైన ధ్రువపత్రాలను సమర్పించిన అనంతరం నిబంధనల ప్రకారం వాహనాలను అప్పగిస్తామని, ధ్రువపత్రాలు సమర్పించని పక్షంలో చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఏసీపీ రమేశ్ మాట్లాడుతూ.. పిల్లలు మొబైల్ ఫోన్లను వినియోగించే విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లలు తల్లిదండ్రులకు తెలియకుండా మొబైల్ ఫోన్లకు లాక్‌లు ఏర్పాటు చేసుకోవడం, ప్రత్యేక గదుల్లోకి వెళ్లి ఎక్కువ సమయం ఫోన్‌లో మాట్లాడటం, రీల్స్ లేదా ఇతర ఆన్‌లైన్ కంటెంట్‌ను వీక్షించడం వంటి అంశాలపై తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ కలిగి ఉండాలని తెలిపారు. పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను బాధ్యతాయుతంగా పర్యవేక్షిస్తూ, వారికి సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు.కాలనీలో, పరిసర ప్రాంతాల్లో గంజాయి, మాదకద్రవ్యాలు, ఇతర అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు అనుమానం కలిగితే ప్రజలు భయపడకుండా వెంటనే 112కు సమాచారం అందించాలని ఏసీపీ సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించకుండా, వాటి నియంత్రణలో పోలీసులకు సహకరించాలని ప్రజలను కోరారు. ఇళ్లను అద్దెకు ఇచ్చే యజమానులు అద్దెదారుల పూర్తి వివరాలను తప్పనిసరిగా సేకరించి నమోదు చేసుకోవాలని సూచించారు. అద్దెదారుల గుర్తింపు పత్రాలను పరిశీలించడంతో పాటు, వారి వృత్తి, స్వస్థలం తదితర వివరాలను తెలుసుకుని రికార్డుగా ఉంచుకోవాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులకు ఇళ్లు అద్దెకు ఇవ్వకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నంబర్ ప్లేట్ లేకుండా లేదా అనుమానాస్పదంగా వాహనాలపై సంచరిస్తున్న వ్యక్తులు కనిపిస్తే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ సూచించారు. అయితే వారితో వాగ్వాదానికి దిగకుండా, వారు ఎవరిని కలవడానికి వచ్చారు, ఏ పని కోసం వచ్చారు, వాహనానికి నంబర్ ప్లేట్ ఎందుకు లేదనే వివరాలను తెలుసుకుని, అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈచలాన్లు లేదా ట్రాఫిక్ చలాన్లు పడుతున్నాయనే కారణంతో వాహనాలకు నంబర్ ప్లేట్లు తొలగించి తిరగడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను సక్రమంగా కలిగి ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే చలాన్లకు భయపడాల్సిన అవసరం ఉండదన్నారు. కాలనీలో స్వీయ రక్షణ కోసం, నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు పోలీసులతో ప్రజలు సమన్వయంతో పనిచేయాలని, తమ పరిసరాల్లో ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా అక్రమ కార్యకలాపాలు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఏసీపీ కోరారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ ఎం. రమేశ్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, వన్‌టౌన్ ఎస్‌ఐలు మనోహర్, సంధ్యారాణి, రాజశేఖర్, అనూష, ఎన్‌టీపీసీ ఎస్‌ఐ వెంకట్, రామగుండం ఎస్‌ఐ హరీశేఖర్, కమాన్‌పూర్ ఎస్‌ఐ ప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం తనిఖీ...




**భద్రత ఏర్పాట్లు సిసి కెమెరాల పని తీరులను పరిశీలన... జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**జగిత్యాల అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి)**

సాధారణ తనిఖీ లో భాగంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సోమవారం రోజున దరూర్ క్యాంప్ లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదాంను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రతి నెల ఈవీఎం లను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత సిసి కెమెరాల పని తీరు సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు గోదాం వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు ఈ పర్యవేక్షణలో ఎన్నికల విభాగ పర్యావేక్షకురాలు జ్యోతి, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య లను సన్మానించిన ఖుతుబోద్దిన్ పాషా



**మెట్ పల్లి అక్టోబర్ 05 (వుదయం విలేకరి)**

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన మెట్‌పల్లి పట్టణానికి చెందిన మహమ్మద్ ఖుతుబోద్దిన్ పాషా సోమవారం ధర్మపురి లోని అడ్లూరి లక్ష్మణ్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు ఈ సందర్భంగా తనకు జిల్లా స్థాయిలో కీలక బాధ్యత లభించేందుకు ప్రత్యేక చొరవ చూపిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య లను ఖుతుబోద్దిన్ పాషా సన్మానించారు క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ ఆత్మీయ కార్యక్రమంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ గాజంగి నందయ్య లను శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఖుతుబోద్దిన్ పాషా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అందరితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని పేర్కొన్నారు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు ఈసందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన ప్రధాన కార్యదర్శి ఖుతుబోద్దిన్ పాషాకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కార్యదర్శి ఏలేటి వినోద్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ రోడ్డ రాజకుమార్ సెక్రటరీ ఆమేర్ సెక్రెటరీ జాఫర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తుమ్మల ప్రశాంత్ నాయకులు బైండ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# యువకుల పాదయాత్ర అభినందనీయం: పుట్ట మధూకర్



**మంథని, అక్టోబర్ 5:వుదయం**

రాష్ట్రంలోని సబ్బండ వర్గాలు మాజీ సీఎం కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాయని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కేసీఆర్ నాయకత్వం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.

కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని, బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తూ మంథనికి చెందిన బెన్నిపాల్, బూర్ల వెంకటేశ్, కొండ వెంకటేశ్‌లు 200 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టి ఎర్రవెల్లిలో కేసీఆర్‌ను కలిసిన సందర్భంగా రాజగృహాలో పుట్ట మధూకర్-శైలజ దంపతులు వారిని సన్మానించారు.

ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ.. ముగ్గురు యువకులు అభిమానంతో చేపట్టిన పాదయాత్ర అభినందనీయమన్నారు. పాదయాత్రలో పలువురు ప్రజలు కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారని తెలిపారు. ప్రజల ఆకాంక్షలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి ఆయన ఆశీర్వాదం పొందడం సంతోషకరమన్నారు. ఎర్రవెల్లిలో కేసీఆర్ యువకులతో ఆత్మీయంగా మాట్లాడి భోజనం పెట్టించడంతో పాటు తన వాహనంలోనే వారిని మంథనికి పంపించడం అభినందనీయమన్నారు. ముగ్గురు యువకుల పాదయాత్ర ప్రజలకు స్ఫూర్తిదాయకమని, వారి ఆకాంక్షలు నెరవేరాలని పుట్ట మధూకర్ ఆకాంక్షించారు.

# నర్సంపేటకు వైద్యారోగ్య మంత్రి రావాలి.

**– బత్తిని శ్రీనివాస్ గౌడ్. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్.**

**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 5.**

**దామోదర రాజనర్సింహ నర్సంపేట పర్యటనకు బీఆర్ఎస్ డిమాండ్**

**3.10 లక్షల మంది ఉన్నా సమీక్షించలేదని విమర్శ**

**గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వైద్య రంగ అభివృద్ధి**



నర్సంపేట నియోజకవర్గంలో ప్రభుత్వ వైద్య సేవలపై సమీక్ష నిర్వహించేందుకు తెలంగాణ వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెంటనే నర్సంపేటకు రావాలని బీఆర్ఎస్ వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. నర్సంపేట నియోజకవర్గంలో సుమారు 3.10 లక్షల మంది ప్రజలు ఉన్నప్పటికీ మంత్రి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా పర్యటించి వైద్య సేవలను సమీక్షించలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో 350 పడకల ఆసుపత్రితో పాటు మండల స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, డయాలసిస్, డయాగ్నస్టిక్ సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి పరిసర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో రోగులు వస్తున్నందున కార్డియాలజీ, నెఫ్రాలజీ, పీడియాట్రిక్, పల్మనాలజీ, న్యూరో విభాగాలకు వైద్యులను నియమించడంతో పాటు ఐసీయూ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన వైద్యులు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, సిబ్బంది, మందులు అందుబాటులో ఉన్నాయా అనే అంశాలపై తక్షణమే సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని బత్తిని శ్రీనివాస్ గౌడ్ కోరారు.

# కొలనూరు రైల్వే గేట్ 6 రోజుల పాటు మూసివేత

**పెద్దపల్లి, అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి)**

కొలనూరు రైల్వే యార్డు సమీపంలోని లెవల్ క్రాసింగ్ నెంబర్ 34/T వద్ద అత్యవసర ట్రాక్ మరమ్మతు పనులు చేపట్టనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో కొలనూరు రైల్వే యార్డు వద్ద LC NO.34/T గేట్ ను రహదారి రాకపోకలకు మూసివేయనున్నారు. అక్టోబర్ 6 మంగళవారం ఉదయం 6:00 గంటల నుంచి అక్టోబర్ సోమవారం సాయంత్రం 6:00 గంటల వరకు ఈ సమయంలో సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్ రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడనుంది. కొలనూరు, ఓదెల, హరిపురం, గోపాల్ పూర్ ప్రాంతాల ప్రజలు, వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని అధికారులు సూచించారు.



# జన్నారం రేంజ్ లో వన్యప్రాణి వారోత్సవాలు



**జన్నారం,**
**అక్టోబర్ 5 (వుదయం విలేఖరి)**

జాతీయ వన్యప్రాణి వారోత్సవాలలో భాగంగా జన్నారం రేంజ్ లో బైక్ ర్యాలీ నిర్వహించారు. సోమవారం రోజున స్థానిక అటవీ రేంజ్ కార్యాలయం నుండి గేట్ నెంబర్ 1 వరకు వన్యప్రాణుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ నినాదాలు చేస్తూ అటవీ శాఖ అధికారులు వన్యప్రాణుల పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ ఎఫ్ఆర్ఓ బాబా ఖాదర్ వలీ అధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించినట్లు ఆయన తెలిపారు.అలాగే వన్యప్రాణి వారోత్సవాలలో భాగంగా ఇందనపల్లి జెడ్పీఎస్ఎస్ లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మమత ఎఫ్ఎస్ఓలు, ఎఫ్బివోలు,అటవీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# త్రాగునీటి నిల్వ ట్యాంకుల పరిశుభ్రత కార్యక్రమం




**వెల్దండ**
**అక్టోబర్ 5 (వు దయం )**

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో చేపట్టిన స్వచ్ఛ జలధార కార్యక్రమం రెండవ విడతలో భాగంగా సోమవారం వెల్దండ మండలం చౌదర్పల్లి గ్రామంలో త్రాగు నీటి నిల్వ ట్యాంకులను పరిశుభ్రపరిచారు జర్మన్ సాంకేతికతతో కూడిన ప్రత్యేక యంత్రాల సహాయంతో ట్యాంకుల్లో పేరుకుపోయిన మురికి, వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో తొలగించి ట్యాంకులను పరిశుభ్రంగా మార్చారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు త్రాగునీటి నాణ్యతను మెరుగుపరచాలనే ఉద్దేశంతో "స్వచ్ఛ జలధార" కార్యక్రమాన్ని కల్వకుర్తి నియోజకవర్గంలోని గ్రామాల్లో దశలవారీగా కొనసాగించనున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా పరిశుభ్రమైన త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో "స్వచ్ఛ జలధార" కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని నీటి నిల్వ ట్యాంకులను శాస్త్రీయ పద్ధతిలో పరిశుభ్రపరచడం ఎంతో ఉపయోగకరమైన కార్యక్రమమని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో.. గ్రామ ఉప సర్పంచ్ రాజీవ్,, వార్డు సభ్యులు పుష్పలత చంద్రశేఖర్, జగన్ , విజయ శ్రీశైలం, రమేష్ , సాయికుమార్ మరియు పౌండేషన్ సభ్యులు కొండల్ యాదవ్ , యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థినుల ఎంపిక




**నంగునూరు,**
**అక్టోబరు 5: వుదయం**

క్రీడా రంగంలో తెలంగాణ మోడల్ స్కూల్ అక్కెనపల్లి విద్యార్థినులు సత్తా చాటారు. గజ్వేల్‌లో సోమవారం నిర్వహించిన అండర్ 19 ఖోఖో ఎంపిక పోటీల్లో అక్కెనపల్లి తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీకి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థినులు టి. మానస, టి.నిఖిత అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి అండర్ 19 ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు.విద్యార్థినుల క్రీడా ప్రతిభకు పాఠశాల యాజమాన్యం, అధ్యాపకులు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మంద జానయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను చాటుతూ పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం గర్వకారణమన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో ఆడి విజయ కేతనం ఎగురవేయాలని ఆకాంక్షించారు. ఫిజికల్ డైరెక్టర్ వై. నరేశ్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యా రంగంతో పాటు క్రీడా రంగంలోనూ విజయ పరంపర కొనసాగించడం అభినందనీయమన్నారు. క్రమశిక్షణ, నిరంతర సాధన, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే మరిన్ని విజయాలు సాధించవచ్చని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన టి. మానస, టి. నిఖితలను సీనియర్ అధ్యాపకులు డా. యస్. శ్రీనివాస్, ఎ. శ్రీనివాస్, సి.హెచ్. రజని, రవీందర్ రెడ్డి, ప్రభాకర్ తదితరులు, అధ్యాపక బృందం మరియు తోటి విద్యార్థులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# అభివృద్ధి పనులపై చర్చకు మున్సిపల్ సర్వసభ్య సమావేశం

**గుమ్మడిదల,**
**అక్టోబర్ 5 (వుదయం):**

గుమ్మడిదల మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. గుమ్మడిదల MPDO కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు మున్సిపల్ చైర్మన్ చిన్నపాపాని కుమార్ గౌడ్ అధ్యక్షతన సమావేశం జరగనుంది.ఈ సమావేశంలో మున్సిపాలిటీ పరిధిలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల పనులు, పరిపాలనా అంశాలు తదితర ముఖ్యమైన విషయాలపై చర్చించనున్నారు. పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సభ్యుల అభిప్రాయాలను తీసుకుని తగిన నిర్ణయాలు తీసుకోనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. సమావేశానికి మున్సిపాలిటీ గౌరవ కౌన్సిలర్లు, అధికారులు, సంబంధిత సిబ్బంది తప్పనిసరిగా సకాలంలో హాజరు కావాలని సూచించారు. సమావేశంలో తీసుకునే నిర్ణయాలపై స్థానికంగా ఆసక్తి నెలకొంది.

# ప్రజల పక్షాన పోరాడడమే జనసేన లక్ష్యం చుంచు రాజ్ కిరణ్

**జన్నారం,**
**అక్టోబర్ 5 (వుదయం విలేఖరి)**




ప్రజా సమస్యలను తెలుసుకుని, ప్రజల పక్షాన పోరాడడమే జనసేన పార్టీ లక్ష్యమని పెద్దపల్లి, ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల జనసేన కోఆర్డినేటర్ చుంచు రాజ్ కిరణ్ అన్నారు.ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంలో భాగంగా జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టైగర్ జోన్ రద్దు కోసం గత నలపై నాలుగు రోజుల నుండి భూమాచారి చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సోమవారం మధ్యాహ్నం చుంచు రాజ్ కిరణ్ సందర్శించి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిని ఒక కిలోమీటర్ కు తగ్గించే వరకు ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి జనసేన పార్టీ తరఫున తమ వంతు కృషి చేస్తామని అన్నారు.మురిమడుగు సత్యసాయినగర్ లో గ్రామంలోని దళితుల ఇళ్లకు సమీపంలో అటవీశాఖ అధికారులు కందకాలు తవ్వడం సరికాదని, మురిమడుగు సత్యసాయినగర్ లో దళితులను అటవీశాఖ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. కందకాలలో పడి ఎవరైనా ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోతే అందుకు అటవీశాఖ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించి, ఇళ్లకు సమీపంలో తవ్విన కందకాల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు ఆవుల సాగర్, ఎం.పవన్ కళ్యాణ్, ఏ.చరణ్, మండల నాయకులు మూగల వెంకటేష్, బి.రాజ్ వెంకట్, బి.రాజేందర్, సంజీవ్, టి.బద్రి, సురేష్ గౌడ్, స్వరాజ్, సిద్ధార్థ, సుజిత్ తదితరులు ఉన్నారు

# ఆయకట్టు చివరి ఎకరాకూ నీరు!

**నవంబర్ చివరి వరకు వారబందు.. రైతులకు సాగునీటి భరోసా: ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి**

**గద్వాల:**
**అక్టోబర్ 05 (వుదయం బ్యూరో)**



వర్షాభావంతో పంటలు ఎండిపోతున్న వేళ రైతులకు సాగునీటి భరోసా కల్పించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ నవంబర్ చివరి వరకు వారబందు పద్ధతిలో సాగునీటిని అందిస్తామని స్పష్టం చేశారు. చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వర్షాభావంతో అన్నదాతల ఆందోళన వర్షాలు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, సాగునీటి కోసం రైతులు ఆందోళన చెందుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రిజర్వాయర్లలో నిల్వ ఉన్న నీటిని రైతుల అవసరాలకు అనుగుణంగా వినియోగించడం అత్యంత కీలకమన్నారు.ఈ మేరకు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సాగునీటి సరఫరా, రిజర్వాయర్లలో నీటి నిల్వలు, పంటల పరిస్థితిపై అధికారులతో చర్చించారు. నీటిపారుదల శాఖతో పాటు విద్యుత్, పోలీస్ శాఖల అధికారులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. వారబందుతో నీటి పొదుపు అందుబాటులో ఉన్న నీటిని ఒకేసారి విడుదల చేయకుండా వారబందు పద్ధతిలో క్రమబద్ధంగా పంపిణీ చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఇలా చేయడం వల్ల నీటి వృథాను అరికట్టడంతో పాటు ఎక్కువ మంది రైతులకు సాగునీరు అందించవచ్చని తెలిపారు. ప్రతి రైతు నీటిని పొదుపుగా వినియోగించాలని, అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. రైతుల సహకారంతోనే చివరి ఆయకట్టు వరకు నీటిని సమర్థవంతంగా చేర్చగలమని స్పష్టం చేశారు. చివరి ఆయకట్టుపై ప్రత్యేక దృష్టి సాగునీటి పంపిణీలో చివరి ఆయకట్టు రైతులకు అన్యాయం జరగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ నీటి విడుదలపై పర్యవేక్షణ చేయాలని సూచించారు.నీరు వృథా కాకుండా చూడాలి.. ప్రతి చుక్కను రైతు పంటకు ఉపయోగపడేలా చేయాలి. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే లక్ష్యం" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎల్‌నినోపై రైతులకు అవగాహన వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. నీటి లభ్యతకు అనుగుణంగా సాగు, నీటి వినియోగంపై రైతులకు సూచనలు అందించాలని తెలిపారు. పంట నష్టం నివారణకు చర్యలురిజర్వాయర్లలో ఉన్న నీటిని ప్రణాళికా బద్ధంగా వినియోగిస్తూ పంటలకు నష్టం వాటిల్లకుండా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నవంబర్ చివరి వరకు వారబందు విధానంలో సాగునీరు అందించేలా కృషి చేస్తామని చెప్పారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించేలా అవసరమైన సహకారం అందించేందుకు కూడా కృషి చేస్తామని తెలిపారు. గద్వాల తాగునీటికి ఢోకా లేదుసంఘాల రిజర్వాయర్‌ను నీటితో నింపడం ద్వారా గద్వాల పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. సాగునీటి అవసరాలతో పాటు తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి నిర్వహణ చేపట్టాలని అధికారులకు సూచించారు. మూడు శాఖల సమన్వయంతో.. సాగునీటి సరఫరాలో నీటిపారుదల, విద్యుత్, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. సమావేశంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, నీటిపారుదల, విద్యుత్ శాఖల అధికారులు, గద్వాల టౌన్ సీఐతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# యువతే దేశ భవిష్యత్తు.. రాజకీయాల్లోకి రావాలి

**యువజన కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలి**
**– సాదుల పవన్ కుమార్, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి**

**నంగునూరు,**
**అక్టోబర్ 5: వుదయం**



యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించాలని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ పిలుపునిచ్చారు. నంగునూరు మండల కేంద్రంలో సోమవారం యువజన కాంగ్రెస్ మండల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో యువత భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. మండల, గ్రామ స్థాయిలో యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసి, ప్రజా సమస్యలపై అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లాలో యువజన కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణాన్ని పూర్తి చేసి, మండలాల వారీగా బలమైన నాయకత్వాన్ని తీర్చిదిద్దాలని సూచించారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలియువజన కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు ఎండీ వాహబ్ మాట్లాడుతూ యువజన నాయకులు గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. యువత కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించడంతో పాటు, ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ సెల్ ఛైర్మన్ రషీద్, ఆత్మా కమిటీ జిల్లా డైరెక్టర్ అజ్మత్, జిల్లా మైనారిటీ నాయకులు ఆతిఫ్, నాయకులు మంగళారపు వెంకటేశ్, సిర్రం బాను, సాయికుమార్, మహేశ్, అఖిల్, నవీన్, రాజు, విగ్నేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ట్రాక్టర్‌ను ఢీకొన్న బైక్.. ఇద్దరు మృతి

**- మరొకరికి తీవ్ర గాయాలు**
**- ముగ్గురు యువకులు ప్రయాణిస్తుండగా ప్రమాదం**

**హుస్నాబాద్,**
**అక్టోబర్ 05 (వుదయం):**

హుస్నాబాద్ పట్టణంలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మున్సిపల్ ట్రాక్టర్‌ను ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. పట్టణంలోని ప్రధాన రహదారిపై మున్సిపల్ సిబ్బంది చెత్త సేకరణ పనుల్లో భాగంగా ట్రాక్టర్‌ను రోడ్డుపై నిలిపి ఉంచారు. అదే సమయంలో ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై వేగంగా వస్తూ ట్రాక్టర్ వెనుక భాగాన్ని బలంగా ఢీకొన్నారు. ప్రమాదంలో నద్దునూరి శ్రీకాంత్, నరసింహులు తీవ్రంగా గాయపడి అధిక రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందారు. వీరు హుస్నాబాద్ పట్టణంలోని గణేష్‌నగర్‌కు చెందినవారిగా పోలీసులు గుర్తించారు.బైక్‌పై ఉన్న నద్దునూరి శ్రీను తీవ్రంగా గాయపడగా స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# ఇంద్రేశంలో శ్రీ వారాహి బ్యాంకెట్ హాల్ ఘన ప్రారంభం

**ప్రారంభోత్సవంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శశికళ యాదవ్**

**పటాన్చెరు (వుదయం):**



పటాన్చెరు మండలంలోని ఇంద్రేశం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వారాహి బ్యాంకెట్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శశికళ యాదవ్ వేద మంత్రోచ్చారణలు, ప్రత్యేక పూజల నడుమ రిబ్బన్ కట్ చేసి బ్యాంకెట్ హాల్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా శశికళ యాదవ్ మాట్లాడుతూ, అభివృద్ధి చెందుతున్న ఇంద్రేశం ప్రాంతంలో ప్రజలకు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన శుభకార్యాల వేదిక అందుబాటులోకి రావడం హర్షణీయమని అన్నారు. వివాహాలు, నిశ్చితార్థాలు, కుటుంబ వేడుకలు, సామాజిక మరియు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు శ్రీ వారాహి బ్యాంకెట్ హాల్ ఉత్తమ వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇటువంటి వసతులు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి దోహదపడటమే కాకుండా ప్రజల మధ్య సామాజిక బంధాలను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆమె, బ్యాంకెట్ హాల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గూడెం మధుసూధన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, నర్ర భిక్షపతి, మాజీ కార్పొరేటర్ సపనదేవ్, జైపాల్, పృథ్వీరాజ్, ఆదిత్య రెడ్డి, రామచంద్ర రెడ్డి తదితరులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, వ్యాపారవేత్తలు, మహిళా నాయకులు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణంలో జరిగిన ఈ ప్రారంభోత్సవ వేడుకలు ఆకట్టుకోగా, ఇంద్రేశం ప్రాంత ప్రజలకు మరో ఆధునిక శుభకార్యాల వేదిక అందుబాటులోకి రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో శ్రీ వారాహి బ్యాంకెట్ హాల్ అనేక కుటుంబ మరియు సామాజిక కార్యక్రమాలకు కేంద్రబిందువుగా నిలవనుందని అభిప్రాయపడ్డారు.

# సిరి సంపద' పత్రిక పేరిట మోసాల ఆరోపణలు

**ఉద్యోగాలు, వాహనాలు, ఇన్సెంటివ్‌ల పేరుతో నమ్మించి మోసం చేశారంటున్న బాధితులు**

**అక్టోబరు 5 (వుదయం ప్రతినిధి):'**




సిరి సంపద' దినపత్రిక పేరిట ఉద్యోగాలు, ఇన్సెంటివ్‌లు ఇస్తామని నమ్మించి పలువురు విలేకరులు, జిల్లా ఇన్‌చార్జీలను మోసం చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.పత్రిక సీఈఓగా పేర్కొంటున్న పిల్లెల శ్రీకాంత్‌పై బాధితులు ఈ ఆరోపణలు చేస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో జిల్లా ఇన్‌చార్జీలకు కార్లు, స్కూటీలు అందిస్తామని హామీ ఇచ్చినట్లు వారు చెబుతున్నారు.వాహనాల డౌన్ పేమెంట్లు, ఈఎంఐలను యాజమాన్యమే చెల్లిస్తుందని నమ్మించినట్లు ఆరోపిస్తున్నారు. డబ్బులు వసూలు చేసి హామీలు నెరవేర్చలేదంటున్న బాధితులుకామారెడ్డి జిల్లా ఇన్‌చార్జిగా తానాజీ, నాగర్‌కర్నూల్‌కు చింతచెట్టు నవీన్, వనపర్తికి విజయ్ కుమార్ పేర్లను పేర్కొన్నట్లు బాధితులు తెలిపారు.అనకాపల్లికి బీజా రామ్ కుమార్, చిత్తూరుకు పార్థసారథి పేర్లను కూడా ప్రచారం చేసినట్లు చెప్పారు. పత్రిక వ్యాప్తి, ప్రకటనలు, ఉద్యోగ నియామకాల పేరుతో తమ నుంచి డబ్బులు తీసుకున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.అయితే ముందుగా ఇచ్చిన హామీల ప్రకారం వాహనాలు, ఇన్సెంటివ్‌లు అందలేదని పేర్కొన్నారు. దీంతో తాము ఆర్థికంగా నష్టపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తమకు జరిగిన నష్టంపై సంబంధిత అధికారులను ఆశ్రయించి న్యాయం చేయాలని కోరుతున్నారు.ఇలాంటి ఉద్యోగ ప్రకటనలు, ప్రోత్సాహకాల హామీల విషయంలో ఇతర విలేకరులు, నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ ఆరోపణలపై సీఈఓగా పేర్కొంటున్న పిల్లెల శ్రీకాంత్ వివరణ వెలువడాల్సి ఉంది.

# అర్హులకే పింఛన్.. పారదర్శకంగా ధ్రువీకరణ

**దివ్యాంగుల పింఛన్ల జిల్లా స్థాయి పరిశీలన | నిబంధనలకు లోబడి ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశం**

**గద్వాల అక్టోబర్ 05**
**(వుదయం కరస్పాండెంట్ )**



దివ్యాంగుల పింఛన్ల మంజూరులో అర్హతే ప్రామాణికంగా ఉండాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా ధ్రువీకరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అధికారులను ఆదేశించారు. గద్వాల మండలం కొండపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన దివ్యాంగుల పింఛన్ల జిల్లా స్థాయి ధ్రువీకరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న దివ్యాంగుల వివరాలు, అర్హత ప్రమాణాలు, సంబంధిత ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అర్హుడైన ఒక్క లబ్ధిదారుడూ ప్రభుత్వ సంక్షేమానికి దూరం కాకుండా చూడాలని పేర్కొన్నారు. అదే సమయంలో అనర్హులకు పింఛన్లు మంజూరు కాకుండా అర్హతలను సమగ్రంగా పరిశీలించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల వివరాలను నిర్ధారించి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తుది ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు లక్షిత వర్గాలకు పూర్తిస్థాయిలో చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ధ్రువీకరణలో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు, లబ్ధిదారుల సమస్యలను సానుభూతితో పరిశీలించా లని పేర్కొన్నారు. ఈకార్యక్ర మంలో ఎంపీడీవో శైలజ, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వార్డు సభ్యులు విధులు, బాధ్యతలపై అవగాహన పెంచుకోవాలి

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్. శ్రీనివాస్**

**నంగునూరు,**
**అక్టోబర్ 5: వుదయం**



గ్రామ పంచాయతీల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) సిహెచ్. శ్రీనివాస్ అన్నారు. వార్డు సభ్యులు తమ విధులు, బాధ్యతలు, అధికారాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పాలనలో వార్డు సభ్యులు ప్రజలకు మరియు పాలనా వ్యవస్థకు మధ్య కీలకమైన వారధిగా పని చేస్తారని తెలిపారు. గ్రామంలోని ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని గ్రామ పంచాయతీ సమావేశాల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాల అమలును పర్యవేక్షించాల్సిన బాధ్యత వార్డు సభ్యులపై ఉందన్నారు.గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం, ప్రజారోగ్యం వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.అలాగే గ్రామ పంచాయతీ సమావేశాల్లో చురుకుగా పాల్గొని, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా చర్చించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరేలా అవగాహన కల్పించడంతో పాటు గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని అన్నారు.శిక్షణా కార్యక్రమంలో వార్డు పర్యవేక్షణ, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాలపై అవగాహన తదితర అంశాలపై వివరించారు. శిక్షణ ద్వారా పొందిన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు ఉపయోగపడే విధంగా అమలు చేయాలని అధికారులు సూచించారు .ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, శిక్షణా సిబ్బంది, వివిధ గ్రామాల వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. వార్డు సభ్యులు శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాల అభివృద్ధిలో మరింత క్రియాశీలకంగా పనిచేయాలని అధికారులు కోరారు.

## సోలార్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**చిట్యాల : అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి):**

చిట్యాల మండల కేంద్రంలోని కైలాపూర్ శివారులో ఏర్పాటు చేసిన 2.4 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని పెంచేందుకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఎంతో దోహదపడతాయని అన్నారు. సౌర విద్యుత్ ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ అవసరాలను తీర్చుకోవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ సర్పంచ్ కొడారి అశోక్ బుర్ర శ్రీనివాస్ గడ్డం కొమురయ్య కొర్రి సాంబశివుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ గవర్నర్‌గా గుముడవెల్లి సత్యనారాయణ నామినేషన్





**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 5.**

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వరంగల్ డిస్ట్రిక్ట్ వి101ఏ పరిధిలో 2027 సంవత్సరానికి గవర్నర్ పదవికి వాసవి క్లబ్ వరంగల్‌కు చెందిన గుముడవెల్లి సత్యనారాయణ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు.

క్లబ్ అధ్యక్షుడు పల్లెర్ల వీరన్న, కార్యదర్శి బొడ్ల మోహన్‌లతో కలిసి ఎన్నికల అధికారి దాచెపల్లి సీతారామ్ కమిటీకి నామినేషన్ పత్రాలను అందజేశారు. మధ్యాహ్నం 3 గంటల వరకు వాసవి క్లబ్ వరంగల్ నుంచి గవర్నర్ పదవికి సత్యనారాయణ ఒక్కరి నామినేషన్ మాత్రమే అందినట్లు ఎన్నికల అధికారి దాచెపల్లి సీతారామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిటీ సభ్యులు అంచూరి శ్రీనివాస్, దొడ్డ మోహన్‌రావు, గార్లపాటి సంతోష్, మాలె యోగేశ్వర్‌రావు, గంపా సాంబమూర్తి, మంచాల విజయ్‌కుమార్‌తో పాటు జిల్లాలోని వివిధ వాసవి క్లబ్‌లకు చెందిన సుమారు 60 మంది సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం



**సమయపాలన పాటించని వైద్యులు**
**మహాదేవపూర్, అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి):**

మహాదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తీరుపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో అంబట్‌పల్లి తో పాటు వివిధ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.నిబంధనల ప్రకారం ఆసుపత్రి సేవలు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండాలి. కానీ, ఇక్కడి వైద్యాధికారితోపాటు సిబ్బంది ఉదయం 11:00 గంటలకు వచ్చి, కేవలం రెండు గంటలు మాత్రమే ఉండి మధ్యాహ్నం 1:00 గంటలకే వెళ్లిపోతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సాయంత్రం వేళల్లో అసలు వైద్యులే కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సమయానికి వైద్యులు రాకపోవడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని, ఈ సమస్యపై అధికారులకు ఎన్నిసార్లు తెలిపినా పట్టించుకున్న నాథుడే కరువయ్యారని ప్రజలు మండిపడుతున్నారు.వెంటనే ఉన్నతాధికారులు స్పందించి, సమయపాలన పాటించని సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుని, గ్రామాల ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందేలా చూడాలని ఆసుపత్రి పరిధిలోని గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయంపై సంబందిత వైద్య అధికారికి వివరణ కొరడానికి విలేకరులు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.?

## మద్దులపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాస వారోత్సవాలు



**భూపాలపల్లి, అక్టోబర్ 05 (వుదయం విలేకరి):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస వారోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ సరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం నుంచి ర్యాలీ నిర్వహించి పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై తల్లిదండ్రులకు, చిన్నారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శ్రీకళ, గ్రామ కార్యదర్శి స్వాతి, చిన్నారులు, వారి తల్లిదండ్రులు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజీవ్ ఆరోగ్యశ్రీ స్టేట్ నూతన కమిటీ ఎన్నిక





**వరంగల్ ఉమ్మడి జిల్లాకు దక్కిన ప్రాధాన్యం**
**వరంగల్ అక్టోబర్ 05 ( వుదయం ప్రతినిధి ):**

తెలంగాణ రాజీవ్ ఆరోగ్యశ్రీ స్టేట్ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం రోజున 33 జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శి ఆధ్వర్యంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మరోసారి మామిడిపల్లి కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మామిడిపల్లి కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య మిత్రాల సమస్యలపై ఎల్లవేళలా పోడదామని సాధించేంతవరకు కృషి చేస్తానని చెప్పినారు. తెలంగాణ రాజీవ్ ఆరోగ్యశ్రీ స్టేట్ కమిటీ ఈసీ మెంబర్ గా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి అనిల్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నుకున్నందుగాను రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదన్న కి.. గౌరవ అధ్యక్షులు భూపాల్ అన్న కి. స్టేట్ కమిటీ లో ఉన్న అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు. వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి రవీందర్ ని రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా ఎన్నుకోవడం జరిగింది. అలానే తాళ్లపల్లి పావని ని రాష్ట్ర సహాయ కార్యదర్శి గా ఎన్నుకోవడం జరిగింది వరంగల్ ఉమ్మడి జిల్లా తరఫున గిరి యాదన్న కి స్టేట్ కమిటీ లో వివిధ పదవుల్లో ఉన్న అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బీజేవైఎం మండల అధ్యక్షుడుగా చింత రఘుదీర్ గౌడ్




**ధర్మసాగర్ అక్టోబర్ 05(వుదయం ప్రతినిధి):**

ఈరోజు ధర్మసాగర్ మండల బీజేవైఎం అధ్యక్షుడిగా చింత రఘుధీర్ గౌడ్ ని ఎంపిక చేసిన బిజెపి ధర్మసాగర్ మండల అధ్యక్షుడు భైరపాక కుమార్ కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నన్ను నమ్మి నాకు పార్టీ అధ్యక్షునిగా నియమించి నందుకు పార్టీకి కట్టు బడి పనిచేస్తానని తెలియజేస్తున్నాను.

# వృద్ధాప్యంలో కన్నతల్లికి నరకం.. ఆస్తి కోసం కుమార్తెల వేధింపులు!



**పరకాల, అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి) :**

వృద్ధాప్యంలో ఆసరాగా నిలవాల్సిన కుమార్తెల వేధింపులు తాళలేక పక్షవాతంతో మంచానపడ్డ ఓ వృద్ధురాలు హనుమకొండ జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించారు. 'ప్రజావాణి' కార్యక్రమంలో కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తూ న్యాయం చేయాలని వేడుకున్నారు.
బాధితురాలి కథనం ప్రకారం..పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన కొసిరి కళావతి (63) భర్త చంద్రయ్య 2019లో మృతిచెందారు. వీరికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు (యుగంధర్) ఉన్నారు. భర్త బతికి ఉన్నప్పుడే కుమార్తెలకు ఇవ్వాల్సిన వాటాలను నగదు, బంగారం రూపంలో పంపకాలు పూర్తి చేశారు. కుటుంబ అప్పులు తీరుస్తూ తమను పోషిస్తున్న కుమారుడికి 4.23 ఎకరాల భూమి ఇవ్వాలని నిర్ణయించారు. అయితే, భర్త మరణశయ్యపై ఉన్న సమయంలో చిన్న కుమార్తె అరుణ వైద్యం పేరిట తీసుకెళ్లి, మోసపూరితంగా 1.20 ఎకరాల భూమిని తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకుందని కళావతి ఆరోపించారు.

ఈ మోసంపై సివిల్ కోర్టులో కేసు నడుస్తుండగానే, తప్పుడు సమాచారంతో అరుణ పట్టాదారు పాస్ పుస్తకం పొందిందని తెలిపారు. కుమార్తెల వేధింపులు, భూ వివాదాల వల్ల ప్రభుత్వం నుంచి రావలాల్సిన రైతుబంధు, సీసీఐ భూసేకరణ పరిహారం నిలిచిపోయి ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వాపోయారు.

ప్రస్తుతం పక్షవాతంతో ఉన్న తనను కుమారుడు, కోడలు మాత్రమే చూసుకుంటున్నారని పేర్కొన్నారు. మోసపూరితంగా పొందిన పాస్ పుస్తకాన్ని రద్దు చేసి, మిగిలిన 3.03 ఎకరాల భూమిని తన పేరిట మ్యుటేషన్ చేయాలని కోరారు. అలాగే సీనియర్ సిటిజన్ చట్టం కింద తనకు కుమార్తెల నుంచి జీవనభృతి ఇప్పించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ప్రార్థించారు.

## మహిళా సంఘ భవనాల నిర్మాణాలు వేగవంతం



**సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో అధికారుల సమీక్ష..**
**ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్**
**పర్వతగిరి, అక్టోబర్ 5 ( వుదయం ప్రతినిధి ):**

గ్రామ మహిళా సంఘ భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులు సూచించారు. సోమవారం పర్వతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో మహిళా సంఘ భవనాల నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ..గ్రామాల వారీగా భవనాల నిర్మాణ పనుల ప్రస్తుత పరిస్థితి, ఎదురవుతున్న సమస్యలు, పనుల పురోగతి తదితర అంశాలపై సమీక్షించారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల్లో జాప్యం లేకుండా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. సమావేశంలో మండల పంచాయతీ అధికారి శేషాంజన్ ( శేషు )పీఆర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆర్. ప్రకాష్ రావు పీఆర్ ఏఈ రఘువంశీ ఏపీఎం (ఐకేపీ) రాజీరు తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ కమ్మ సంఘం మండల అధ్యక్షుడి కుటుంబాన్ని పరామర్శ



**కమ్మ సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి - గంగవరపు రామకృష్ణప్రసాద్.**
**ఖానాపురం, అక్టోబర్ 5 (వుదయం ప్రతినిధి):**

మండల కేంద్రానికి చెందిన కాకతీయ కమ్మ సంఘం మండల అధ్యక్షుడు కొరిటాల వెంకటేశ్వరరావు అనారోగ్యంతో ఇటీవలె మృతి చెందగా మృతిని చిత్రపటానికి రాష్ట్ర కమ్మ సంఘాల సమాఖ్య కమిటీ కార్యదర్శి గంగవరపు రామకృష్ణప్రసాద్
పూలమాలవేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం కమిటీ ఈసీ మెంబర్ వద్దే చిరంజీవి, జిల్లా కమ్మ సంఘం మాజీ అధ్యక్షుడు మందడపు కోటేశ్వర రావు, కమ్మ సంఘం జిల్లా సెక్రటరీ వెంకట కృష్ణ, కొల్లి అనిల్, నర్సంపేట కమ్మ సంఘం ఉపాధ్యక్షులు బండారుపల్లి చెంచారావు, చెరుకూరి ప్రసాద్, కోశాధికారి పాలడుగు వెంకటేశ్వరరావు, కాకతీయ కమ్మ సంఘం మండల మాజీ అధ్యక్షులు దేవినేని వెంకటప్రసాద్, కొమ్మినేని మోహన్ రావు, మండవ ప్రసాదరావు, దేవినేని వేణుకృష్ణ, కాకతీయ కమ్మ సంఘం మండల ఉపాధ్యక్షుడు వల్లభనేని కిరణ్, ప్రధాన కార్యదర్శి పరిటాల రామారావు, సహాయ కార్యదర్శి గోగినేని శ్రీను, కోశాధికారి వేములపల్లి రామ్మోహన్ రావు, కమ్మ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి



**చిట్యాల: అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి):**

కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ జన సమితి మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ పుల్ల ప్రతాప్ అన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ మాట్లాడుతూ భారత దేశంలో సర్ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ గ్రామాల్లో ఇంటింటికి బూత్ లెవెల్ అధికారులతో సర్వే చేసినప్పటికీ వివిధ అనధికారిక కారణాలతో మోడీ, అమిత్ షా సూచనల మేరకు బీజేపీ కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఓట్లను తొలగించే కుట్ర చేస్తున్నారు అని ఆరోపించారు ప్రతి నియోజకవర్గంలో 30 వేల నుండి 50 వేల ఓట్లు తెలంగాణ రాష్ట్రం మొత్తం 50 లక్షలు ఓట్లను తొలగించే కుట్ర చేస్తున్నారు ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత కలిగిన కేంద్రం ఎన్నికల ప్రధాన కమిషనర్ దీనికి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ పింగిలి జ్యోతి మాజీ జడ్పీటీసీ ఓరం సమ్మయ్య సర్పంచ్ లు గుంటుపల్లి నాగమల్లేశ్వర్ రావు కొడారి అశోక్ బండి భగవాన్ పర్లపెల్లి రవి కొడారి ఓదెలు టౌన్ అధ్యక్షులు గంగాధర రవీందర్ వేముల రాజు సీనియర్ నాయకులు చిలుకల రాయకోమురు బుర్ర శ్రీనివాస్ గౌడ్ నర్రా శివరామ కృష్ణ గుర్రపు తిరుపతి కట్కూరి నరేందర్ సిరిపురం కుమార స్వామి నందా రాజు నాయక్ అరెపెల్లి నర్సింహా రాములు కాల్వ లక్ష్మారెడ్డి శనిగరపు మొగిలి కొర్రి సాంబశివుడు చిలుకల సదానందం సరిగొమ్ముల సదయ్య పింగళి సతీష్‌రెడ్డి బుర్ర మల్లేష్ ఏకు కిషన్ తదితరులు పాల్గొన్నారు..

## పేర్కవేడు సబ్‌స్టేషన్‌లో అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

**సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ పనులు**
**7న ఉదయం 11 నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం**
**రాయపర్తి, అక్టోబర్ 5 (వుదయం ప్రతినిధి):**

పేర్కవేడు 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో అదనంగా 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ (PTR) ఏర్పాటు పనులు చేపట్టనున్నట్లు విద్యుత్ శాఖ ఎఈ కుంట శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనుల కారణంగా పేర్కవేడు, ఏకే తండా, సూర్య తండా గ్రామాల విద్యుత్ వినియోగదారులకు అక్టోబర్ 7న ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.వినియోగదారులకు ఇబ్బందులు తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా వ్యవసాయ 3ఫేజ్ విద్యుత్ సరఫరాను అక్టోబర్ 6 అర్ధరాత్రి 12 గంటల నుంచి అక్టోబర్ 7 ఉదయం 11 గంటల వరకు పొడిగించి అందించనున్నట్లు తెలిపారు.సబ్ స్టేషన్ సామర్థ్యాన్ని పెంచే అత్యవసర పనుల నేపథ్యంలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు పరిస్థితిని అర్థం చేసుకుని సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు.

## వివో ఏ మాధవి పై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి



**మహిళా వివోఏను దూషించిన మాజీ సర్పంచ్ భర్తను వెంటనే అరెస్ట్ చేయాలి.**
**ఏపీఎం వినతి పత్రం అందజేసిన పర్వతగిరి వివోఏలు.**
**పర్వతగిరి అక్టోబర్ 05 ( వుదయం ప్రతినిధి ):**

నల్గొండ జిల్లా చింతపల్లి మండలం పీకే మల్లెపెల్లి లో వివో ఏ గా విధులు నిర్వహిస్తున్న దళిత మహిళ మాధవిని ఇటీవల గ్రామ సభలో అసభ్యకరంగా దూషిస్తూ భౌతిక దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పర్వతగిరి మదర్ తెరిస్సా మండల సమైక్య వివో ఎలా యూనియన్ సోమవారం కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం సెర్ప్ ఏపీఎం రాజీరుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. గ్రామ సభలో ఓ మహిళా వివోఏ అని చూడకుండా అసభ్య పదజాలాలకు ఉపయోగించి భౌతిక దాడులకు దిగడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని వివోఏ యూనియన్ మండల బాధ్యులు యాకస్వామి లావణ్య కవిత విజేందర్ జోష్నలు వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం దళిత మహిళ మాధవి పై జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి దుస్సంఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం నిందితులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో సీసీలు దేవేంద్ర సుధాకర్ శ్యాసన్ కొమురయ్య రాధిక అరుణ వివో ఏలు రజిత జ్యోతి శైలజ స్వప్న రమేష్ రాణి రాజు సీఈఓ శ్రీనివాస్ సూర్యోదయ ఎపిసి ప్రతినిధులు ప్రతినిధులు పాల్గొన్నారు.

## మీ ప్రమాణం యాప్ ద్వారానే హాజరు నమోదు చేయాలి




**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**
**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 05(వుదయం ప్రతినిధి):**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది ఇకపై మీ ప్రమాణం యాప్ ద్వారానే హాజరు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశపు హాలులో మీ ప్రమాణం హాజరు యాప్ వినియోగంపై జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ విధానాన్ని వచ్చే వారం నుండి తప్పనిసరిగా అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, సమయపాలన, జవాబుదారీతనం పెంచే లక్ష్యంతో ఈ హాజరు విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు పనిచేస్తున్న ప్రతి అధికారి, ఉద్యోగి యాప్‌లో హాజరు నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. యాప్ వినియోగం, హాజరు నమోదు ప్రక్రియపై ఈడీఎం శ్రీకాంత్ అధికారులకు అవగాహన కల్పించారని, సాంకేతిక సమస్యలు, సందేహాలు ఉంటే ఈడీఎంను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వం ద్వారా వేతనాలు పొందుతున్న ప్రతి ఒక్క ఉద్యోగి తప్పని సరిగా యాప్ వినియోగించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ డీఆర్వో వసంతకుమారి, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్‌రెడ్డి, ఈడీఎం శ్రీకాంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఆవేదనపై మాట్లాడే నైతిక హక్కు విపక్షాలకు లేదు





**జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 05(వుదయం జిల్లా ప్రతినిధి):**

రైతుల ఆవేదనపై మాట్లాడే నైతిక హక్కు విపక్షాలకు లేదు అని కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బందెల సత్యమ్మ, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కుంభం పద్మ రెడ్డి, సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన సుమారు 500 మందికి పైగా రైతులకు గత 10 ఏళ్లలో మీ ప్రభుత్వం ఒక్క రూపాయి నష్టపరిహారం కూడా చెల్లించలేదు అని ఆరోపించారు. పరిహారం కోసం బాధితులు ఎన్నోసార్లు జిల్లా కలెక్టర్లను కలిసి మెమోరాండంలు ఇచ్చి, ధర్నాలు చేసినా గత ప్రభుత్వంలో నాయకులు స్పందించలేదు అని అంతేకాకుండా అన్నారం నాగాపల్లి, చంద్రుపల్లి గ్రామాలలోని ప్రాంతాల్లో ప్రాజెక్ట్ గేట్లు వేయడం వల్ల పంటలన్నీ మునిగిపోతే, మీ నాయకుడు స్వయంగా వచ్చి పరిశీలించి వెంటనే పరిహారం ఇప్పిస్తాం అని హామీ ఇచ్చి కూడా ఒక్క రూపాయి పరిహారం ఇవ్వకుండా రైతులను మోసం చేశారు అని ఆరోపించారు ప్రెస్ మీట్లు పెట్టి తప్పుడు ప్రకటనలు ఇచ్చే ముందు, మీ ప్రభుత్వ హయాంలో రైతులకు చేసిన అన్యాయల పై ఆత్మవిమర్శ చేసుకోవాలి హితవుపలికారు.

ప్రజా తిరస్కారానికి గురైనా ఇంకా జ్ఞానోదయం కాకపోవడం విచారకరం అని బాధితులైన ప్రతి రైతునూ మా ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది, వారికి రావలసిన నష్టపరిహారాన్ని అందిస్తుందని అలాగే, గోదావరి పుష్కరాలను అత్యంత ఘనంగా నిర్వహించడంతో పాటు కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, కాళేశ్వరాన్ని ఒక సుందరమైన దివ్య క్షేత్రంగా తీర్చిదిద్దడమే మంత్రి శ్రీధర్ బాబు లక్ష్యం అని మాకు స్పష్టమైన ప్రణాళికలు ఉన్నాయి, దాని ప్రకారమే మేము ముందుకు వెళ్తాం గానీ మీ అనవసర విమర్శలు, ప్రచారాలు కట్టిపెట్టాలని హెచ్చరిస్తున్నాం అని పేర్కొన్నారు.

## 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో ఏఆర్ మహిళా కానిస్టేబుళ్ల సత్తా



**జయశంకర్ భూపాలపల్లి: అక్టోబర్05 (వుదయం జిల్లా ప్రతినిధి):**

తెలంగాణ పోలీస్ అకాడమీ, హైదరాబాద్‌లో సెప్టెంబర్ 27 నుంచి 30 వరకు నిర్వహించిన 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో భూపాలపల్లి జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ మహిళా కానిస్టేబుళ్లు అఖిల, చరిష్మా, ప్రతిభ కనబరిచారు. టేబుల్ టెన్నిస్ డబుల్స్ విభాగంలో రెండు రజత పతకాలు సాధించి భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖకు గుర్తింపు తీసుకొచ్చారు.ఈ సందర్భంగా పతకాలు సాధించిన ఏఆర్ మహిళా కానిస్టేబుళ్లు సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,నుమర్యాదపూర్వకంగా కలిశారు. వారు సాధించిన పతకాలను పరిశీలించిన ఎస్పీ, క్రీడాకారులను అభినందించి వారి ప్రతిభను ప్రశంసించారు. పోలీసు విధులను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచి జిల్లా పోలీస్ శాఖకు పేరు తీసుకురావడం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు. విధి నిర్వహణతో పాటు శారీరక దారుఢ్యం, క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సిబ్బందికి సూచించారు.భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధించాలని క్రీడాకారులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, ఆర్ఐ కాశీరాం పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఆర్‌డీఎఫ్ స్కూల్ విద్యార్థి ఎంపిక



**పర్వతగిరి , అక్టోబర్ 5 ( వుదయం ప్రతినిధి ):**

పర్వతగిరి మండలం ఆర్‌డీఎఫ్ కల్లెడ హై స్కూల్ విద్యార్థి పి. చరణ్ తేజ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు. జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ట్రయాథ్లాన్‌లో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ నెల 11వ తేదీన మంచిర్యాలలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పి. చరణ్ తేజ పాల్గొననున్నాడు.విద్యార్థి ప్రతిభను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. శ్రీనివాస్, ఇన్‌చార్జిలు జి. రమేష్, ఏ. సంతోష్ పాఠశాల ఏవో ఎస్. రాజు, పీఈటీలు టి. వేణు వి. రవితేజ, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఈసీ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి



**రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ డిమాండ్.**
**భూపాలపల్లి అక్టోబర్ 5 వుదయం ప్రతినిధి.**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్ర ఎన్నికల సంఘం అధికారి జ్ఞానేష్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రేగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్నం రవి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అండతో ఎన్నికల జాబితాలో అక్రమంగా ఓట్ల తొలగింపు జరుగుతుందనే ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించడం సరికాదని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం అధికారి జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే విధుల నుంచి తొలగించాలని రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. మెగా జాబ్ మేళా ను సద్విని చేసుకోండి. అక్టోబర్ 9న భూపాలపల్లిలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని పున్నం రవి కోరారు. ఈ జాబ్ మేళా ద్వారా లభించే ఉద్యోగ అవకాశాలను యువత వినియోగించుకుని తమ భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ చైర్మన్ గుటోజు కృష్ణయ్య రేగొండ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏనుగు రవీందర్ రెడ్డి, మైస బిక్షపతి, మేకల బిక్షపతి, మేకల రవికుమార్, పట్టేం శంకర్, ఎడ్ల మల్లారెడ్డి, ఆర్.జి. తండా సర్పంచ్ వీర్ నాయక్, కటం గురు మనోహర్ రెడ్డి, ఖ్యాతం సదయ్య, నాసం సామి రాంబాబు, పోచంపల్లి ఉపసర్పంచ్ రవి, నిమ్మల విజేందర్, రొంటాల వెంకటస్వామి, కోలెపాక ప్రసంగి, పున్నం సాయి పాల్గొన్నారు.

## రుచుల విందుకు 'తస్లీమ్' హోటల్ ప్రారంభోత్సవం..



**రాయపర్తి, అక్టోబర్ 5 (వుదయం ప్రతినిధి):**

రాయపర్తి మండల కేంద్రంలో పేర్కవేడు వెళ్లే ప్రధాన రహదారి పక్కన షకీల్-సమినా సుల్తానా దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన 'తస్లీమ్ హోటల్' స్థానిక సర్పంచ్ గారే సహేంద్ర-బిక్షపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి హోటల్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకులకు వారు శుభాకాంక్షలు తెలిపారు.వినియోగదారులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఆహార పదార్థాల తయారీలో పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని గ్రామ కార్యదర్శి గుగులోత్ యాకుబ్ సూచించారు . ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ అఫ్రోజ్, వర్ధన్నపేట ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఎండీ నయీమ్, మాజీ సర్పంచ్ ఎండీ ఉస్మాన్, స్థానికులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నైపుణ్యాలను గుర్తించి తగిన శిక్షణ ఇవ్వాలి

**ఎంఈఓ ఏ. శ్రీనివాస్**
**హసన్‌పర్తి అక్టోబర్05 (వుదయం ప్రతినిధి):**

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించి, వాటికి అనుగుణంగా తగిన శిక్షణ అందించాలని హసన్‌పర్తి మండల విద్యావనరుల అభివృద్ధి అధికారి ఏ. శ్రీనివాస్ ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం జిల్లా విద్యా శాఖ,
సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండలంలోని స్కిల్ స్టార్ ఇంటర్నేషనల్ స్కూల్ లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న కౌశల్ బోధ్ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈఓ ఏ. శ్రీనివాస్ ప్రారంభించారు. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన వృత్తి విద్యా బోధకులు, ఎంపిక చేసిన సుమారు 120 మంది ఉపాధ్యాయులకు ఈ శిక్షణ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిలో ఉన్న సహజ సామర్థ్యాలు, ఆసక్తులు, నైపుణ్యాలను ఉపాధ్యాయులు గమనించి వారిని ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులకు అకాడమిక్ విద్యతో పాటు వృత్తి విద్యా నైపుణ్యాలను అందించడం ద్వారా భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను సులభంగా అందిపుచ్చుకునేలా చేయవచ్చన్నారు.. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపిక చేసిన జిల్లా రిసోర్స్ ఉపాధ్యాయులు, వృత్తి విద్యా బోధకులు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సూర్యాపేట మీదుగానే బుల్లెట్ రైలు అలైన్‌మెంట్ ఉండాలి

- మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు డిమాండ్
- 53వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు
- బీజేపీ నేతల సంఘీభావం




**సూర్యాపేట, అక్టోబర్ 05 , వుదయం ప్రతినిధి**

శంషాబాద్ నుండి చెన్నై బుల్లెట్ రైలు అలైన్‌మెంట్‌ను సూర్యాపేట స్టేషన్ మీదుగానే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు విజయవంతంగా 53వ రోజుకు చేరాయి. అఖిల పక్ష మద్దతుతో జరుగుతున్న ఈ దీక్షల్లో భాగంగా సోమవారం భారతీయ జనతా పార్టీ సూర్యాపేట పట్టణ నాయకులు దీక్షా శిబిరంలో కూర్చున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు శ్రీ సంకినేని వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం మొదట ప్రతిపాదించిన రెండు అలైన్‌మెంట్లు సూర్యాపేట స్టేషన్ మీదుగానే ఉన్నాయని, అయితే రాష్ట్ర ప్రభుత్వం తన స్వార్థ ప్రయోజనాల కోసం ఈ ప్రతిపాదనలను మార్చిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు తమ రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం, స్వలాభం కోసమే రూట్‌ను మార్చారని ధ్వజమెత్తారు. సూర్యాపేటకు ఎప్పటి నుంచో రైలు మార్గం లేదనే విషయాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఇక్కడి నుండి బుల్లెట్ రైలు మార్గాన్ని ఇవ్వాలని చూస్తే, రాష్ట్ర ప్రభుత్వం అడ్డుపడటం దుర్మార్గమన్నారు.

జిల్లాకు చెందిన మంత్రులు, ప్రజాప్రతినిధులు ఈ తీవ్రమైన విషయంపై వెంటనే స్పందించాలని, లేకపోతే వారు భవిష్యత్తులో చరిత్రహీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని, లేనిపక్షంలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరియు భవిష్యత్తు రాజకీయాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి, ఇక్కడి పాలకులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. సూర్యాపేట ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి తాము త్వరలోనే కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్‌ను కలిసి ఈ అలైన్‌మెంట్ మార్పుపై ఫిర్యాదు చేయబోతున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన జిల్లా కన్వీనర్ సలిగంటి వీరేందర్, పట్టణ అధ్యక్షులు బూర మల్సూర్ గౌడ్, మండల అధ్యక్షులు తాళ్లపల్లి మధు, మాధవరపు అనిల్, జిల్లా నాయకులు పోలగాని ధనుంజయ్ గౌడ్, అయితగాని జానయ్య గౌడ్, పేర్వాల లక్ష్మణరావు, గట్ల ఉమేష్, గోగుల రమేష్, ఆకారపు పరిపూర్ణ చారి, గిలకత్తుల కరుణాకర్, ఎల్గూరి రామ్మూర్తి, జోగం శ్రీనివాస్, కారింగుల ఉపేందర్, శివరాత్రి రవి, సిరిపంగి ప్రసాద్, బండపల్లి శ్రీనివాస్, చేన్నబోయిన రాజేష్, బిట్టు నాగరాజు, అప్పాజీ, ఆరూరి శివ, బొల్లం సాంబశివరావు, వలపట్ల మహేష్, ధరావత్ లక్ష్మణ్, మల్యాల రామారావు, కుంచం సురేష్, అయితగాని జనార్ధన్, కంచి లింగరాజు, బత్తుల బాబు, షేక్ సలీం పాషా, రాపోలు ఉపేందర్, శివ, జోగం సాయి, పెండ్ర కృష్ణ, ఏక స్వామి, తండ అంజయ్య, విజయ భాస్కర్, మహిళా నాయకురాలు గుండు కల్పన, వీరవెల్లి ఉమా, శోభ మరియు అఖిలపక్ష నాయకులు, బుల్లెట్ ట్రైన్ సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

## మృతి చెందిన వారి పేర్ల తో స్మార్ట్ రేషన్ కార్డులు

- పట్టించుకోని సివిల్ సప్లై అధికారులు
- కోట్ల రూపాయల ప్రజాధనం వృధా

**అనంతగిరి, అక్టోబర్ 05 వుదయం**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో అనంతగిరి మండలంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. మండలంలోని పలు రేషన్ దుకాణాల పరిధిలో సంవత్సరాల క్రితమే మరణించిన వ్యక్తుల పేర్లు సైతం రేషన్ కార్డుల్లో తొలగించకపోవడంతో, వారి పేర్లతో కూడా స్మార్ట్ రేషన్ కార్డులు ముద్రించబడి పంపిణీ కావడం విమర్శలకు దారితీస్తోంది. మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో రేషన్ కార్డు వివరాలను సక్రమంగా పరిశీలించకపోవడం వల్ల ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. మరణించిన వారి వివరాలను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు నవీకరించి, అనర్హుల పేర్లను తొలగించాల్సి ఉన్నప్పటికీ, ఆ దిశగా తగిన చర్యలు తీసుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిధులు, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత ఉండాలంటే రేషన్ కార్డు జాబితాను సమగ్రంగా పరిశీలించి, మరణించిన వారి పేర్లను తొలగించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పౌర సరఫరాల శాఖ అధికారులు స్పందించి, అనంతగిరి మండలంలోని అన్ని రేషన్ దుకాణాల పరిధిలో రేషన్ కార్డు వివరాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, తప్పిదాలను సరిదిద్దాలని కోరుతున్నారు.

## అంబేద్కర్ అభయ హస్తం పథకం అమలు చేయాలని కలెక్టర్‌కి వినతిపత్రం అందజేత

**యాదాద్రి భువనగిరి జిల్లా, 05-10-2026**



అంబేద్కర్ అభయస్థం పథకం అమలు చేయాలని కలెక్టర్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది MRPS జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశానుసారం అంబేద్కర్ అభయాసం అమలు చేయాలని కోరుతూ అలాగే చేవెళ్ల డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరేళ్ల రమేష్ మాదిగ జిల్లా అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్ మాదిగ గార్ల ఆధ్వర్యంలో అడ్డగుడురు నుండి మొదలైన బైకు ర్యాలీ మోత్కూర్ ఆత్మకూరు మీదుగా బోనగిరి కలెక్టరేట్ చేరుకొని కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ మాదిగ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను మేము అధికారంలోకి వస్తే దళిత బంధు 10 లక్షలు కాకుండా అంబేద్కర్ అభయ హస్తం పేరుతో 12 లక్షల రూపాయల ఆర్థిక సాయం ప్రతి దళిత కుటుంబానికి అందిస్తామని ఆమి ఇవ్వడం జరిగింది అలాగే చేవెళ్ల డిక్లరేషన్లో ఎస్సీ అసైన్మెంట్ ల్యాండ్లను పట్టా భూములుగా మార్చి అమ్ముట కొనుటకు వెసులుబాటు కల్పిస్తామని అన్నారు పారిశుద్ధ కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 20000 తగ్గకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు అర్హులైన మాదిగలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బైరపాక నాగరాజు మాదిగ రాష్ట్ర కార్యదర్శి సంగీ స్వామి మాదిగ రాష్ట్ర కార్యదర్శి బాలముల కిరణ్ మాదిగ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం మహేందర్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు బైరపాక సురేష్ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల యాదగిరి మాదిగ జిల్లా కార్యదర్శి ఇటుకల ఆంజనేయులు యువసేన రాష్ట్ర కార్యదర్శి కొంపెల్లి వెంకట్ మాదిగ కార్యదర్శి జిల్లా కార్యదర్శి కల్వకుంట్ల రమేష్ మాదిగ భువనగిరి మండల అధ్యక్షులు ఇటుకల బాలరాజు మాదిగ ఆలేరు మండల అధ్యక్షులు కృష్ణ మాదిగ మోటకొండూర్ మోటకొండూర్ మండల అధ్యక్షుడు బొట్ల పరమేష్ మాదిగ ఆత్మకూరు మండల అధ్యక్షుడు కూరల మచ్చగిరి మాదిగ అడ్డగూడూరు మండల అధ్యక్షుడు గుండాల మంద మహేష్ మండల అధ్యక్షుడు నత్తి కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర గౌరవ సభ్యులు గంధ మల్ల చంద్రయ్య ముద్దపక రత్నాకర్ పల్లె మైసయ్య దత్తరపు నరేష్ చింతల సురేష్ ముద్దపాక వేణు సంఘీ అనిల్ భైరపాక యాదగిరి బొట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేసప్పగూడెంలో పోషకాహార వారోత్సవాలు

**అశ్వారావుపేట అక్టోబర్ 5 (వుదయం ప్రతినిధి)**



భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట ప్రాజెక్టు పరిధిలోని జమ్మిగూడెం సెక్టార్ లో గల కేశప్ప గూడెం గ్రామంలో సోమవారం పోషకాహార వారోత్సవాలు . కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లలకు పోషకాహార వారోత్సవాల యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించడం జరిగింది। పోషకా విలువలు కలిగిన ఆహారం తినడం వలన అరోగ్యంగా ఉంటారు,గర్భిణీ స్త్రీలు, మరియు బావింతలు. అంగన్ వాడీ కేంద్రములో గల భోజనన్ని తిప్పినిరి గా తినాలి అని వివరించడం జరిగింది: తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారం తినది. ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మను ఇవ్వలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయితీ సెక్రటరీ సతీష కుమార్ స్కూలు H.M. రాము అంగనేవాడి టీచర్,టి. లక్ష్మి కుమారి . నర్సమ్మ, వెంకాయిమ్మ సుధా పాల్గొన్నారు ఈ కార్యక్రమామం లో భాగంగా శ్రీమంతాలు నిర్వహించటం జరిగింది.

# ప్రజావాణి వినతులకు సత్వర పరిష్కారం చూపాలి

- నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించాలి : కలెక్టర్ అంకిత్
- నిర్లక్ష్యం, జాప్యానికి తావివ్వొద్దని అధికారులకు ఆదేశం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి)**

ప్రజల నుంచి స్వీకరించే ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు.

సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డీఆర్ఓ పద్మావతితో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. భూ సమస్యలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాలు, ఉపాధి, పింఛన్లు, గృహాలు, మౌలిక వసతులు, సామాజిక భద్రత తదితర సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమం ముఖ్యమైన వేదికగా నిలుస్తోందన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలను ఎలాంటి ఆలస్యం లేకుండా పరిష్కరించాలని, క్లిష్టమైన సమస్యలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంతో పాటు మండల స్థాయిలోని ఎంపీడీవో కార్యాలయాల్లో కూడా ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమకు సమీపంలోని ఎంపీడీవో కార్యాలయంలో వినతులు సమర్పించి స్థానిక స్థాయిలోనే సమస్యలకు పరిష్కారం పొందాలని సూచించారు. దరఖాస్తులతో పాటు సంబంధిత ఆధార పత్రాలను సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు.

**పట్టా మంజూరు చేయాలని వినతి**

గుండాల మండలం కాంచనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జగ్గుతండాకు చెందిన బానోత్ చాందిని తన భూమికి పట్టా మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. సర్వే నంబర్ 31, ఖాతా నంబర్ 33లో ఉన్న భూమిని గతంలో సర్వేయర్ ద్వారా సర్వే చేయించి, చుట్టుపక్కల రైతుల సంతకాలు తీసుకున్నప్పటికీ ఇప్పటివరకు పట్టా మంజూరు కాలేదని తెలిపారు. దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల కోసం తహసీల్దార్‌కు పంపించారు.

**స్థానికతపై విచారణ జరపాలని వినతి**

లక్ష్మీదేవిపల్లి మండలం పాత కారుకొండ గదిగుట్ట గ్రామపంచాయతీకి చెందిన బట్టు సుభద్ర తనకు సంబంధిత తహసీల్దార్ స్థానికత ధ్రువీకరణ పత్రం మంజూరు చేశారని తెలిపారు. ఇటీవల అంగన్‌వాడీ ఆయా పోస్టుకు దరఖాస్తు చేసుకోగా, విచారణ సమయంలో తాను స్థానికంగా నివసించడం లేదని, హైదరాబాద్‌లో ఉంటున్నట్లు కొందరు అధికారులకు సమాచారం ఇచ్చారని పేర్కొన్నారు. ఈ విషయంపై విచారణ జరిపించి న్యాయం చేయాలని కోరగా, తగు చర్యల కోసం గుండాల తహసీల్దార్‌కు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

**దుకాణం ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని**

దుమ్ముగూడెం మండలానికి చెందిన బానోత్ భవిత గత ఆరు సంవత్సరాలుగా పర్ణశాలలోని నారచీరల ప్రాంతంలో శీతల పానీయాలు, బజ్జి, పకోడీల దుకాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత నెలలో గోదావరి వరదల సమయంలో దుకాణం నీట మునగడంతో తొలగించామని, తిరిగి అదే ప్రాంతంలో దుకాణం ఏర్పాటు చేసుకునేందుకు వెళ్లగా మరొకరు అక్కడ దుకాణం ఏర్పాటు చేసుకున్నారని వివరించారు. ఈ సమస్యను తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని తెలిపారు. తనకు తిరిగి దుకాణం ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించి న్యాయం చేయాలని కోరగా, తగు చర్యల కోసం దుమ్ముగూడెం తహసీల్దార్‌కు దరఖాస్తును పంపించారు.



**తెలంగాణ పట్టాదారు పాస్‌బుక్ ఇవ్వాలని కోరిన మహిళ**

దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీకి చెందిన కుంజా సావిత్రి తనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన పట్టాదారు పాస్‌బుక్‌లో సర్వే నంబర్ 394/10/ఏ/లో 4.2500 ఎకరాల భూమి ఉన్నట్లు తెలిపారు. సదరు భూమికి తెలంగాణ పట్టాదారు పాస్‌బుక్ జారీ చేయడంతో పాటు భూమి హద్దులను సర్వే చేయాలని కోరారు. దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల కోసం దుమ్ముగూడెం తహసీల్దార్‌కు పంపించారు.

**సైనిక్ స్కూల్ విద్యార్థికి ఆర్థిక సాయం కోరిన తల్లి**

లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ పంచాయతీకి చెందిన వాంకుడోత్ సునీత తన కుమారుడు చరిత్ మానస్ తమిళనాడు రాష్ట్రంలోని అమరావతినగర్‌లో ఉన్న ఆల్ ఇండియా సైనిక్ స్కూల్‌లో చదువుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో సైనిక్ స్కూల్ అందుబాటులో లేకపోవడంతో జాతీయ పరీక్షలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఎస్టీ కేటగిరీలో మొదటి ర్యాంక్ సాధించి తమిళనాడులోని సైనిక్ స్కూల్‌లో సీటు పొందినట్లు వివరించారు. ప్రతి ఏడాది సుమారు రూ.2 లక్షల మేర ఫీజు చెల్లించాల్సి రావడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. తన భర్త 2020లో ప్రమాదవశాత్తు మృతి చెందారని, కుమారుడి చదువుకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## భవిత సెంటర్.అగ్రిమార్ట్ ను ప్రారంభించిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**చిలుకూరు అక్టోబర్ 05:(వుదయం)**

మండల కేంద్రంలోని ఎం ఆర్ సి ప్రాంగణంలో సమగ్ర శిక్ష నిధులు రూ.9 లక్షలతో నిర్మించిన భవిత సెంటర్‌ను, మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అగ్రిమార్ట్ ను కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భవిత సెంటర్‌లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అవసరమైన విద్య, శిక్షణ, సహాయక సేవలు అందించడంలో భవిత సెంటర్లు కీలకంగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా సేవలు అందిస్తూ, వారి సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా అగ్రి మార్ట్ లో రైతులకు అందుబాటులో ఉంచిన వ్యవసాయ సంబంధిత ఉత్పత్తులు సేవలను ఎమ్మెల్యే పరిశీలించారు, రైతులకు అవసరమైన వ్యవసాయ ఉత్పత్తులు ఒకేచోట సులభంగా అందుబాటులోకి తీసుకురావడంలో అగ్రిమార్ట్ ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో, సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పాలకవర్గం సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురంలో రూ.2.80 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

**నాలుగు గ్రామాల్లో లో-వోల్టేజ్ సమస్యకు పరిష్కారం**

**చిలుకూరు అక్టోబర్ 05:(వుదయం)**



మండల పరిధిలోని కొండాపురంలో విద్యుత్ సరఫరా, పంపిణీ నిధులు రూ.2.80 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నూతన సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడంతో కొండాపురం, మాధవగూడెం, రామచంద్రనగర్, ఆర్లగూడెం గ్రామాల్లో నెలకొన్న లో–వోల్టేజ్ సమస్యకు పరిష్కారం లభించనుందని తెలిపారు. ఆయా గ్రామాలకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ఈ సబ్‌స్టేషన్ దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సబ్‌స్టేషన్ ద్వారా 1,275 గృహ విద్యుత్ కనెక్షన్లు, 982 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు కలిపి మొత్తం 2,257 కనెక్షన్లకు ప్రయోజనం చేకూరనుందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి స్థిరమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి రావడం రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రమణేశ్వరంలో వైభవంగా 'సనాతన ధర్మ సహస్ర సూత్రాలు' గ్రంథావిష్కరణ



**యాదాద్రి భువనగిరి జిల్లా 05అక్టోబర్ 2026**

సకల ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా నిలిచేదే నిజమైన సనాతన ధర్మమని సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి స్పష్టం చేశారు. ఆధ్యాత్మిక దివ్యక్షేత్రమైన రమణేశ్వరంలో సోమవారం 'సనాతన ధర్మ సహస్ర సూత్రాలు' గ్రంథావిష్కరణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. భారత దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పీఠాధిపతులు, మఠాధిపతులు, మహామండలేశ్వరులు, ఆశ్రమాధిపతులు విచ్చేశారు . శాసనమండలి సభ్యులు అద్దంకి దయాకర్ , హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ చంద్ర కుమార్, ఆధ్యాత్మికవేత్త చెన్నప్ప అతిథులుగా విచ్చేశారు. సందర్భంగా సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి మాట్లాడుతూ.. వేద వేదాంగాలు, ఉపనిషత్తుల పరమార్థమే సనాతన ధర్మమని వివరించారు. మానవాళికి ఈ ధర్మాన్ని సులభంగా అందించేందుకే ఈ గ్రంథాన్ని సంస్కృతంలో రచించానని, సామాన్యులకు సైతం అర్థమయ్యేలా తెలుగు తాత్పర్యంతో పాటు వివరమైన వివరణ కూడా జోడించినట్లు పేర్కొన్నారు. ఈ సభలో భక్తుల ప్రయోజనార్థం గ్రంథంలోని ముఖ్యమైన 9 దివ్య సూత్రాలను మహర్షి స్వయంగా విడమరిచి బోధించారు. సనాతన ధర్మంపై సరైన అవగాహన పెంచుకోవడానికి ఈ గ్రంథం ఒక విశిష్ట మార్గదర్శకమని, ప్రతి హిందువూ అధ్యయనం చేయదగిన దివ్య గ్రంథమని సభకు విచ్చేసిన జగద్గురువులు కొనియాడారు. సనాతన ధర్మం అనాది అయినదని, దానికి ఆరంభం లేదని వివరించిన వారు.. ఆధ్యాత్మిక ప్రముఖులకు పూర్ణకుంభంతో సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా బంగారు శివలింగానికి విశేష అభిషేకం నిర్వహించిన అనంతరం అతిథులు జ్యోతిర్మండల ఆలయంలోని నక్షత్ర, నవగ్రహ, రాశ్యాత్మక దేవతలను దర్శించుకున్నారు. ఆ తర్వాత వేదికపై జగద్గురువులు, పీఠాధిపతుల సమక్షంలో సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి సంస్కృతంలో రచించిన 'సనాతన ధర్మ సహస్ర సూత్రాలు' గ్రంథాన్ని దివ్యంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిద్ధగురువులు ఆధ్యాత్మిక ప్రముఖులను పేరు పేరునా సత్కరించగా, వచించిన 1008 సంస్కృత సూత్రాల రచనను అతిథులు ఆశీర్వదించారు. రచయిత సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షికి అతిథులు, పీఠాధిపతులు ప్రత్యేక అభినందనలు మరియు దివ్య ఆశీస్సులు అందజేశారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తజన సందోహానికి మహోత్సవంలో ఘనంగా అన్నదానం నిర్వహించారు.

# రాజకీయాలను దిగజారుస్తున్న బజారు భాష

- సమస్యల మళ్లింపుకే ఆస్తుల ఆరోపణలు
- ప్రజల పాత్ర లేని దిశగా ప్రజాస్వామ్యం
- ఐక్య కార్యాచరణ తర్వాతే ఐక్యత
- అధికారం ఉన్నప్పుడు భూములు పంచేందుకు జంకేందుకు...?
- ఐజెయు మీట్ ద ప్రెస్లోలో సిపిఎం నేత తమ్మినేని




**ఖమ్మం వుదయం బ్యూరో అక్టోబర్ 5**

రాష్ట్రంలో అధికార, విపక్ష నేతలు వాడుతున్న బజారు భాష రాష్ట్ర రాజకీయాలను దిగజారుస్తుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపి తమ్మినేని వీరభద్రం తెలిపారు. గౌరవనీయ భాష ప్రయోగించకుండా నీచ పదజాలం రాజకీయాల్లో సరైంది కాదని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించుకే భూ కబ్జాలు, ఆక్రమణల వ్యవహారాన్ని తెరపైకి తెస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. సోమవారం టియుడబ్ల్యూజె (ఐజేయు) ఆధ్వర్యంలో తమ్మినేనితో మీట్ ద ప్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ సమన్వయ కర్తగా వ్యవహరించగా టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని మాట్లాడుతూ నేతల భాష ఆక్షేపణీయమని ఈ భాష సరైంది కాదన్నారు. విమర్శించడానికి ఈ పద్ధతి తగదని ఆయన కాంగ్రెస్, బిఆర్ఎస్లకు సూచించారు. రాష్ట్రంలో రెండు పార్టీల మధ్య భూ ఆక్రమణలు, అక్రమ సంపాదనలకు సంబంధించి పరస్పర విమర్శల పర్వం సాగుతుందని కేవలం ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికే పథకం ప్రకారం రెండు పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. పాపాలు చేయడంలో రెండు పార్టీలు సమానమేనని రేవంత్రెడ్డి కుటుంబ సభ్యుల భూ వ్యవహారాలకు సంబంధించి బిఆర్ఎస్ కేవలం ఆరోపణలకే పరిమితం అవుతుండగా అధికారం చేతిలో ఉన్న కాంగ్రెస్ కూడా కేవలం ఆరోపణలు మాత్రమే చేస్తుందని ఈ వ్యవహారం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. కాంగ్రెస్ భూ ఆక్రమణలపై బిఆర్ఎస్ కార్యాచరణ చేపట్టదని బిఆర్ఎస్ భూ ఆక్రమణలపై అధికార పార్టీ చర్యలకు పూనుకోదని ఈ విషయం ప్రజలకు కూడా తెలుసునన్నారు. అధికారం చేతిలో ఉన్నప్పుడు భూములు పంచేందుకు జంకేందుకని తమ్మినేని ప్రశ్నించారు. హామీలు అమలు పరచలేని కాంగ్రెస్ వల్ల కార్యాచరణ లేని బిఆర్ఎస్ వల్ల ఈ రాష్ట్ర ప్రజలకు ఒరిగింది ఏమి లేదన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకునే భారతదేశంలో ప్రజల పాత్ర క్రమేపి తగ్గిపోతుందన్నారు.

ఒకప్పుడు రిగ్గింగులు, ఓట్ల కొనుగోలు, ఇప్పుడు గెలిచిన అభ్యర్థులను కొనుగోలు చేయడం ఏకంగా ఓటింగ్ మిషన్ల ద్వారా ఓట్లను సానుకూలంగా వేయించుకునే పద్ధతికి తెరలేపారన్నారు. ఎన్నికల ఫలితాలను ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా తీసుకు వచ్చే ప్రయత్నంలో బిజెపి 2024లోనే సఫలీకృతమైనట్లు అనేక సర్వేలు చెబుతున్నాయన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం పాలన సాగడం లేదని ప్రజల విమర్శకు కనీసం సమాధానం చెప్పే స్థితిలో కేంద్ర ప్రభుత్వం లేదన్నారు. ఎవరైనా విమర్శిస్తే దేశ ద్రోహులుగా ముద్రిస్తున్నారని తమ్మినేని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ ఎంపికే తప్పుని పద్ధతి ప్రకారం జరగని ఎన్నికల కమిషన్ ఎంపికతో అధికారానికి ఎన్నికల కమిషనర్ దాసోహం అన్నారని ఆయన తప్పనిసరిగా రాజీనామా చేయాల్సిందేనని తమ్మినేని స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాలపై తమ్మినేని మాట్లాడుతూ బలమైన ఎజెండాతో ఎన్నికల్లోకి వెళ్తున్న బూర్జువా పార్టీల ఆర్థిక, వ్యవహారాలు ఎన్నికల సంఘం వ్యవహార శైలితో ఆశించిన ఫలితాలను రాబట్టలేకపోతున్నామన్నారు. కాంగ్రెస్తో 2024లో పొత్తు చెడిపోవడానికి పాలేరు కారణం కాదని తమ్మినేని స్పష్టం చేశారు. రెండు పార్టీల మధ్య సరైన అవగాహన లేదని కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా వ్యవహరించిందన్నారు. ప్రజలను కదిలించడం ద్వారా ప్రజా ఉద్యమ నిర్మాణానికి సిపిఎం ప్రాధాన్యతనిస్తుందన్నారు. వామపక్షాల ఐక్యత గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఐక్య కార్యాచరణ లేకుండా ఐక్యత సాధ్యం కాదని సిపిఐ, సిపిఎంల మధ్య పార్టీ కార్యక్రమంలోనే తేడా ఉందని దాని సరిచేసుకుంటేనే ఐక్యత సాధ్యమవుతుందన్నారు. విలీనానికి సిపిఎం వ్యతిరేకం కాదని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ అధికార కాంక్షతో వ్యవహరిస్తుందని ఇండియా కూటమిలో ఉన్న పార్టీలను సైతం ఓడించేందుకు ప్రయత్నిస్తుందని అదే విషయం కేరళలో స్పష్టమైందన్నారు. జన్జ ఉద్యమం అంతకు ముందు రైతు ఉద్యమం ఈ దేశంలో ఇటీవల కాలంలో అపూర్వ విజయాలు సాధించాయని రైతు ఉద్యమం నల్ల చట్టాలను రద్దు చేయించగలిగితే జనీ ధర్మేంద్ర ప్రధాన న్ను రాజీనామా చేయించిందని ఇప్పుడు ఎన్నికల కమిషనర్ కూడా రాజీనామా చేయాలని లేని పక్షంలో జన్జీతో పాటు వామపక్షాలు, కలిసి వచ్చే శక్తులను కలుపుకుని ఉద్యమిస్తాయన్నారు. ఒకరిద్దరు వ్యక్తుల వ్యక్తిగత వ్యవహారశైలి కారణంగానే ఏదులాపురం మున్సిపాలిటీలో ఒక స్థానం ఏకగ్రీవమైందని అది పార్టీ నిర్ణయం కాదన్నారు. ఖమ్మం జర్నలిస్టులు తమ్మినేనిని శాలువతో సత్కరించారు.



## రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ గా సద్ది వెంకట్ రెడ్డి గెలుపు

**యాదాద్రి భువనగిరి జిల్లా, 05-10-2026**

ఆదివారం జరిగిన రెడ్ క్రాస్ ఎన్నికలో ప్రముఖ వ్యాపార వేత వివిరా హోటల్ యజమాని సద్ది వెంకట్ రెడ్డి గారు ఏకగ్రీవంగా కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు కమిటీ సభ్యులు తన గెలుపు కు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్‌ఏ రహీంకి ఘనంగా సన్మానం

**యాదాద్రి భువనగిరి జిల్లా, 05-10-2026**




ఈ రోజు భువనగిరి పట్టణం లోని స్థానిక భువనగిరి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నిసంగి విద్యాసాగర్ గారి ఆధ్వర్యంలో నిన్న జరిగిన రెడ్ క్రాస్ ఎన్నికల లో గెలిచిన సందర్బంగా వారికి జిల్లా కోశాధికారి నియమితులు అయినా సందర్బంగా మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు MA రహీమ్ గారికి సన్మానం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా వారు మాట్లాడు తు రానున్న రోజుల లో ఇంకా పై స్థాయిలో పదవులు పొందాలని కోరుకున్నారు ఈ కార్యక్రమం బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గున్నారు

# రైతులకు 16 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి

**సిపిఐ ఆధ్వర్యంలో ర్యాలీ, ఎస్సీ కార్యాలయం ముందు ధర్నా**

**యాదాద్రి భువనగిరి జిల్లా, 05-10-2026**

రైతులకు పంటల సాగుకు అవసరమైన 16 గంటల నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సోమవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) యాదాద్రి భువనగిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో రైతులకు 16 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని విద్యుత్ శాఖ ఎస్సీ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. ముందుగా గంజ్ లోని సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభమై అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఎస్సీ కార్యాలయం వరకు కొనసాగింది అనంతరం ఎస్సీ కార్యాలయంలోని ప్రధాన ద్వారం ముందు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురవకపోవడంతో ఇప్పటికే పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంటున్న నేపథ్యంలో, వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా మరింత కీలకంగా మారిందన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సాగునీటి కోసం ఆధారపడుతున్న బోర్లు, వ్యవసాయ మోటార్లకు నిరంతర విద్యుత్ అవసరమని తెలిపారు. రైతులు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తున్న సమయంలో విద్యుత్ సరఫరాలో కోతలు, అంతరాయాలు ఏర్పడితే పంటలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. అందువల్ల వ్యవసాయానికి 16 గంటల నాణ్యమైన విద్యుత్‌ను హామీ మేరకు అందించడంతో పాటు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తక్షణమే నివారించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి, వ్యవసాయ విద్యుత్ సరఫరాను పర్యవేక్షించి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ కందాల సురేష్ ధర్నా వద్దకు వచ్చి సంబంధిత డీఈ మరియు ఏఈలతో మాట్లాడి ఎక్కడైతే సమస్య ఉందో అక్కడ సమస్యను పరిష్కరించి పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలపడం జరిగింది అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చెడే చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు గోద శ్రీరాములు ఎండి ఇమ్రాన్, కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, చెక్క వెంకటేష్, ఉప్పల ముత్యాలు, పెరబోయిన మహేందర్, ఏశాల అశోక్ జిల్లా సమితి సభ్యులు కల్లేపల్లి మహేందర్, గాదేగానీ మాణిక్యం, అన్నెపు వెంకట్, అన్నేమైన వెంకటేష్, ఉట్కూరి నరసింహ, మారుపాక వెంకటేష్, అనంతుల రాంచంద్రం, గోదల్ల భూషణ్, దాసరి లక్ష్మయ్య, సోమన సబిత, జక్క దయాకర్ రెడ్డి, పేరబోయిన బంగారి, పెరబోయిన పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



# పత్తి ఎంఎస్ పి కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- రైతులకు మద్దతు ధర అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- 129 రైతు వేదికల్లో మాయిశ్చర్ మీటర్లు అందుబాటులో ఉంచాలి
- నోటిఫై చేసిన 8 జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి



**ఖమ్మం, వుదయం బ్యూరో అక్టోబర్-05:**

2026-27 సీజన్‌లో పత్తి కనీస మద్దతు ధర కు కొనుగోళ్లను సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల అధికారులతో పత్తి కనీస మద్దతు ధర కొనుగోళ్ల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా పత్తి సాగు విస్తీర్ణం, అంచనా దిగుబడి, కొనుగోలు కేంద్రాలు, రైతుల నమోదు, నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం, వెయిమెంట్, చెల్లింపులు, భద్రత తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2026-27 సీజన్‌కు పత్తి కనీస మద్దతు ధర (MSP)ను క్వింటాల్‌కు రూ. 8,667గా నిర్ణయించిందన్నారు. 2025-26 సీజన్‌లో క్వింటాల్‌కు రూ. 8,110 ఉండగా, ప్రస్తుతం రూ. 557 పెంచినట్లు తెలిపారు. మీడియం స్టేపుల్ పత్తికి క్వింటాల్‌కు రూ. 8,267, లాంగ్ స్టేపుల్ పత్తికి క్వింటాల్‌కు రూ. 8,667 మద్దతు ధరగా నిర్ణయించబడిందని తెలిపారు. 2026-27 సీజన్‌లో ఖమ్మం జిల్లాలో 2,35,637 ఎకరాల్లో పత్తి సాగు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గత ఏడాది 2,25,613 ఎకరాల్లో పత్తి సాగు కాగా, ఈ ఏడాది 10,024 ఎకరాల మేర సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు.

**రైతుల వివరాలను కపాస్ కిసాన్ యాప్‌కు అనుసంధానం చేయాలి:**

పత్తి కొనుగోళ్లలో వ్యవసాయ శాఖ కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు. నిజమైన పత్తి రైతులను గుర్తించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. కౌలు రైతులను తాత్కాలికంగా డేటాబేస్‌లో నమోదు చేసే విధానాన్ని అమలు చేయాలని తెలిపారు. పత్తి సాగు చేస్తున్న రైతుల వివరాలను ఎన్ఐసి ద్వారా కపాస్ కిసాన్ యాప్‌కు బదిలీ చేసే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. అగ్రి స్టాక్‌ను కపాస్ కిసాన్ యాప్‌తో అనుసంధానం చేసి రైతుల వివరాలు, సేవల పంపిణీని మరింత సులభతరం చేసేందుకు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు, సిసిఐ సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**అంతర్ జిల్లా మ్యాపింగ్‌ను ముందుగానే పూర్తి చేయాలి:**

పత్తి కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అంతర్ జిల్లా మ్యాపింగ్ ప్రతిపాదనలను ముందుగానే ఖరారు చేసి సిసిఐ పరిశీలనకు పంపాలని కలెక్టర్ సూచించారు. కొనుగోళ్లు ప్రారంభమయ్యే నాటికి అవసరమైన అన్ని ప్రక్రియలను పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు తమ పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురాక ముందే తేమ శాతాన్ని పరిశీలించుకునేలా జిల్లాలోని 129 రైతు వేదికల్లో మాయిశ్చర్ మీటర్లు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ శాఖను కలెక్టర్ ఆదేశించారు. తేమ శాతం అధికంగా ఉండటం వల్ల పత్తి తిరస్కరణకు గురికాకుండా రైతులకు ముందుగానే అవగాహన కల్పించాలని సూచించారు.

**టోల్‌ఫ్రీ, వాట్సాప్ నంబర్లపై విస్తృత ప్రచారం:**

పత్తి కొనుగోళ్లకు సంబంధించి రైతుల సమస్యలను పరిష్కరించేందుకు 1800 599 5779 టోల్‌ఫ్రీ నంబర్, 88972 81111 వాట్సాప్ నంబర్‌ను కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి రైతుల సమస్యలను ప్రతిరోజూ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం ద్వారా పత్తి కొనుగోళ్లకు సంబంధించిన ఎఫ్ఏక్యూ ప్రమాణాలు, స్లాట్ బుకింగ్ విధానం, టోల్‌ఫ్రీ నంబర్, కొనుగోలు కేంద్రాల వివరాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. బ్రోచర్లు, వాల్ పోస్టర్లు, కరపత్రాలు, బ్యానర్లు, టీవీ చానళ్లతో పాటు బల్క్ మెసేజ్‌ల ద్వారా కూడా రైతులకు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.

**కొనుగోలు స్లాట్ల వివరాలను ముందుగానే తెలియజేయాలి:**

సిసిఐ అధికారులు పత్తి కొనుగోలు స్లాట్ల ప్రారంభ వివరాలను జిల్లా కలెక్టర్, జిల్లా మార్కెటింగ్ అధికారి, మార్కెట్ కమిటీ కార్యదర్శులకు ముందుగానే అందించాలని కలెక్టర్ సూచించారు. తద్వారా రైతులకు ముందస్తుగా సమాచారం అందించి కొనుగోలు ప్రక్రియను క్రమబద్ధీకరించాలని తెలిపారు. కొనుగోళ్లు ప్రారంభమైన వెంటనే అన్ని నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లులను కార్యకలాపాల్లోకి తీసుకురావాలని సూచించారు. రైతులు సమీపంలోని జిన్నింగ్ మిల్లుకు పత్తిని తరలించుకునే అవకాశం కల్పించడం ద్వారా రవాణా ఖర్చు తగ్గుతుందని తెలిపారు. అన్ని మిల్లులను ఒకేసారి ప్రారంభించడం ద్వారా కొన్ని మిల్లుల్లో మాత్రమే ముడి పత్తి నిల్వలు పేరుకుపోకుండా నివారించవచ్చని పేర్కొన్నారు.

**8 జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై:**

2026-27 సీజన్‌లో ఖమ్మం జిల్లాలో పత్తి కొనుగోళ్ల కోసం 8 జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం, మద్దులపల్లి, మధిర, వైరా ప్రాంతాల్లోని నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు.

**అగ్నిమాపక భద్రతా పరికరాల తనిఖీలు పూర్తి చేయాలి:**

కొనుగోలు కేంద్రాలుగా ప్రతిపాదించిన జిన్నింగ్ మిల్లుల్లో అగ్నిమాపక భద్రతా పరికరాల తనిఖీలను అత్యవసరంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా అగ్నిమాపక అధికారి అన్ని ప్రతిపాదిత జిన్నింగ్ మిల్లులను తనిఖీ చేసి, అవసరమైన భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిన్నింగ్ మిల్లుల్లోని అన్ని వేయింగ్ బ్రిడ్జ్‌లను కొనుగోళ్ల ప్రారంభానికి ముందే తనిఖీ చేసి, క్యాలిబ్రేషన్‌ను నిర్ధారించాలని జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు సీజన్ మొత్తం వేయింగ్ బ్రిడ్జ్‌లను తరచుగా తనిఖీ చేస్తూ ఖచ్చితమైన తూకం జరిగేలా చూడాలని సూచించారు. మాయిశ్చర్ మీటర్ రీడింగులు, ఎఫ్ఏక్యూ ప్రమాణాల రీడింగులు, వెయిమెంట్ డేటాను సిస్టమ్ సాఫ్ట్‌వేర్‌తో డిజిటల్‌గా అనుసంధానం చేసే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిన్నింగ్ మిల్లులు, మార్కెట్ యార్డుల్లో అవసరమైన సమయంలో పోలీసు భద్రత కల్పించాలని కలెక్టర్ సూచించారు. పత్తి బేళ్ల రవాణాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసు, రవాణా శాఖలు సమన్వయంతో పనిచేసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని పత్తి కొనుగోలు కేంద్రాలు, నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లుల్లో నిర్దేశిత ప్రమాణాల ప్రకారం సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి, అవి నిరంతరం పనిచేసేలా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

**కనీస మద్దతు ధర ప్రయోజనం పొందేందుకు ఆధార్ ధృవీకరణ తప్పనిసరి:**

కనీస మద్దతు ధర ప్రయోజనాలను పొందేందుకు రైతులు ఆధార్ ఆధారిత ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పత్తి కొనుగోలు, చెల్లింపుల ప్రక్రియను ఆధార్ ధృవీకరించిన బ్యాంకు ఖాతాలతో అనుసంధానం చేయనున్నందు న రైతులు తమ ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సంతోష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, సిసిఐ, అగ్నిమాపక, లీగల్ మెట్రాలజీ, పోలీస్, రవాణా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి



**చిలుకూరు అక్టోబర్ 05:(వుదయం)**

మండల పరిధిలోని కటకం గూడెం లో ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ స్థానిక నాయకులు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజల ఆకాంక్ష మేరకు ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి అనువైన స్థలాన్ని కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**చిలుకూరు అక్టోబర్ 05:(వుదయం)**

మండల పరిధిలోని ఆర్లెగూడెం గ్రామంలో మహాత్మ గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీం నిధులు రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, నూతన భవనం ద్వారా గ్రామ ప్రజలకు పంచాయతీ పరిపాలనా సేవలు మరింత సౌకర్యవంతంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రిలిమ్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



**మహబూబ్ నగర్, అక్టోబర్ 5, వుదయం ప్రతినిధి**

మహబూబ్‌నగర్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ నందు SI/PC ప్రిలిమినరీ Examination కు, రెసిడెన్షియల్ పద్ధతి లో ఉచిత శిక్షణ అందించేందుకు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన SC, ST మరియు BC గ్రాడ్యుయేట్ అభ్యర్థుల నుండి గుర్తించబడిన ఖాళీల భర్తీకి ఆఫ్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా గారు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ దరఖాస్తులు తేదీ: 06.10.2026 నుండి తేదీ: 09.10.2026 వరకు జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్, మహబూబ్‌నగర్ నందు స్వీకరించబడును. అభ్యర్థులు డిగ్రీ పూర్తి చేసి మరియు ఎటువంటి కోర్సు చదవకుండా, పోలీస్ ఉద్యోగాల నియామక ప్రక్రియకు దరఖాస్తు చేసుకున్న వారై ఉండాలి. అభ్యర్థులు పోలీస్ దరఖాస్తు ఫారం, కులము, ఆదాయం, SSC మెమో, డిగ్రీ మెమో, Transfer Certificate (TC) మరియు ఇతర ధ్రువపత్రాల జిరాక్స్ లతో 09.10.2026 సాయంత్రం లోగా జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ నందు దరఖాస్తు చేసుకోవాలి. అభ్యర్థుల ఎంపిక డిగ్రీలో సాధించిన మార్కుల మెరిట్ ఆధారంగా, ఖాళీలకు అనుగుణంగా స్టడీ సర్కిల్ రిజర్వేషన్ రేషియో ప్రకారం నిర్వహించబడును. ఈ శిక్షణ డిసెంబర్ 20 వరకు అందించబడుతుంది. ఈ సందర్భంగా అర్హత కలిగిన SC, ST మరియు BC అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని స్టడీ సర్కిల్ సెక్రటరీ మరియు డీడీ(SCDD) డి. సునీత మరియు స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడం శ్రీనివాస్ తెలిపారు. ఇతర వివరాలకు 8977340006, 8500334470, 8309657774 నెంబర్ లను సంప్రదించగలరు.

## కళాశాలలో ఆధ్యాత్మిక సందడి

**విద్యార్థుల్లో ఉత్సాహం నింపిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ భజనలు**



**నల్గొండ జిల్లా**
**వుదయం ప్రతినిధి అక్టోబర్ 05**

నల్లగొండ పట్టణ కేంద్రంలో విద్యార్థుల్లో మానసిక ప్రశాంతత, సానుకూల ఆలోచనలు, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించే లక్ష్యంతో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని గౌతమి కళాశాలలో ప్రత్యేక భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ గాయకుడు అమిత్ నారాయణ్ బృందం నిర్వహించిన భజన కార్యక్రమం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. సుమారు గంటపాటు సాగిన ఆధ్యాత్మిక సంగీత కార్యక్రమంతో కళాశాల ప్రాంగణం ఆనందోత్సాహాలతో నిండిపోయింది. భక్తిగీతాల మధుర స్వరాలకు విద్యార్థులు లయబద్ధంగా అడుగులు వేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. సంగీతం, భక్తి, ఆధ్యాత్మికత కలగలిసిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.

మానసిక ప్రశాంతతకు ధ్యానమే మార్గం ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఒత్తిడిని అధిగమించేందుకు ధ్యానం, భజనలు, సానుకూల ఆలోచనలు ఎంతగానో దోహదపడతాయని ఆర్ట్ ఆఫ్ లివింగ్ బృందం వివరించింది. మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవడం, ప్రతికూల ఆలోచనలను గుర్తించి అధిగమించడం, ధ్యానం ద్వారా మానసిక స్థిరత్వాన్ని పెంపొందించుకోవడం వంటి అంశాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ కార్యక్రమాల ద్వారా ఏకాగ్రతను పెంపొందించుకోవడంతో పాటు చదువులో మెరుగైన ఫలితాలు సాధించేందుకు అవసరమైన మానసిక ప్రశాంతతను పొందవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ దైనందిన జీవితంలో ధ్యానం, సానుకూల దృక్పథాన్ని భాగంగా చేసుకోవాలని సూచించారు.

విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం భజనలతో పాటు ఆధ్యాత్మిక సందేశాలను అందించిన ఈ కార్యక్రమం విద్యార్థులకు ఆహ్లాదాన్ని, మానసిక ఉల్లాసాన్ని అందించింది. చదువుతో పాటు మానసిక ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యం ఇవ్వాలనే సందేశాన్ని కార్యక్రమం చాటిచెప్పింది. కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ బాలకృష్ణ, ఆయన కుటుంబ సభ్యులు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్లు గుండగోని జయశంకర్, పోగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు చేపించుకోవాలి



**బిఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ జూపల్లి రమణారావు**

**అశ్వారావుపేట అక్టోబర్ 5 (వుదయం ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట మండలంలోని ప్రతి గ్రామంలో స్థానిక నాయకులను కలిసి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు కార్యక్రమం పై అవగాహన కల్పించి అర్హులైన ఓటర్లను ఎన్రోల్మెంట్ చూపించే ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది.బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రేగ.కాంతారావు అశ్వారావుపేట నియోజక వర్గ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే మెచ్చ.నాగేశ్వర రావు సూచనల మేరకు రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని 2023 అక్టోబర్ నాటికి నాటికి డిగ్రీ మరియు డిప్లమో పూర్తి చేసిన ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఓటుకు అర్హులనీ వీరందరినీ పట్టభద్రులను ఓటరుగా నమోదు చేయించేందుకు మండల పార్టీ ఆధ్వర్యంలో అవగాహన ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ఓటర్ల నమోదు కొరకు ఓటరు ఆధార్ కార్డు,గుర్తింపు కార్డు, డిగ్రీ మెమో లను మాకు అందజేస్తే ఓటరు నమోదు చేయడం జరుగుతుంది. (గ్రాడ్యుయేట్స్) దరఖాస్తులను పూరింపజేసి,అవసరమైన ధ్రువపత్రాలను సేకరించి వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను పూర్తి చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని పేరాయిగూడెం నందు ఏలేటి పార్వతి నివాసం నందు ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి, గ్రాడ్యుయేట్ ఓటర్ల ఓటును నమోదు చేపించారు. కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ జూపల్లి. రమణారావు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి.శ్రీరామమూర్తి, మాజీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక.ప్రసాద్,మాజీ జిల్లా అధికార ప్రతినిధి యూఎస్ ప్రకాష్ రావు,ఉట్లపల్లి మాజీ సర్పంచ్ సాధు. జ్యోత్స్న భాయ్,ఏలేటి.పార్వతి, నారాయణ,చిప్పనపల్లి.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## 31లోగా వేలం ధాన్యం బకాయిలు చెల్లించాలి



**అదనపు కలెక్టర్ హరిప్రియ**

**మహబూబ్‌నగర్, 05.10.2026**

మహబూబ్‌నగర్ ఐడీఓసీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.ఎల్.బి. హరిప్రియ రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి సీఎంఆర్ డెలివరీలు, వేలం ధాన్యం బకాయి చెల్లింపులపై సమీక్షించారు. ఖరీఫ్ 2026-27లో రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపులు సీఎంఆర్ పనితీరు ఆధారంగా చేపట్టనున్నట్లు ఆమె పేర్కొన్నారు. రబీ 2022-23కు సంబంధించిన వేలం ధాన్యం బకాయి చెల్లింపులను అక్టోబర్ 31లోగా ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తిగా చెల్లించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఖరీఫ్, రబీ 2025-26కు సంబంధించిన సీఎంఆర్ డెలివరీలను కూడా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

చెల్లింపులు, సీఎంఆర్ డెలివరీల్లో నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే, సివిల్ సప్లయిస్ కమిషనర్ సూచనల మేరకు ఆర్ఆర్ యాక్ట్ అమలు సహా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల సంస్థ డీఎం రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నామాపురంలో హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలి

**ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి**



**గట్టుప్పల్, అక్టోబర్ 5(వుదయం):**

మండల పరిధిలోని నామాపురం గ్రామంలో తక్షణమే హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి నాయకుడు కంచుకట్ల సుభాష్ డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో వి. హిమబిందుకు ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కంచుకట్ల సుభాష్ మాట్లాడుతూ.. వేల మంది జనాభా ఉన్న నామాపురం గ్రామానికి సమీపంలో గిరిజన తండా కూడా ఉందని తెలిపారు. గ్రామంలో ప్రాథమిక వైద్య సేవలు లేకపోవడంతో చిన్న రోగం వచ్చినా ప్రైవేటు ఆసుపత్రుల బాట పట్టాల్సి వస్తోందని, పట్టణాలకు వెళ్లలేక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాక్సిన్ల కోసం అవస్థలు..పిల్లలకు, గర్భిణులకు వ్యాక్సిన్లు వేయించాలన్నా అంతంపేట, మర్రిగూడెం ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని.. సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడంతో గ్రామస్థులు చుక్కలు చూస్తున్నారని సుభాష్ పేర్కొన్నారు. గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేస్తే స్థానికంగానే వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి. హిమబిందుతో పాటు తహసీల్దార్ కె. రాములు, ఎంఈఓ అమృత దేవి, పలు గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్
- రేపు జిల్లాకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, లక్ష్మణ్ రాక
- పులిచింతల, గడ్డిపల్లి, మునగాలలో కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన



**సూర్యాపేట, అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి):**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రేపు సూర్యాపేట జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ప్రజాప్రతినిధుల రాక, పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్థానిక అధికారులతో కలిసి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించారు. మంత్రులు ముందుగా పులిచింతల హైడ్రో పవర్ ప్రాజెక్ట్ సమీపంలోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారని, అక్కడ పులిచింతల హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌ను సందర్శించి టి జి జెన్కో మరియు ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు. తదుపరి గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో రూ. 200 కోట్లతో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను పరిశీలిస్తారని, గడ్డిపల్లి నుంచి హెలికాప్టర్‌లో మునగాలకు చేరుకుంటారని, మునగాలలో రూ. 9.60 కోట్లతో హరే కృష్ణ మిషన్ ఆధునిక కమ్యూనిటీ కిచెన్‌కు భూమిపూజ చేస్తారని తెలిపారు. ఈ క్రమంలో కలెక్టర్ ముందుగా గడ్డిపల్లిలోని ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ నిర్మాణ ప్రాంగణాన్ని పరిశీలించి పర్యటన సమయానికి అంతా సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మునగాల మండలం సయ్యద్ ముజావర్ పేటలో నూతనంగా నిర్మించనున్న 'కమ్యూనిటీ కిచెన్' శంకుస్థాపన స్థలాన్ని, పులిచింతల మినీ హైడల్ ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడ చేపట్టాల్సిన వేదిక ఏర్పాటు, భద్రత, ప్రోటోకాల్ అంశాలపై సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్య నాయకులు, మంత్రుల పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పులిచింతల ప్రాజెక్ట్, గడ్డిపల్లి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, మునగాల శంకుస్థాపన ప్రాంగణాల వద్ద ట్రాఫిక్, భద్రత, తాగునీరు తదితర ప్రాథమిక సౌకర్యాల్లో ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, జెన్‌కో ఎస్సీ నరేష్ కుమార్, నారాయణ సింగ్, దేశ్ నాయక్, జెన్‌కో సిబ్బంది, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ వీవర్స్ సొసైటీ ఎన్నికల్లో కర్నాటి వజ్రమ్మ విజయం

**గట్టుప్పల్ అక్టోబర్ 5 (వుదయం):**



ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ తెలంగాణ ప్రతినిధుల ఎన్నికల్లో గట్టుప్పల్ చేనేత సహకార సంఘం అధ్యక్షురాలు కర్నాటి వజ్రమ్మ వెంకటేశం ఘన విజయం సాధించారు. సొసైటీ ఎన్నికల ఫలితాల్లో ఆమె తెలంగాణ ప్రతినిధిగా ఎన్నికైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలు వజ్రమ్మను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## పాముకాటు మందులు అందుబాటులో ఉంచాలి

**ఆర్‌టీఐ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కాసాల వెంకటరెడ్డి**

**చండూరు, అక్టోబర్ 5(వుదయం):**



పొలం పనులకు వెళ్లే రైతులు వరుసగా పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కాసాల వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అన్ని మండల కేంద్రాల్లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో పాముకాటు (ఏఎస్‌వీ) మందులను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ జర్నలిస్టుల జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు గా గరిడేపల్లి రాము నియామకం

**సూర్యాపేట, అక్టోబర్ 05:( వుదయం )**



తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ (టీజేఏసీ)లో సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులుగా గరిడేపల్లి రాము ని నియమిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ ఈ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బుంగ చాందిని తెలిపారు. నూతనంగా నియమితులైన జిల్లా ఉపాధ్యక్షులుగా తమ హోదాలో తక్షణమే అధికారిక బాధ్యతలు చేపట్టాలని ఆమె కోరారు. జేఏసీ నియమ నిబంధనలను పాటిస్తూ, క్రమశిక్షణతో పనిచేయడంతో పాటు సంస్థ చేపట్టే తదుపరి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన గరిడేపల్లి రాము కి ఈ సందర్భంగా జేఏసీ నాయకులు, సభ్యులు పలువురు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## అభివృద్ధి, పేదల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల
- అర్హులైన ప్రతి నిరుపేదకూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలి
- విద్యా, వైద్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత
- నగరంలోని 48 వ డివిజన్ లో 1.80 కోట్ల రూపాయల వ్యయంతో బీటీ రోడ్డు
- నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి



**ఖమ్మం వుదయం బ్యూరో అక్టోబర్- 5**

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం, సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ పరిధిలోని ఎఫ్ సిఐ బైపాస్ రోడ్డు దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ నుండి ఎంబి గార్డెన్స్ వరకు రూ. 180.00 లక్షల మునిసిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అర్హులైన నిరుపేదలకు కళ్యాణలక్ష్మి , సీఎం రిలీఫ్ ఫండ్, తెల్ల రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి ప్రభుత్వ పథకాలు ఖచ్చితంగా అందాలని అన్నారు. ఇళ్లు కేటాయించేటప్పుడు గుడిసెలలో నివసించే నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. డివిజన్‌లో ప్రజలకు అవసరమైన డ్రెయిన్లు, పార్కులు, రోడ్లు, మంచినీటి వసతి, విద్యుత్ లైన్ల వంటి మౌళిక వసతుల పనులను వెంటనే మంజూరు చేయించి వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. పేదరికం నుండి శాశ్వత విముక్తి పొందేందుకు చదువు ఒక్కటే మార్గమని మంత్రి అన్నారు. ఖమ్మంలో ముఖ్యమంత్రి సహకారంతో మోడల్ స్కూళ్లు, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో పాటు కొత్తగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం రూ.1.25 లక్షలు వెచ్చించి ఉచితంగా ఇంగ్లీష్ మీడియం విద్య, వసతి, పుస్తకాలు, దుస్తులు అందిస్తోందని అన్నారు. నగరంలో కబ్జాలు, దౌర్జన్యాలు, పోలీస్ కేసుల ఇబ్బందులు లేకుండా ప్రజలందరూ సుఖసంతోషాలు, ప్రశాంతతతో జీవించాలన్నదే తమ ఆకాంక్ష అని మంత్రి స్పష్టం చేశారు. రాబోయే దసరా పండుగ సందర్భంగా మహిళలకు ముఖ్యమంత్రి కానుకగా చిలకపచ్చ చీరల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అభివృద్ధికి ప్రజలందరూ బాధ్యతాయుతంగా తమ వంతు కృషి చేయాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ జయచందర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## మామిడి తోటలో అడవి దున్న ప్రత్యక్షం.!

- రైతు సోదరులారా తస్మాత్ జాగ్రత్త!
- వేంసూరు మండల పరిధిలో కలకలం
- రైతులు, కూలీలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి



**వేంసూరు,అక్టోబర్ 5 (వుదయం ప్రతినిధి)**

వేంసూరు మండలం చౌడవరం గ్రామ సమీపంలోని ఒక మామిడి తోటలో అడవి దున్న (అడవి జంతువు) సంచరిస్తూ కనిపించడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. తోటల్లో అడవి జంతువు సంచరిస్తుండటంతో చుట్టుపక్కల ఉన్న రైతులు, వ్యవసాయ కూలీలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో పొలాలకు, మామిడి తోటలకు వెళ్లే రైతు సోదరులు, కూలీలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఎవరూ ఒంటరిగా పొలాల్లోకి వెళ్లకూడదని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అడవి జంతువు సంచారంపై అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించామని, వారు తక్షణమే స్పందించి ఆ జంతువును సురక్షిత ప్రాంతానికి తరలించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## శివాలయంలో ఘనంగా దుర్గాదేవి కర్ర పూజ



**హాజరైన మున్సిపల్ ప్రజాప్రతినిధులు, భక్తులు**

**చండూరు, అక్టోబర్ 5(వుదయం):**

స్థానిక భవాని శంకర్ ఆలయంలో శివాలయం యూత్ ఆధ్వర్యంలో సోమవారం దుర్గాదేవి కర్ర పూజ వేడుకను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, సంప్రదాయబద్ధంగా కర్ర పూజా కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఈ వేడుకలతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, కౌన్సిలర్ కోడి సుష్మ వెంకన్న, పురోహితులు చెరువేల్లి హరికృష్ణ శర్మ, నాయకులు పందుల సత్యం, శివాలయం యూత్ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ విలీనం.. కాంగ్రెస్‌తోనే సాధ్యం

## ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 5:**

టీజీఎస్‌ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారని, కార్మికులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆదిలాబాద్ ఆర్టీసీ బస్ డిపో ఆవరణలో నిర్వహించిన ప్రచార సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ బకాయిలను విడుదల చేయడంతో పాటు సంస్థను బలోపేతం చేసి లాభాల బాట పట్టించేందుకు చర్యలు చేపడుతోందన్నారు. ప్రతినెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి మద్దతు ఇస్తున్న టీఎంయూ, ఎస్‌డబ్ల్యూయూ, ఎస్‌డబ్ల్యూఎఫ్, ఐఎన్‌టీయూసీ మిత్రపక్షాల అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న కూటమి అభ్యర్థి మొగుళ్ల రాజారెడ్డికి బాణం గుర్తుపై ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. క్లాస్–III, క్లాస్–VIకు సంబంధించిన రెండు ఓట్లను కూడా బాణం గుర్తుకే వేయాలని కార్మికులను కోరారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు ఉద్యోగ భద్రత, వేతన సవరణ, పనిభారం తగ్గింపు తదితర మిగిలిన డిమాండ్లను ప్రభుత్వం త్వరలో పరిష్కరిస్తుందని మాజీ మంత్రి వేణుగోపాల చారి అన్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు సహకరించి ఆర్టీసీని మరింత బలోపేతం చేయాలని కోరారు. తనను గెలిపిస్తే కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం వారి తరపున నిరంతరం కృషి చేస్తానని కూటమి అభ్యర్థి మొగుళ్ల రాజారెడ్డి తెలిపారు. సభలో బోథ్ ఇన్‌చార్జి ఆడె గజేందర్, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్,



ఎస్‌డబ్ల్యూయూ, ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శులు మల్లేష్, రవీందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీకాంత్‌రెడ్డి, మల్లెపూల సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్లు గిమ్మ సంతోష్, రాజుయాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిజార్ పాషా, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు దేరా కృష్ణారెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు మునిగేల నర్సింగ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

**జిల్లా ఎస్పీ నితికా పంత్**

**ఆసిఫాబాద్, ( వుదయం ప్రతినిధి )**



ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని,వాటికి చట్టపరమైన పరిష్కారం అందించాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీ కి నేరుగా వివరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ సావధానంగా విని, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదులపై నిర్లక్ష్యం లేకుండా, నిర్ణీత సమయంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ అందిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# అంగరంగ వైభవంగా కాసం పుల్లయ్య ఫ్యాషన్ షాపింగ్ మాల్ ప్రారంభం

**భూపాలపల్లి: అక్టోబర్ 05(వుదయం విలేకరి)**



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాసం పుల్లయ్య ఫ్యాషన్ షాపింగ్ మాల్ ను సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా సినీ హీరోయిన్ నిధి అగర్వాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఇలాంటి పెద్ద షాపింగ్ మాల్ రావడం సంతోషంగా ఉందని, ఈ సంస్థ ద్వారా స్థానికంగా 150 మందికి ఉపాధి కల్పించడంతో పాటు జిల్లా ప్రజలకు నాణ్యమైన దుస్తులు అందుబాటు ధరల్లో అందించి మెరుగైన సేవలు అందించాలని యాజమాన్యాన్ని కోరారు.ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ప్రజలు, అభిమానులు తరలివచ్చారు.

# క్యాతనపల్లిలో ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు

**మంచిర్యాల /రామకృష్ణాపూర్/అక్టోబర్ 05(వుదయం ప్రతినిధి)**



మాజీ కేంద్ర మంత్రి, దివంగత గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పురపాలక సంఘ చైర్‌పర్సన్ గొడిశెల సంధ్యారాణి, కమిషనర్ ఎన్. మురళీకృష్ణ, కౌన్సిల్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గొడిశెల సంధ్యారాణి మాట్లాడుతూ... గడ్డం వెంకటస్వామి ప్రజా జీవితంలో అంచెలంచెలుగా ఎదిగి పేదలు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. తెలంగాణ ప్రాంత అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.కమిషనర్ ఎన్. మురళీకృష్ణ మాట్లాడుతూ.... గడ్డం వెంకటస్వామి సుదీర్ఘ కాలం ప్రజా జీవితంలో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో దేశానికి, ముఖ్యంగా తెలంగాణ ప్రాంతానికి ఆయన అందించిన సేవలు గుర్తుండిపోతాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కూతురు ప్రభాకర్ మాట్లాడుతూ.... వెంకటస్వామి పేదలు, కార్మికులు, అణగారిన వర్గాల కోసం నిరంతరం పోరాడిన ప్రజా నాయకుడని అన్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సీపీఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.... గడ్డం వెంకటస్వామి ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించిన నాయకుడని అన్నారు. కార్మికులు, పేదల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.కార్యక్రమంలో పురపాలక సంఘ కౌన్సిల్ సభ్యులు, అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ కాలనీలో ఘనంగా బొడ్డెమ్మ సంబరాలు

**తొర్రూరు అక్టోబర్ 5 (వుదయం ప్రతినిధి):**



టీచర్స్ కాలనీలో బొడ్డెమ్మ పండుగను మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు, యువతులు బొడ్డెమ్మను అందంగా అలంకరించి, పూలతో ముస్తాబు చేశారు. సాయంత్రం కాలనీలోని మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని బొడ్డెమ్మ చుట్టూ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. సంప్రదాయ సంస్కృతిని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. మడి పెద్ది స్రవంతి, శ్రీలత ,రజిత ,సమత ,వనిత, ఝాన్సీ, జ్యోతి, అమల, అరుణ, వేద, ఆధ్యా శ్రీ, కృష్ణవేణి, తేజ, శిరీష, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో కాలనీ మహిళలు, పిల్లలు, స్థానికులు పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

# తాళ్ళపేటలో కాకా వెంకటస్వామి జయంతి వేడుకలు

**దండేపల్లి అక్టోబర్ 05 (వుదయం విలేకరి)**



తాళ్ళపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) 97 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పుట్టపాక తిరుపతి, పంచాయతీ కార్యదర్శి స్వరూప,వార్డు సభ్యులు ముత్తె కుమార స్వామి,ఆత్రం భీంరావు,నాయకులు లక్కాకుల రాజశేఖర్, అలీంఖాన్,సురేష్,ANM రాధిక,ఆశావర్కర్లు స్వరూప,సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# నూకల మధుకర్‌కు ఎమ్మెల్యే పాయల్ శంకర్ అభినందనలు

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 5:**



బీజేపీ తెలంగాణ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నూకల మధుకర్ పార్టీ రాష్ట్ర కార్యాలయానికి తొలిసారిగా విచ్చేసిన సందర్భంగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఇరువురు చర్చించారు.



# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేత

**నూతనంగా గృహప్రవేశం చేసుకున్న వారికి గోడ గడియారాలు అందజేత**

**నాగిరెడ్డిపేట,అక్టోబర్ 5 (వుదయం):**

మండలంలోని గోపాల్‌పేట గ్రామంలో సోమవారం రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తిమ్మాయిపల్లి పోచమ్మ, వేల్పుకుంట నవనీత తదితరులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు.అదేవిధంగా నూతనంగా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకుని గృహప్రవేశం చేసిన తిమ్మాయిపల్లి మంజుల, స్వాని మరియమ్మలకు గోడ గడియారాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గోపాల్‌పేట గ్రామ సర్పంచ్ రాఘవపల్లి వంశీకృష్ణ గౌడ్, పంచాయతీ కార్యదర్శి సలీం, ఉప సర్పంచ్ గులాం హుస్సేన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇమామ్, యాదగిరి, రాజు, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# ఈసీ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

**రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ డిమాండ్**

**భూపాలపల్లి అక్టోబర్ 5 వుదయం ప్రతినిధి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్ర ఎన్నికల సంఘం అధికారి జ్ఞానేష్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రేగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్నం రవి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అండతో ఎన్నికల జాబితాలో అక్రమంగా ఓట్ల తొలగింపు జరుగుతుందనే ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించడం సరికాదని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం అధికారి జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే విధుల నుంచి తొలగించాలని రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. అక్టోబర్ 9న భూపాలపల్లిలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని పున్నం రవి కోరారు. ఈ జాబ్ మేళా ద్వారా లభించే ఉద్యోగ అవకాశాలను యువత వినియోగించుకుని తమ భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ చైర్మన్ గుటోజు కృష్ణయ్య రేగొండ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏనుగు రవీందర్ రెడ్డి, మైస బిక్షపతి, మేకల బిక్షపతి, మేకల రవికుమార్, పట్టెం శంకర్, ఎడ్ల మల్లారెడ్డి, ఆర్.జి. తండా సర్పంచ్ వీర్ నాయక్, కటం గురు మనోహర్ రెడ్డి, ఖ్యాతం సదయ్య, నాసం సామి రాంబాబు, పోచంపల్లి ఉపసర్పంచ్ రవి, నిమ్మల విజేందర్, రొంటాల వెంకటస్వామి, కోలెపాక ప్రసంగి, పున్నం సాయి తదితరులు పాల్గొన్నారు.



# నూతన కార్యవర్గంతో కార్మిక సంఘానికి కొత్త దిశ

**అధ్యక్షుడు ఈ. కాశీనాథ్**

**నిజాంసాగర్ అక్టోబర్ 05(వుదయం ప్రతినిధి) :**

కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు వారి సంక్షేమానికి కృషి చేస్తామని నిజాంసాగర్ నీటిపారుదల డివిజన్ వర్క్‌చార్జ్డ్ హెల్పర్ హ్యాండ్ లస్కర్ కార్మికుల సంఘం నూతన అధ్యక్షుడు ఈ. కాశీనాథ్ తెలిపారు. సోమవారం సంఘం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. సంఘం అధ్యక్షుడిగా ఈ. కాశీనాథ్, ప్రధాన కార్యదర్శిగా పి. సాయిరాం బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా సౌందర్య, కే. హనుమాన్లు, వి. ప్రకాష్, వేన్ రాజ్, సంయుక్త కార్యదర్శిగా పి. ఏకనాథ్, సంస్థాగత కార్యదర్శిగా షాదుల్లా, కార్య సలహాదారులుగా డి. లక్ష్మయ్య, కనకరాజు తదితరులను నియమించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఈ. కాశీనాథ్ మాట్లాడుతూ కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం నూతన కార్యవర్గం సమష్టిగా పనిచేస్తుందని తెలిపారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ప్రధాన కార్యదర్శి పి. సాయిరాం మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసి, కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతివ్వండి

- **'బాణం' గుర్తుకు ఓటేసి మొగుళ్ల రాజిరెడ్డిని గెలిపించండి**
- **డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్**

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 5:**



టీజీఎస్‌ఆర్టీసీ గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న మొగుళ్ల రాజిరెడ్డికి కార్మికులు అండగా నిలవాలని డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ పిలుపునిచ్చారు. 'బాణం' గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ఎజెండాగా ముందుకు సాగుతోందని అన్నారు. ఆదిలాబాద్ టీజీఎస్‌ఆర్టీసీ డిపో వద్ద సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో నరేష్ జాదవ్ మాట్లాడారు. కాంగ్రెస్ మద్దతు ఇస్తున్న INTUC, SWU, TMU, SWF కూటమి అభ్యర్థి మొగుళ్ల రాజిరెడ్డితో కలిసి ఆయన కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల్లో దాదాపు 90 శాతం సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించిందని నరేష్ జాదవ్ తెలిపారు. గతంలో సకాలంలో జీతాలు అందక కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం ప్రతినెలా ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తున్నామని అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న డిమాండ్‌తో పాటు వేతన సవరణ, పనిభారం తగ్గింపు వంటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ఆర్టీసీ కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను దృష్టిలో పెట్టుకుని యూనియన్ ఎన్నికల్లో తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని నరేష్ జాదవ్ కోరారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడానికి మొగుళ్ల రాజిరెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి, బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి గజేందర్, ఆదిలాబాద్ మార్కెట్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, బోథ్ మార్కెట్ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్, ఆత్మ కమిటీ చైర్మన్లు గిమ్మ సంతోష్, రాజు యాదవ్, INTUC జిల్లా అధ్యక్షుడు మునిగేల నర్సింగ్, కాంగ్రెస్ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి రెండు ఫిర్యాదులు

**నాగిరెడ్డిపేట,అక్టోబర్ 5 (వుదయం):**



నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి రెండు ఫిర్యాదులు అందినట్లు ఎంపీడీవో గంగాధర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట్రెడ్డి, ఎంపీవో ప్రభాకరాచారి, మండల విద్యాధికారి వెంకట్రెడ్డి, పశువైద్యాధికారి రవికుమార్, ఐకేపీ ఏపీఎం దత్తు తదితర మండల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి ఆరు దరఖాస్తులు

**నోడల్ అధికారి ప్రవీణ్ కుమార్**

**బెజ్జూర్ ( వుదయం ప్రతినిధి )**




బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆరు దరఖాస్తులు వచ్చినట్లు ప్రజావాణి నోడల్ అధికారి ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రజలు తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. అందిన దరఖాస్తులను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో 12 శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొనడం జరిగిందన్నారు.

# మహిళ విఓఎ పైన దాడి చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి

**దండేపల్లి అక్టోబర్ 05 (వుదయం విలేకరి)**



నల్గొండ జిల్లా చింతపల్లి మండలం పీకె మల్లేపల్లి గ్రామంలో అక్టోబర్ 2 వ తేదీన జరిగిన గ్రామసభలో విఒఎ గనిపల్లి మాధవి పైన అదే గ్రామానికి చెందిన అమర్నాథ్ అనే వ్యక్తి దాడి చేసి అగౌరవపరుస్తూ,ఆత్మ గౌరవం దెబ్బతినే విధంగా మానసికంగా ఇబ్బందికి గురిచేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని దండేపల్లి మండలంలోని విఒఎ లు సోమవారం ఎపిఎం లక్ష్మి కి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వివోఏలు మాట్లాడుతూ అమర్నాథ్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలోని రానున్న రోజుల్లో రాష్ట్రంలోని 18 వేల మంది వివోఎ ల ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బద్రి సత్తన్న,కొప్పుల లింగన్న, మూల తిరుపతి, రామయ్య, వాణిశ్రీ, అనంతలక్ష్మి, శ్రీమతి,రజిత,విమల తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఓటుహక్కు నమోదు చేసుకోండి

**మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్**

**చెన్నారావుపేట అక్టోబర్. 5 (వుదయం ప్రతినిధి)**



వరంగల్ – ఖమ్మం – నల్గొండ నియోజకవర్గం పట్టభద్రులు తమ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్ అన్నారు భారతదేశంలో గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి తేది 01– 11– 2023 లోపు గ్రాడ్యుయేషన్ / డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు అని గతంలో ఓటు హక్కు కలిగి ఉన్న పట్టభద్రులు కూడా మళ్ళీ ఫారం 18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలనీ ఓటు నమోదు చేసుకోవాలనుకుంటున్న పట్టభద్రుడు నియోజకవర్గంలో సాధారణ నివాసిగా ఉండాలనీ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది 06 – 11– 2026 లోపు పట్టభద్రులైన యువకులు ఉద్యోగులు,విద్యావంతులు ప్రతిఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# ముత్యంపేటకు రెండో పోలింగ్ బూతు ఏర్పాటు చేయండి

**దండేపల్లి అక్టోబర్ 05 (వుదయం విలేకరి)**




దండేపల్లి మండలంలోని ముత్యంపేట గ్రామానికి రెండో పోలింగ్ బూతు ఏర్పాటు చేయాలని సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ముత్యంపేట సర్పంచ్ కుడిమేత తిరుపతి ఎంపిడిఓ జెఆర్ ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముత్యంపేట గ్రామంలో 1067 ఓట్లు ఉన్నాయని అందులో 300 పైచిలుకు ఓట్లు చింతపల్లి వాడకు చెందినవి కాగా వాళ్లు ఓట్లు వేయడానికి సుమారు మూడు కిలోమీటర్లు నడిచి రావడం ఇబ్బందికరంగా ఉన్న నేపథ్యంలో వారికి దగ్గరగా ఉండే విధంగా మరొక పోలింగ్ బూతు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

# విద్యార్థులు లెక్షరర్లతో "వనదర్శిని"

**దండేపల్లి: అక్టోబర్ 05 (వుదయం విలేకరి)**



వన్యప్రాణి వారోత్సవాలు (వైల్డ్ లైఫ్ వీక్) లో భాగంగా తాళ్లపేట అటవీ రేంజ్ లోని దండేపల్లి బీట్ లో దండేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మరియు లెక్షరర్లతో వనదర్శిని కార్యక్రమం నిర్వహించారు అటవీ శాఖ అధికారులు దండేపల్లి అటవీ ప్రాంతానికి విద్యార్థులను తీసుకెళ్లి అడవులు,వన్యప్రాణుల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో డీఆర్వో రాము,ఎఫ్ఎస్ఓ నరేష్, ఎఫ్బిఓలు కృష్ణ,నాగేందర్, భీమయ్య,బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

# వన్యప్రాణి సంరక్షణపై అవగాహన

**బెజ్జూర్ ( వుదయం ప్రతినిధి )**



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు రేంజ్ అటవీ శాఖ వన్యప్రాణి వారోత్సవాలలో భాగంగా బెజ్జూర్ అటవి శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వన్యప్రాణి సంరక్షణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి సప్యా బేగం వన్యప్రాణి డాక్యుమెంటరీ వీడియోలను ప్రదర్శించి, పర్యావరణ సమతుల్యతలు పులుల ప్రాముఖ్యతను వివరించారు. వన్యప్రాణుల సంరక్షణ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిని సునీత, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు హామీ

**అడవి శ్రీరాంపూర్‌కు గ్రంథాలయం మంజూరు.. సీసీ రోడ్లకు త్వరలో నిధులు**



**ముత్తారం,అక్టోబర్ 05(వుదయం ప్రతినిధి):**

అడవి శ్రీరాంపూర్ గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో అడవి శ్రీరాంపూర్ గ్రామ సర్పంచ్ కొట్టె అన్నపూర్ణ ఉపేందర్ మంత్రిని కలిసి గ్రామ సమస్యలు, అభివృద్ధి అవసరాలను వివరించారు.ఈ సందర్భంగా గ్రామంలో విద్యా, సామాజిక అభివృద్ధికి తోడ్పడేలా గ్రంథాలయాన్ని మంజూరు చేసినట్లు మంత్రి ప్రకటించారు. అలాగే గ్రామంలోని అంతర్గత రహదారుల అభివృద్ధి కోసం సీసీ రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులను త్వరలోనే విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.మంత్రి సానుకూలంగా స్పందించి గ్రామాభివృద్ధికి సహకారం అందించడంపై సర్పంచ్ కొట్టె అన్నపూర్ణ ఉపేందర్ కృతజ్ఞతలు తెలిపారు.మంత్రి సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనవేన భారత తిరుపతి,వార్డు సభ్యులు సాద కోమలత స్వామి,మాల్ల మహేందర్,యూత్ కాంగ్రెస్ నాయకులు కొట్టె విష్ణువర్ధన్,చొప్పరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్ నోటీసులు, విచారణలు పండుగకు ముందే పూర్తి చేయాలి

- ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయాదేవి
- అన్ని రికార్డులను రీకన్సైల్ చేసి నిర్ణీత కాలపట్టికను తప్పనిసరిగా పాటించాలి
- ఎక్కువ తొలగింపులు, చేర్పులు నమోదైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేకంగా పరిశీలించాలి
- ప్రతి క్లెయిమ్, అభ్యంతరంపై ఎస్ఓపీ ప్రకారం చర్యలు చేపట్టాలి
- రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి మినిట్స్ నమోదు చేయాలి
- పెద్దపల్లి ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతో కలిసి సమీక్ష




**పెద్దపల్లి, అక్టోబర్-05 (వుదయం ప్రతినిధి)**

ఎస్ఐఆర్–2026 ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న నోటీసులు, విచారణలను పండుగకు ముందే పూర్తి చేయాలని, నిర్ణీత కాలపట్టికను ఖచ్చితంగా పాటించాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయాదేవి అధికారులను ఆదేశించారు.సోమవారం పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతో కలిసి ఎస్ఐఆర్–2026 ప్రక్రియపై అధికారులతో ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయాదేవి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయాదేవి మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో అధికారులు చాలా మంచి పని చేస్తున్నారని అభినందించారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న నోటీసులు, విచారణలను పండుగకు ముందే పూర్తి చేయాలని సూచించారు. పండుగ సమయంలో సిబ్బందికి విధుల నిర్వహణలో ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్నందున, అప్పటిలోగా పెండింగ్ పనులన్నింటినీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన అన్ని రికార్డులను తప్పనిసరిగా రీకన్సైల్ చేయాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ సూచించారు. ప్రతి క్లెయిమ్, అభ్యంతరంపై కూడా నిర్దేశిత స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ) ప్రకారం చర్యలు చేపట్టాలని తెలిపారు. నిర్ణీత గడువులను ఎట్టి పరిస్థితుల్లోనూ అధిగమించకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ నెల చివరి వారంలో మరోసారి జిల్లాను సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రియలో పనుల పురోగతిని పరిశీలిస్తామని తెలిపారు. ఏయే పోలింగ్ కేంద్రాల్లో ఎక్కువ సంఖ్యలో ఓటర్ల తొలగింపులు, చేర్పులు నమోదయ్యాయో గుర్తించి, ఆయా పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రత్యేకంగా పరిశీలించాలని బి. బాల మాయాదేవి అధికారులను ఆదేశించారు. సంబంధిత వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన చోట్ల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి రాజకీయ పార్టీలతో అన్ని స్థాయిల్లో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ సూచించారు. ప్రతి సమావేశానికి సంబంధించిన మినిట్స్ కాపీలను తప్పనిసరిగా రికార్డుల్లో నమోదు చేసి భద్రపరచాలని తెలిపారు. అర్హులైన ఓటర్లను గుర్తించి ఓటర్ల జాబితాలో పొందుపరుస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో గుర్తించిన అన్ని అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు జారీ చేసి, వారి నుంచి అవసరమైన పత్రాలను సేకరిస్తున్నామని తెలిపారు. సేకరించిన పత్రాలు, వివరాలను పరిశీలించి తుది నివేదికలో పొందుపరుస్తున్నామని వివరించారు. ప్రస్తుతం బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల నుంచి అవసరమైన పత్రాలను సేకరిస్తున్నారని తెలిపారు. పత్రాలు అందుబాటులో లేని సందర్భాల్లో కూడా ఓటరు అర్హత కలిగి ఉన్నట్లయితే, నిబంధనలకు అనుగుణంగా అవసరమైన ఇతర పత్రాలను సమర్పించేలా వారికి సహకరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇంటింటి సర్వే సందర్భంగా 01.10.2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే అర్హులైన యువత నుంచి ఫారం–6 దరఖాస్తులను సేకరిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

బీఎల్ఓల సంప్రదింపు వివరాలను ఓటర్లకు విస్తృతంగా తెలియజేశామని, ఓటర్లు తమ సందేహాలు, దరఖాస్తులు, అవసరమైన పత్రాల సమర్పణకు సంబంధించి బీఎల్ఓలను సంప్రదించేలా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

మున్సిపల్ ప్రాంతాల్లో ఎస్ఐఆర్–2026 కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు వార్డు అధికారులు, ఇతర సిబ్బంది కూడా కార్యక్రమంలో భాగస్వాములై పనిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. బీఎల్ఓలకు అవసరమైన సహకారం అందిస్తూ, ఇంటింటి సర్వే, పత్రాల సేకరణ, ఓటర్ల సందేహాల పరిష్కారంలో క్షేత్రస్థాయిలో సహకరిస్తున్నారని వివరించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశలో నిబంధనలను పాటిస్తూ, పారదర్శకంగా పనులు చేపట్టాలని, అర్హులైన ఓటర్ల వివరాలు తుది జాబితాలో సక్రమంగా నమోదయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయాదేవి సూచించారు.

సమీక్ష సమావేశంలో ఆర్డీవోలు గంగయ్య, సురేష్, సంబంధిత ఎన్నికల అధికారులు, తహసీల్దార్లు, బీఎల్ఓలు, మున్సిపల్ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి



- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి)**

సోమవారం జిల్లా కలెక్టరేట్ లో కాన్ఫరెన్స్ హాల్ లో గోదావరి పుష్కరాలు 2027 పై జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు 2027ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు ధర్మపురి కోటిలింగాల తదితర పుష్కర ఘాట్ల వద్ద భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు జగిత్యాల జిల్లాలో గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తుల రాక భారీగా ఉండే అవకాశం ఉన్నందున రహదారులు ఘాట్లు తాగునీరు పారిశుధ్యం విద్యుత్ వైద్య సేవలు పార్కింగ్ భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తెలిపారు పుష్కర ఘాట్ల అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ధర్మపురి పుష్కర ప్రాంతంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి పలు శాఖలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని మొత్తం 226.41 కోట్ల రూపాయల మేర వివిధ శాఖల పనులకు నిధులు కేటాయించినట్లు తెలిపారు ఇందులో ఎండోమెంట్స్ ఇరిగేషన్ పీఆర్ఈడీ ప్రజారోగ్యం నీటి సరఫరా పారిశుధ్యం టూరిజం ఆర్ అండ్ బీ విద్యుత్ శాఖలకు సంబంధించిన పనులు వివరాలు సంబంధిత అధికారులు వివరించారు అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో బోర్నపెల్లి కమ్మునూరు చిత్రవేణి గూడెం గోదావరి పరివాహక ప్రాంతంలో కూడా గోదావరి పుష్కర స్నానాలకు వచ్చే ప్రజలకు భక్తులకు కావలసిన వసతులు పుష్కఘాట్లు రోడ్లు విద్యుత్ పనులను వేగవంతం చేయాలన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు 2027 ను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని పుష్కర ఘాట్లు రహదారులు పార్కింగ్ ప్రాంతాలు తాగునీరు పారిశుధ్యం విద్యుత్ వైద్య పోలీస్ తదితర ఏర్పాట్లను సమగ్రంగా చేపడుతున్నామని తెలిపారు పుష్కరాల సమయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు జిల్లాలోని ధర్మపురి వెల్గటూర్ మల్లాపూర్ ఇబ్రహీంపట్నం బీర్‌పూర్ రాయికల్ మండలాల్లోని పుష్కర ఘాట్లకు సంబంధించి ఇప్పటికే ఉన్న మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు అవసరమైన చోట కొత్త ఘాట్ల నిర్మాణం మరమ్మతులు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు ధర్మపురి కోటిలింగాల ప్రాంతాల్లో ఘాట్ల అభివృద్ధికి ఇరిగేషన్ శాఖ ద్వారా పనులు చేపడుతున్నామని ధర్మపురి వద్ద 470 మీటర్ల మేర కొత్త ఘాట్లు కోటిలింగాల వద్ద 210 మీటర్ల మేర కొత్త ఘాట్లకు సంబంధించిన పనులు మంజూరయ్యాయని తెలిపారు ధర్మపురి శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయం కోటిలింగాల ఆలయాల అభివృద్ధి పునరుద్ధరణ పనులకు ఎండోమెంట్స్ శాఖ ద్వారా చెరో 10 కోట్ల రూపాయల చొప్పున నిధులు మంజూరై పనులు ప్రారంభమైనట్లు తెలిపారు భక్తుల సౌకర్యార్థం ధర్మపురి మున్సిపాలిటీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి 15 కోట్ల రూపాయల మేర పనులు చేపడుతున్నామని అదేవిధంగా నీటి సరఫరా పారిశుధ్య సౌకర్యాల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు పుష్కరాల సమయంలో భారీగా తరలివచ్చే భక్తుల భద్రతకు అవసరమైన పోలీస్ బందోబస్తు వైద్య శిబిరాలు తదితర అంశాలకు కూడా ప్రభుత్వానికి బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా చేపట్టిన ప్రతి పనిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు భక్తులకు సురక్షితమైన సౌకర్యవంతమైన పుష్కర అనుభవం కల్పించడమే ప్రధాన లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు ఈ సమీక్ష లో జిల్లా అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ మెట్ పెల్లి ఆర్డీవో నర్సింహ రావు ధర్మపురి మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి పంచాయతీ రాజ్ రోడ్డు భవనాల శాఖ అధికారులు తహసీల్దార్ లు ఎంపిడివోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే...

- ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్
- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

**జగిత్యాల అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి)**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా తేది 5 10 2026 సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 8 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# 132 మంది లబ్ధిదారులకు రూ.1.32 కోట్ల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**తొర్రూరు అక్టోబర్ 5 (వుదయం ప్రతినిధి):**

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండలం, పెద్దవంగర మండలం, రాయపర్తి మండలాలకు చెందిన 132 మంది లబ్ధిదారులకు రూ.1,32,13,992 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తొర్రూరు మండలానికి చెందిన 46 మంది లబ్ధిదారులకు రూ.46,05,336, పెద్దవంగర మండలానికి చెందిన 64 మంది లబ్ధిదారులకు రూ.64,07,424, రాయపర్తి మండలానికి చెందిన 22 మంది లబ్ధిదారులకు రూ.22,02,552 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో కాకా (వెంకటస్వామి) జన్మదిన వేడుకలను నిర్వహించారు ఇట్టి జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని కాకా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోరాట యోధులు మాజీ కేంద్రమంత్రి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ మాజీ సభ్యులు కాకా వెంకటస్వామి జీవితం నేటి తరానికి ఆదర్శమని అన్నారు కాకా వెంకటస్వామి గూడు లేని నిరుపేదల గూడు కోసం పోరాడి గుడిసెలు వేయించి ఆయన ఇంటి పేరు గుడిసెల వెంకటస్వామిగా మార్చుకున్నారన్నారు కార్మిక ప్రజా సమస్యల పరిష్కారం కోసం పేద ప్రజల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి కాకా వెంకటస్వామి అని అన్నారు ఐదు సార్లు ఎంపీగా కేంద్ర మంత్రిగా పిసిసి అధ్యక్షులుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ కి ఎంతో పేరు తీసుకొచ్చారని ఆయన ఏ పదవి ఆ పదవికి వన్నెతెచ్చారని తెలిపారు దేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎంఏ నయీమ్ మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ కౌన్సిలర్ చిట్యాల లక్ష్మీనారాయణ రియాజ్ కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి నాయకులు దాసరి రాజశేఖర్ సంఘ లింగం మ్యాకల నర్సయ్య ఎడ్ల రమేష్ ఎంబైరి సత్యనారాయణ తెడ్డు విజయ్ కటుకం దివాకర్ వాసిద్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకునే ఉపాధ్యాయులు విద్యార్థులను పట్టించుకోకపోతే ఎలా

- కిడ్నాప్ గురైన విద్యార్థుల మనోవేదన ఆసుపత్రిలో చికిత్స
- విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తుల ఆరోపణ

**ఖానాపురం, అక్టోబర్ 5 (వుదయం ప్రతినిధి):**



విద్యార్థులను కంటికి రెప్పలా చూసుకునే ఉపాధ్యాయులే విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వస్తున్నారా రావట్లేదా ఎటు పోతున్నారు ఏం చేస్తున్నారు చదువుతున్నారా లేదా అనే విషయాలని పట్టించుకోకుండా ఉపాధ్యాయులు ఉండడం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు వారం నుంచి స్కూల్ కు రాకున్నా కనీసం ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా ఉపాధ్యాయులు పాఠశాలలో ఏం చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాలు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తెలిపినవి వివరాలు మండలంలోని వేపచెట్టుతండా గ్రామపంచాయతీ శివారు కోమటిపల్లితండాకు చెందిన విద్యార్థులు ఇద్దరు మండలంలోని మంగళవారిపేట ప్రభుత్వ హైస్కూల్ లోని 10వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు స్కూలుకు వెళ్లి వారం రోజులుగా ఇంటికి రాకుండా ఎటు వెళ్లారు తెలియకుండా ఉండడం కనీసం ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చిన దాఖలు లేవని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ, ఇంత నిర్లక్ష్యం వహిస్తున్న ప్రధానోపాధ్యాయులుపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కోరారు. ఇరువురు విద్యార్థులు కిడ్నాప్కు గురయ్యామని తెలుసుకొని మనస్థాపానికి గురై క్రిమిసంహారక మందు తాగి ఆసుపత్రిలో చావు బత్తుల మధ్య పోరాడుతున్నట్లు తల్లిదండ్రులు గ్రామస్తులు తెలుపుతూ ఇరువురి విద్యార్థులను కిడ్నాప్ చేసిన వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు తెలుపుతూ క్రిమిసంహారక మందు తాగిన గిరిజన బాలికలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు పలువురు గిరిజనులు గ్రామస్తులు తెలిపారు. ఇట్టి విషయాన్ని మంగళవారిపేట హై స్కూల్ హెచ్ఎం ను వివరణ కోరగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

# పాన్‌షాప్ బాలయ్య కుటుంబానికి పుట్ట మధూకర్ పరామర్శ



**మంథని, అక్టోబర్ 5: వుదయం ప్రతినిధి**

మంథని పట్టణంలోని పవర్‌హౌస్ కాలనీకి చెందిన బొజ్జ బానయ్య (పాన్‌షాప్ బాలయ్య) మృతి చెందగా, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కాలనీవాసి పెంటరిశ్రీనివాస్ అనారోగ్య సమస్యతో బాధపడుతున్నా శ్రీనివాసుని కలిసి ఆరోగ్య సమస్య గురించి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మాదాసి అనిల్ అంజిబాబు పుప్పాల తిరుపతి యాకూబ్ జావీద్ సెగ్గం దామోదర్ సుదర్శన్ చాంద్ భాషా తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి

**కోరుట్ల అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి)**

మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామ శాఖ అధ్యక్షులు సల్లూరి నారాయణ గౌడ్ సోదరుడు సల్లూరి రాజేష్ ఇటీవల మరణించగా సల్లూరి ఆంజనేయులు గౌడ్ మరణించగా వారి కుమారులు సల్లూరి శేఖర్ సల్లూరి రాజేష్ ల కుటుంబ సభ్యులను భారత రాష్ట్ర సమితి పార్టీ వేములవాడ నియోజకవర్గ సీనియర్ నాయకులు వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు ఈ పరామర్శలో తొంబర్రావు పేట్ సర్పంచ్ గంగా రెడ్డి సీనియర్ నాయకులు మిట్టపల్లి భూమారెడ్డి ఏలేటి తిరుపతి రెడ్డి మహమ్మద్ అజీమ్ గడ్డం జలేందర్ ఏడుమల తిరుపతి (లడ్డు) సావనపెల్లి శేఖర్ చిట్యాల రాజేందర్ బేతి రాజేందర్ బొప్పారపు రాములు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గడ్డం వెంకటస్వామి జయంతి

**ముత్తారం అక్టోబర్ 05(వుదయం ప్రతినిధి):**

ముత్తారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మాజీ కేంద్ర మంత్రి,దళిత నాయకుడు గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పలువురు అధికారులు,ఉద్యోగులు మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి సామాజిక న్యాయం,దళితుల అభ్యున్నతి కోసం విశేష కృషి చేశారని కొనియాడారు.ప్రజా సేవకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, సూపరింటెండెంట్ సురేష్,ఏపీఎం స్వరూప రాణి, ఏపీవో దయమని,రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజబాబు,ఐసిడిసి సూపర్వైజర్ స్వరూప,ఏఈవో తోపాటు ఇతర శాఖల అధికారులు,ఉద్యోగులు పాల్గొని గడ్డం వెంకటస్వామికి ఘన నివాళులర్పించారు.

# వేగంగా బతుకమ్మ ఘాట్ పనులు

**ముత్తారం,అక్టోబర్ 05(వుదయం ప్రతినిధి):**

గ్రామంలోని కోర్లకుంట చెరువు వద్ద బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని గ్రామ సర్పంచ్ పేగుడ తిరుమల కుమార్ తెలిపారు. సోమవారం నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ,తెలంగాణ ఆడబిడ్డల అతిపెద్ద పండుగ అయిన బతుకమ్మను మహిళలు సౌకర్యవంతంగా, భద్రంగా నిర్వహించుకునేందుకు ప్రత్యేకంగా ఘాట్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చెరువు వద్ద అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. బతుకమ్మ పండుగ నాటికి ఘాట్ నిర్మాణాన్ని పూర్తి చేసి మహిళలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు.గ్రామ అభివృద్ధిలో భాగంగా సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇస్తూ ఈ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు.



# వన్యప్రాణుల వేటగాడి అరెస్ట్





**జింకలను వేటాడి.. భాగాలను విక్రయించినట్లు ఎస్పీ వెల్లడి**

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 5:**

అక్రమంగా వన్యప్రాణులను వేటాడి జింకల మాంసం, కొమ్ములు, ఇతర భాగాలను విక్రయిస్తున్న నిందితుడిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. ఆదిలాబాద్ పట్టణంలోని పంజేశా ప్రాంతానికి చెందిన షోయబ్ అఫ్జల్(34) ప్లంబర్‌గా పని చేస్తున్నాడని ఎస్పీ తెలిపారు. తన సంపాదన జల్సాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో వన్యప్రాణులను వేటాడినట్లు విచారణలో వెల్లడైందన్నారు. గత ఏడాది ఆగస్టు 5న నిందితుడి ఇంట్లో సోదాలు నిర్వహించిన సమయంలో డబుల్ బ్యారల్ తుపాకీ, కత్తులు, జింక కొమ్ములు, జింకల తలలతో కూడిన కపాలాలు, టార్చ్‌లైట్, నల్లరంగు జాకెట్, మఫ్లర్, షూస్, బ్యాగ్, మూడు పెన్‌డ్రైవ్‌లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అప్పటి నుంచి నిందితుడు పరారీలో ఉన్నాడన్నారు. మహారాష్ట్రలోని ఘాటంజి అటవీ ప్రాంతానికి వెళ్లి జింకలను వేటాడినట్లు విచారణలో వెల్లడైందని ఎస్పీ తెలిపారు. వేటాడిన జింకలను అక్కడే కత్తులతో కోసి మాంసాన్ని విక్రయించేవాడని, కొమ్ములను హైదరాబాద్‌లో విక్రయిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయని భావించి వాటిని ఇంట్లో దాచుకున్నట్లు నిందితుడు వెల్లడించాడన్నారు. నిందితుడి ఇంట్లో ఆరు జింకల కపాలాలతో కూడిన కొమ్ములు, ఒక జత జింక కొమ్ములు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. వేటకు వెళ్లే సమయంలో హైదరాబాద్‌కు చెందిన కొందరు వ్యక్తులు కూడా తనతో వచ్చేవారని నిందితుడు వెల్లడించినట్లు చెప్పారు. ఈ వ్యవహారంలో మరెవరైనా నిందితులు ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

పోలీసులు తన కోసం గాలిస్తున్న విషయం తెలుసుకున్న నిందితుడు హైదరాబాద్‌తో పాటు మహారాష్ట్రలోని ఔరంగాబాద్, ఆర్వి, పుణె ప్రాంతాల్లో తిరుగుతూ పోలీసులకు చిక్కకుండా ఉన్నాడని ఎస్పీ తెలిపారు. అనంతరం ఆదిలాబాద్‌కు వచ్చి ఇంటి వద్ద ఉన్న సమయంలో పోలీసులు అతడిని అరెస్టు చేసినట్లు చెప్పారు. వేటకు ఉపయోగించిన సుజుకి బర్గ్‌మన్ స్ట్రీట్ మోటార్‌సైకిల్, నిందితుడు ఉపయోగించిన శాంసంగ్ డ్యుయోస్ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. వన్యప్రాణులను వేటాడటం, వాటి భాగాలను అక్రమంగా కలిగి ఉండటం, విక్రయించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. వన్యప్రాణుల సంరక్షణకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# స్నేహితుడి కుటుంబానికి చేయూత

**చిట్యాల: అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి)**



ఆపదలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు పదవ తరగతి 2006 బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రులు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన పెండెల ప్రవీణ్ తండ్రి సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషాదంలో ఉన్న ప్రవీణ్ కుటుంబాన్ని పరామర్శించిన ఆయన బాల్యమిత్రులు, కుటుంబానికి తమవంతు ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు పదవ తరగతి స్నేహితులంతా కలిసి రూ.20 వేల నగదును జమ చేసుకుని మృతుడి దశదినకర్మ సందర్భంగా స్వగ్రామమైన వెల్లంపల్లిలో బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఇలా, తమ బ్యాచ్ మిత్రబృందంలో ఆపదలో ఉన్న స్నేహితుల కుటుంబాలకు ఆర్థిక సహాయాలు అందజేయడం 15వ సారి అని తెలిపారు.

ఆపద సమయంలో తమ స్నేహితుల కుటుంబాలకు అండగా నిలవడం ద్వారా తమ మధ్య ఉన్న అనుబంధాన్ని, మానవీయతను చాటుకున్నారు.ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న స్నేహితులు కాలం గడిచినా తమ బంధాన్ని మరువకుండా కష్టకాలంలో తోడుగా నిలవడం పలువురి ప్రశంసలు అందుకుంది. స్నేహం అంటే కేవలం సంతోషాలను పంచుకోవడం మాత్రమే కాదని, కష్ట సమయంలో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన స్నేహబంధమని వారు చాటిచెప్పారు.ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు చింతల మహేందర్, మురహరి భానుచందర్, కట్కూరి కుమార్, పాశిగంటి మహేందర్, కలికోట లక్ష్మణ్, సిలివేరి రవీందర్, రాయిని శ్రీకాంత్, దూడపాక రాజేందర్, కప్పల రాజేష్, సిలివేరి రవీందర్, గుర్రపు రాజేందర్, రేణికుంట్ల రమాకాంత్, ఎండి చాంద్ పాషా పాల్గొన్నారు.

# ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు

**మంథని, అక్టోబర్ 5: వుదయం ప్రతినిధి**



మహానేత, మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి వేడుకలను మంథని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మాల మహానాడు పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పల పోచ మల్లయ్య, డివిజన్ అధ్యక్షుడు ఎడ్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశం, తెలంగాణ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను నాయకులు, కార్యకర్తలు స్మరించుకున్నారు. పేదలు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వెంకటస్వామి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పూరి వేణు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు

వుదయం



## స్కావెంజర్ల పెండింగు వేతనాలు చెల్లించాలి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం దేవేందర్**



**భూపాలపల్లి అక్టోబర్ 5 వుదయం ప్రతినిధి.**

ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లకు పెండింగ్ లో ఉన్న 8 నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలని, సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా సిఐటియు నాయకులు గుర్రం దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థుల మల,మూత్ర విసర్జనలను పరిశుభ్రం చేస్తూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం పనిచేస్తున్న స్వీపర్ల జీవితాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న ధోరణి సరైంది కాదని విమర్శించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు కావొస్తున్న వేతనాలు చెల్లించక పోవడం దుర్మార్గమన్నారుస్వీపర్ కార్మికుల వేతనాల పట్ల బాధ్యతారహితంగా వ్యవహరిస్తుపాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్ కార్మికులకు వారి ఖాతాలో నేరుగా నగదు జమ చేయాలని అన్నారు సంవత్సరాల తరబడి పనిచేస్తున్నప్పటికీ స్వీపర్ కార్మికులకు పని భద్రత,కనీస వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.10 నెలలకు మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు . ప్రభుత్వ పాఠశాల స్వీపర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించి ఉదయం నుండి రాత్రి వరకు పని చేయించుకుంటున్నప్పుడు వారికి సక్రమంగా వేతనాలు ఇవ్వాలి పాఠశాలకు సంబంధం లేని పనులు చేయిస్తూ, ప్రశ్నిస్తే వేరే వాళ్ళని పెట్టుకుంటామని బెదిరిస్తున్నారని తెలిపారు. పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వాలని, కార్మికుల ఖాతాలో నేరుగా వేతనాలు జమ చేయాలని,పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా స్వీపర్ కార్మికులకు వేతనాలు పెంచాలని, స్వీపర్లకు ప్రత్యేకంగా ఐడెంటి కార్డులు మంజూరు చేయాలని, సంవత్సరం మొత్తం వేతనం ఇవ్వాలని, డీఈవో తక్షణమే ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి స్వీపర్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కి అందజేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే స్వీపర్ లకు వేతనాలు అందజేసే విధంగా చర్యలు తీసుకుంటామని, ఇతర సమస్యలపై అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బచ్చల సారయ్య లక్ష్మి రవి శ్రీకాంత్ రాజమౌళి రమస్వామి సుందర్ స్వరూప శ్రీలత సుశీల తదితర స్కావెంజర్లు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

- ఎలక్టోరోల్ అబ్జర్వర్ బాల మాయ దేవి
- అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలి
- బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి నోటీసులు, దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి
- ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి
- హెల్ప్‌డెస్క్‌ల వద్ద ఓటర్ల సందేహాలను నివృత్తి చేసి అవసరమైన సహకారం అందించాలి
- సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌ను పరిశీలించిన ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి,(సుల్తానాబాద్) అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి)**

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హెల్ప్‌డెస్క్‌ల ద్వారా అవసరమైన సమాచారం, సహకారం అందించాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాల మాయ దేవి సూచించారు. సోమవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) హెల్ప్‌డెస్క్‌ను ఎన్నికల రోల్ అబ్జర్వర్ బాల మాయ దేవి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా హెల్ప్‌డెస్క్‌లో ఓటర్లకు అందిస్తున్న సేవలు, స్వీకరిస్తున్న దరఖాస్తులు, నోటీసుల పరిశీలన, అవసరమైన పత్రాల వివరాలను వారు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలక్టోరోల్ అబ్జర్వర్ బాల మాయ దేవి మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. హెల్ప్‌డెస్క్‌ల వద్దకు వచ్చే ఓటర్లకు దరఖాస్తుల విధానం, అవసరమైన పత్రాలు, నోటీసులకు సంబంధించిన అంశాలపై స్పష్టమైన సమాచారం అందించాలని తెలిపారు. ఓటర్ల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. హెల్ప్‌డెస్క్‌ల వద్ద ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల స్వీకరణ, అవసరమైన పత్రాలు, దరఖాస్తుల స్థితిగతులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. హెల్ప్‌డెస్క్‌కు వచ్చే ప్రతి ఓటరుకు సిబ్బంది సహకారం అందించి, వారి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు.ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశను నిబంధనల ప్రకారం పూర్తి చేస్తూ, ఓటర్ల హక్కులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు, బీఎల్ఓలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, నిబంధనలకు అనుగుణంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి నోటీసుల పరిశీలన, సంబంధిత పత్రాల స్వీకరణ, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిశీలించి పరిష్కరించాలని, ఎలాంటి దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. నోటీసులు జారీ చేసిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన పత్రాలను సేకరించి నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలని సూచించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసులపై బీఎల్ఓలు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. నోటీసులు అందుకున్న ఓటర్లను కార్యాలయాలకు పిలిపించకుండా సాధ్యమైనంత వరకు వారి ఇళ్ల వద్దనే వివరాలను పరిశీలించి, అవసరమైన పత్రాలను సేకరించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న నోటీసుల పరిష్కారంపై ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీఓ బి. గంగయ్య, సుల్తానాబాద్ తహసీల్దార్ బషీరుద్దీన్, సంబంధిత ఎన్నికల అధికారులు, బీఎల్ఓలు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల



- ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- రెండున్నర ఏళ్లలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.70 కోట్లు ఖర్చు చేశాం
- గత ప్రభుత్వంలో 10 ఏళ్లు పాఠశాలల అభివృద్ధికి నోచుకోలేదు
- రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి, అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి)**

ఎలిగేడు మండలం రాములపల్లి వద్ద రూ. 200 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను సంబంధిత అధికారులు మరియు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన గౌరవ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ... కుల మత బేధాలు లేకుండా అన్ని కులాలు, అన్ని మతాలు ఒకే వేదికపై పెద్ద ఎత్తున విద్యాభ్యాసం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రతి నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాను శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత రెండున్నర సంవత్సరాలలో పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి 70 కోట్లు నిధులు మంజూరు చేసి పాఠశాల భవనాలు, మరుగుదొడ్లు ప్రహరీ గోడలు నిర్మించడం జరిగిందని, గత ప్రభుత్వంలో 10 ఏళ్లు పరిపాలన చేసిన అప్పటి ఎమ్మెల్యే ప్రభుత్వ స్కూళ్లను ఏ మాత్రం పట్టించుకోకుండా తన ప్రైవేటు పాఠశాలలపైనే దృష్టి పెట్టారని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు గారు విమర్శించారు. ఈ సందర్భంగా ఎలిగేడు మండలంలోని రామునిపల్లెలో రూ.200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలను సోమవారం రోజున స్థానిక నాయకులతో కలిసి పరిశీలించడం జరిగిందని అన్నారు. మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నారు అని అన్నారు. అందులో భాగంగా రామునిపల్లెలో ఇంటర్నేషనల్ స్కూల్కు దీటుగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం జరుగుతుందని 2560 మంది పిల్లలకు విద్య అందించడంతోపాటు హాస్టల్, ప్లే గ్రౌండ్, డైనింగ్ హాల్ నిర్మించడం జరుగుతుంది అన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులకు మంచి విద్యతో పాటు పౌష్టికారమైన ఆహారం అందించేందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వేలాది కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో నర్సరీ ఎల్ కేజీ చదివే పిల్లలకు 30 వేల నుంచి 40 వేలు సంవత్సరానికి ఖర్చు చేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ఉపాధ్యాయులు కూడా నిష్ణాతులై బీఈడీ పట్టాలు పొంది ఉంటారని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని, సీఎం రేవంత్ రెడ్డి పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పాఠశాలల అభివృద్ధికి కోట్లాది రూపాయలు నిధులు ఖర్చు చేస్తూ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలకు విద్యా విధానంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పన ధ్యేయంగా సీఎం అహర్నిశలు కృషి చేస్తున్నారు అన్నారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, మండల పార్టీ అధ్యక్షులు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో కోరుట్ల నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన కల్వకుంట్ల కుటుంబం



**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల నియోజకవర్గంలో గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కల్వకుంట్ల కుటుంబం నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేసిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు కాంగ్రెస్ పార్టీ హయాంలో దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తో తనకున్న సన్నిహిత సంబంధాలతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశాడని ముఖ్యంగా విద్యా వ్యవస్థను ఒక ఉన్నత స్థాయికి తీసుకెళ్లే ఆలోచనతో కోరుట్ల పట్టణానికి పశు వైద్య కళాశాల తో పాటు పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయించారన్నారు సోమవారం కోరుట్ల పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించిన జువ్వాడి కృష్ణారావు కళాశాలలోని తరగతి గదులను వంటగదిని హాస్టల్ భవనాలను కళాశాల పరిసరాలను పరిశీలించారు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా భోజనంలో నాణ్యత ను పరిశీలించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ 2008లో కోరుట్ల పట్టణానికి ఈ కళాశాల మంజూరు అయిందని ఇప్పటి వరకు 1100 మంది విద్యార్థులు ఇందులో చదువుకొని ఉత్తీర్ణత పొంది ప్రయోజకులయ్యారని అన్నారు ప్రస్తుతం ఈ కాలేజీలో 420 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు కొత్తగా ఏఎంటి కోర్సు మంజూరు చేసిందని ఇందు కోసం 60 మంది విద్యార్థులు ఇట్టి కోర్సులో చేరారన్నారు ఈ కోర్సు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి వివేక్ వెంకటస్వామి కి కృతజ్ఞతలు తెలిపారు భవిష్యత్తులో కళాశాల అభివృద్ధి కోసం అవసరమైన నిధులు మంజూరు చేయించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షులు ఎంఏ నయీమ్ వెంకటాపూర్ సర్పంచ్ ద్యాగ గంగాధర్ చిట్టిబాబు నర్సయ్య రాజేష్ మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం వేణుగోపాల్ నాయకులు ఎడ్ల రమేష్ వాసిద్ తెడ్డు విజయ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడులు ఏలేటి మహిపాల్ రెడ్డి గడ్డం లక్పతి రెడ్డి పల్లపు అశోక్ ఖయ్యూం రాజు సుమన్ కళాశాల బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ డిసిసి అధ్యక్షులు నందయ్య లను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నూతన కార్యవర్గం

**జగిత్యాల అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి)**



జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ కొలుగూరి దామోదర్ రావు నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య లను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నూతన కార్యవర్గ సభ్యులు రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేయాలని ఆకాంక్షించారు రానున్న ఎల్నినో ప్రభావం దృష్ట్యా రైతులు ఆరుతడి పంటలు సాగు చేసే విధంగా చొరవ చూపాలన్నారు జగిత్యాల ప్రాంతం ఉత్తర తెలంగాణకు మొదటి కాడ కేంద్రంగా ఉన్నదని నాలుగు జిల్లాలకు ఇక్కడ సాగు నీటి సంబంధించి ఉన్నత స్థాయి అధికారులు ఇక్కడ కార్యాలయాలు ఉండేవని అన్నారు గతంలో ఉన్నతాధికారులు సైతం చలిగల్ వాలంటరీ వ్యవసాయ క్షేత్రంలో శిక్షణ పొందిన వారిని అన్నారు జగిత్యాల ప్రాంతం వ్యవసాయానికి ప్రసిద్ధి చెందినదని రైతుల సంక్షేమం అభివృద్ధి కోసం నూతన పాలవర్గ సభ్యులు కృషి చేయాలన్నారు ఎల్ నీ నో ప్రభావం వల్ల వర్షాలు తగ్గాయని కరెంటు ఉత్పత్తి సైతం తగ్గిందని రైతులు ఆలోచన చేయాలని కోరారు రైతుల పక్షాన ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలిపారు

ఈ కార్యక్రమంలో చైర్మెన్ కొలుగూరి దామోదర్ రావు డైరెక్టర్ లు అదరవేని రాజయ్య మంచాల మల్లేశం నట్టి వెంకటేశం బల్లని సారయ్య రేగుంట దుబ్బవ్వ పునుగోటి పురుషోత్తం రావు నీరటి గంగారెడ్డి జుంబర్తి శంకర్ బొల్లె గంగయ్య కేతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి నాగిరెడ్డి గంగారెడ్డి చమిల్ల మంజుల ఏఎంసి చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి

సమీండ్ల శ్రీనివాస్ నక్కల రవీందర్ రెడ్డి మహేశ్వర్ రావు అంకం సతీష్ సేవాదల్ అధ్యక్షులు ముకేష్ ఖన్నా బొడ్డు దామోదర్ మల్లారెడ్డి ఆనంద్ రెడ్డి రమణారావు నలువాల సురేష్ జయరామ్ సురేష్ దుమాల రాజ్‌కుమార్ మహేష్ శ్రీకాంత్ నరేష్ మల్లేష్ హరీష్ మహేష్ రాజేందర్ రాజశేఖర్ రెడ్డి జిల్లా రవీందర్ రాజీరెడ్డి జిల్లా మండల సర్పంచుల ఫోరం బొలిశెట్టి గంగారెడ్డి కట్ట రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## పండుగలు, వివాహాల సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని పూల సాగుపై రైతులు దృష్టి సారించాలి



**పెద్దపల్లి, అక్టోబర్ 5 (వుదయం ప్రతినిధి)**

ప్రస్తుతం నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులు, రానున్న పండుగలు మరియు వివాహాల సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని జిల్లాలోని రైతులు తక్కువ నీటి వినియోగంతో సాగు చేయగల పూల పంటల వైపు దృష్టి సారించాలని జిల్లా ఉద్యానవన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన అధికారి జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామానికి చెందిన రైతు శ్రీ కుంట రాజిరెడ్డి సాగు చేస్తున్న రెండు ఎకరాల బంతి పూల తోటను సందర్శించి, పంట సాగు విధానం, నీటి వినియోగం, పంట పరిస్థితి తదితర అంశాలను పరిశీలించారు. పండుగలు మరియు రానున్న వివాహాల సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని బంతి సాగు ద్వారా రైతు మంచి ఆదాయం పొందే అవకాశాలను ఆయన వివరించారు. చిన్న, సన్నకారు రైతులు తమ భూమి పరిమాణం మరియు అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో పెట్టుకుని వరి సాగుకు ప్రత్యామ్నాయంగా పూల పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ నీటితో పంటను పొందడమే కాకుండా, విడతల వారీగా పూలను కోసి మార్కెట్‌కు తరలించడం ద్వారా నిరంతర ఆదాయం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో అధిక నీటి అవసరం ఉన్న వరి సాగును తగ్గించి, తక్కువ నీటితో సాగు చేయగల ఉద్యాన పంటలను ప్రోత్సహించడం ద్వారా నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని తెలిపారు. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో బంతి, చామంతి, గులాబీ, మల్లె తదితర పూల పంటల సాగుకు ఎకరానికి రూ.8,000 వరకు రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా డ్రిప్ ఇరిగేషన్‌కు కూడా ప్రభుత్వ రాయితీ అందుబాటులో ఉందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు పూల సాగుకు సంబంధించి సాగు ప్రణాళిక, రకాలు, నాటే సమయం, నీటి యాజమాన్యం, పురుగు–తెగుళ్ల నివారణ మరియు మార్కెటింగ్ అంశాలపై సమీప ఉద్యానవన అధికారులను సంప్రదించి శాస్త్రీయ పద్ధతుల్లో పూల సాగు చేపట్టి మంచి ఆదాయం పొందాలని పండుగలు, వివాహాల సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని పూల సాగుపై రైతులు దృష్టి సారించాలి .

## గ్రామీణ రోడ్లు నిర్మించాలి : మారపెల్లి రామచంద్ర రెడ్డి

**హసన్ పర్తి అక్టోబర్5 (వుదయం ప్రతినిధి):**




మండల కేంద్రంలోనీ గ్రామాల్లో రహదారుల నిర్మాణ పనుల పై హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిషత్ లో చేపట్టిన ప్రజావాణిలో అధికారుల దృష్టికి బిజెపి నాయకులు తీసుకెళ్లారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం రామచంద్రారెడ్డి, వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు కరుణాకర్, బీజేపీ సీనియర్ నాయకులు ప్రజావాణిలో ఎంపీడీఓ సుమనవాణి కి వినతి పత్రాన్ని సమర్పించారు. మండల పరిధిలోనీ వంగపహడ్ నుండి మల్లారెడ్డిపల్లి వరకు తార్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని, మల్లారెడ్డిపల్లి నుండి సూదన్ పల్లికి వెళ్లే దారిలో సత్వరంగా బ్రిడ్జి నిర్మించి వినియోగంలోకి తేవాలని, రెడ్డిపురం వెళ్లే రహదారిలో, సీతానాగారం నుండి వంగపహడ్ మధ్య తార్ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసి తక్షణమే పనులు ప్రారంభించాలని కోరారు. దీంతోఎంపీడీఓ స్పందిస్తూ సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ... ప్రజావాణిలో వివిధ సమస్యల పై తొమ్మిది దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వీటీని పరిశీలించి రెండు జీడబ్ల్యూఎంసీకి, ఐదు రెవెన్యూకి, ఒకటి ఎంపీఓకి, ఒకటి ఆర్ అండ్ బీ శాఖల పంపిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజావాణిలో వివిధ శాఖలకు చెందిన 24 మంది అధికారులు హాజరయ్యారని పేర్కొన్నారు.



## 31 ఆవులతో వెళ్తున్న కంటైనర్ పట్టివేత

**గోశాలకు తరలించిన మంథని పోలీసులు**

**మంథని, అక్టోబర్ 5: వుదయం ప్రతినిధి**

మంథని పోలీస్‌స్టేషన్ పరిధిలో 31 ఆవులతో వెళ్తున్న కంటైనర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాటారం, బోర్లగూడెం, రెడ్డిపల్లి ప్రాంతాల నుంచి ఆవులను సేకరించి హైదరాబాద్‌లోని స్లాటర్‌హౌస్‌కు తరలిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు తనిఖీలు నిర్వహించి కంటైనర్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన ఆవులను మంథని మండలం బట్టుపల్లి గ్రామంలోని కపిల గోశాలకు తరలించారు. కొన్ని ఆవులు నీరసంగా ఉండటంతో వాటికి గోశాల నిర్వాహకులు సంరక్షణ అందిస్తున్నారు. ఎస్ఐలు సందీప్‌కుమార్, శ్రీనివాస్, పోలీసు సిబ్బంది అన్వేష్, అనిల్, శ్రీకాంత్, శంకర్ తదితరులు ఈ చర్యలో పాల్గొన్నారు. బట్టుపల్లి సర్పంచ్ భూగొండ రవి, గోశాల నిర్వాహకులు గొట్టం రాజు, సమ్మన్న తిరుపతి తదితరులు ఆవుల సంరక్షణను పర్యవేక్షిస్తున్నారు. ఆవులను సురక్షితంగా కాపాడిన పోలీసులను స్థానికులు అభినందించారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి

**కోరుట్ల అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి)**

భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ న్యాయవాది కాటిపల్లి శ్రీపాల్ రెడ్డి మామ సురకంటి నారాయణ రెడ్డి సురకంటి జలపతి రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను భారత రాష్ట్ర సమితి పార్టీ వేములవాడ నియోజకవర్గ సీనియర్ నాయకులు వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు ఈ పరామర్శలో సీనియర్ నాయకులు సుధవేణి భూమేష్ బొడ్డు మల్లయ్య మహమ్మద్ నజీర్ మునుగురి వినోద్ కాటిపల్లి మల్లారెడ్డి అల్లకొండ గంగాధర్ కాటిపల్లి భూమయ్య మల్లారెడ్డి కమ్మరి గంగాధర్ తునికి నవీన్ గోడిశెల రాజు ఎర్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సౌకర్యార్థం రహదారుల శుభ్రత

**ముత్తారం, అక్టోబర్ 05(వుందాయం ప్రతినిధి):**

ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో ప్రజల సౌకర్యార్థం రహదారుల శుభ్రత కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు.సర్పంచ్ పేగుడ తిరుమల కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలను సిబ్బందితో తొలగించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రహదారుల వెంట పెరిగిన పిచ్చిమొక్కల కారణంగా వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.గ్రామంలో పరిశుభ్రతతో పాటు ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

## బిజెపి కిసాన్ మోర్చా నిజామాబాద్ జగిత్యాల జిల్లాల ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర

**కోరుట్ల అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి)**



నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ సూచన మేరకు సైకిల్ యాత్ర చేపట్టిన నిజామాబాద్ జగిత్యాల జిల్లాల కిసాన్ మోర్చాల అధ్యక్షులు పాత్కూరి తిరుపతిరెడ్డి బద్దం తిరుపతిరెడ్డి నా ఆధ్వర్యంలో 9వ రోజు పూర్తి చేసుకుని కోరుట్ల పట్టణానికి విచ్చేసిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోడిపెల్లి గోపాల్ రెడ్డి కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక నంది చౌరస్తా వద్ద వారికి స్వాగతం పలికారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ వై అనుప్ రావు ఆయన సతీమణి ఐఎంఏ రాష్ట్ర వైద్య మహిళా విభాగం చైర్ పర్సన్ డాక్టర్ స్వీటీ అనుప్ లు పాల్గొని వారిని సన్మానించారు ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ బిజెపి అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ గారికి పూలమాలలతో సత్కరించి పాదాభివందనం చేశారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చేతకాన్ని మోసపూరితమైన దొంగ హామీలతో గద్దెనెక్కిన ఈ కాంగ్రెస్ మెడలు వంచన మా హక్కులను మేము సాధించుకుంటామని రైతులకు ఇస్తామన్న హామీలు ఇచ్చేవరకు అవసరమైతే అసెంబ్లీ దాకా కూడా సైకిల్ యాత్ర చేపడతామని తెలిపారు రైతు లేనిదే రాజ్యం లేదు అని రైతు బాగుంటేనే రాష్ట్రం రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బిజెపి కార్యదర్శి సుధవేణి మహేష్ ఎండోమెంట్ కన్వీనర్ మాడవేణి నరేష్ కిసాన్ మోర్చా అధ్యక్షులు మామిడి మల్లేష్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్ మ్యాకల గణేష్ ఉపాధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ మైదం సత్యనారాయణ కార్యదర్శి ఒల్లోజి నగేష్ భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షులు బ్రహ్మ సంతోష్ రెడ్డి దళిత మోర్చా అధ్యక్షులు బెక్కం అశోక్ దామ శ్రావణ్ బలరాం భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీ హాస్టల్స్

**హాస్టల్స్ వార్డెన్స్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి**

**భూపాలపల్లి అక్టోబర్ 5 వుదయం ప్రతినిధి.**



ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామా శివారులో రామప్ప కాలనీలో ఉన్నటువంటి మెడికల్ కాలేజ్ లో చదువుతున్న విద్యార్థుల బాయ్స్ అండ్ గర్ల్స్ హాస్టల్స్ ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు విష్ణువర్ధన్ కార్తీక్ మాట్లాడుతూ.. గత 16 రోజులుగా విద్యార్థులు ఫుడ్ సమస్యలు ఎదుర్కొంటున్నా రు అన్నారు అక్కడ ఉన్నటువంటి కాంట్రాక్ట్ వారు నాణ్యమైన భోజనం పెట్టని యెడల విద్యార్థులను బెదిరింపులకు గురి చేస్తున్నారు అన్నారు విద్యార్థులు ఆ కాంట్రాక్టర్లు వద్దనడంతో కాంట్రాక్ట్ ని తొలగించడం జరిగింది. కానీ ఇప్పటికీ గత 16 రోజులుగా కొత్త కాంట్రాక్టును తీసుకురానటువంటి పరిస్థితి ఉన్నది కావున విద్యార్థులందరూ వారి సొంత డబ్బుతో బయట ఇప్పటికీ 16 రోజులుగా తింటున్నారు సందర్శించి వారి సమస్యల అధ్యయనం చేయడం జరిగింది ఉన్నటువంటి కేర్ టేకర్ తో మాట్లాడడం జరిగింది వార్డెన్ మేడం కానీ సార్ కానీ బాయ్స్ అండ్ గర్ల్స్ హాస్టల్లో లేకపోవడం మరియు విద్యార్థుల సమస్యలపై వారు దృష్టి కేంద్రీకరించకపోవడం పెద్ద లోపం గా ఉంది వెంటనే ఉన్నటువంటి అధికారులు ఆ యొక్క కళాశాల హాస్టల్ వార్డెన్స్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. తక్షణమే యొక్క సమస్యల పైన జిల్లా కలెక్టర్ స్పందించాలని అని వారు అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి డివిజన్ కమిటీ సభ్యులు అఖిల్,అజయ్ సంతోష్,రాజకుమార్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులు అక్టోబర్ 9న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్**

**పెద్దపల్లి, అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి)**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 9వ తేదీ శుక్రవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. KK Enterprises సంస్థలో మొత్తం 40 ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని, ఇందులో సోలార్ ఫిట్టింగ్ టెక్నీషియన్లు 10 పోస్టులు, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్/సేల్స్ ఆఫీసర్స్ 30 పోస్టులు ఉన్నాయని తెలిపారు. ఈ ఉద్యోగాల పని ప్రదేశం పెద్దపల్లి ప్రాంతంలో ఉంటుందని పేర్కొన్నారు. సోలార్ ఫిట్టింగ్ టెక్నీషియన్ పోస్టులకు మెకానికల్/ఎలక్ట్రికల్ బ్యాక్‌గ్రౌండ్ కలిగిన పురుష అభ్యర్థులు అర్హులని, ఎంపికైన వారికి నెలకు రూ.15,000 వేతనం అందజేస్తారని తెలిపారు.సేల్స్ ఎగ్జిక్యూటివ్స్/సేల్స్ ఆఫీసర్స్ పోస్టులకు ఎస్ఎస్‌సీ/ఇంటర్/డిగ్రీ/ఎంబీఏ విద్యార్హతలు కలిగిన పురుషులు, మహిళలు అర్హులని, ఎంపికైన వారికి నెలకు రూ.20,000 వేతనం అందజేస్తారని జిల్లా ఉపాధి కల్పనాధికారి తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు అక్టోబర్ 9వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు తమ అప్‌డేటెడ్ సీవీ/రెజ్యూమ్, విద్యార్హతల జిరాక్స్ కాపీలు, అప్‌డేటెడ్ ఆధార్ జిరాక్స్, అనుభవ ధ్రువీకరణ పత్రం (ఉంటే)తో సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం (IDOC) మొదటి అంతస్తులోని రూమ్ నంబర్ 233, పెద్దకల్వల, పెద్దపల్లిలోని జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయానికి హాజరై తమ పేర్లను నమోదు చేసుకోవాలని , మరిన్ని వివరాలకు 8985336347, 8121252443 నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## సౌందర్య లహరి గ్రూప్ సభ్యులచే సామూహిక పారాయణం

**కోరుట్ల అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి)**



కోరుట్ల పట్టణంలో గల సంతోషిమాత దేవాలయంలో సోమవారం కొండూరి పద్మావతి గురువుల ఆశీర్వాదంతో అడ్మిన్ బొడ్డు పుష్పలత నిర్వహణలో సౌందర్య లహరి గ్రూపు సభ్యులకు సౌందర్యలహరి దుర్గా సప్త స్లోకి శివానందలహరి పారాయణం మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో చేపట్టారు ఈ కార్యక్రమంలో సౌందర్యలహరి గ్రూప్ సభ్యులు జక్కుల లలిత ఆకేల లక్ష్మి ఆకుల లావణ్య జిల్లా సునీత దురిశెట్టి వసంత గట్ల భాగ్యలక్ష్మి కడకుంట్ల లీలావతి ఇసుక శైలజ పోలే హిమబిందు సుమన నాగలక్ష్మి ఆడెపు శశికళ ఆకుల లావణ్య చిప్ప స్వరూప ఎక్కల్ దేవి జ్యోతి పుట్టవర్తిని పద్మ అంకం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వుదయం



# జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాలు పటిష్టంగా అమలు చేయాలి

- ఆహార వ్యాపార సంస్థల లైసెన్సులు నాణ్యత ప్రమాణాలపై నిరంతర తనిఖీలు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

**జగిత్యాల అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి)**

జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాలను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సంబంధిత అధికారులతో కలెక్టరేట్ లో మిని సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు పాఠశాలలు రెసిడెన్షియల్ హాస్టళ్లలో చిన్నారులకు నాణ్యమైన సురక్షితమైన ఆహారం అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు అదే విధంగా హోటళ్లు రెస్టారెంట్లు టిఫిన్ సెంటర్లు స్ట్రీట్ ఫుడ్ మెస్ లలో ఆహార నాణ్యత పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా నిరంతరం తనిఖీలు నిర్వహించాలని నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు కిరాణా దుకాణాలు సూపర్ మార్కెట్లలో ఆహార పదార్థాల నాణ్యత గడువు తేదీలు నిల్వ విధానాన్ని పరిశీలించాలని ప్రజలకు అందించే తాగునీటి శుభ్రత నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని జిల్లాలో ఆహార భద్రతను మరింత పటిష్టం చేసేలా సమగ్ర చర్యలు చేపట్టాలని ఆదేశించారు అంగన్వాడీ కేంద్రాలు పాఠశాలలు రెసిడెన్షియల్ హాస్టళ్లలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా చూడాలని చిన్నారులకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు వంటశాలల పరిశుభ్రత ఆహార పదార్థాల నిల్వ వంట ప్రక్రియ తాగునీటి నాణ్యత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు హోటళ్లు రెస్టారెంట్లు స్ట్రీట్ ఫుడ్ టిఫిన్ సెంటర్లు మెస్ లలో ఆహార నాణ్యత పరిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని తెలిపారు నిబంధనలు ఉల్లంఘిస్తూ నాణ్యత లేని ఆహారాన్ని విక్రయించే సంస్థలపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు కిరాణా దుకాణాలు సూపర్ మార్కెట్లలో విక్రయించే ఆహార పదార్థాల నాణ్యత గడువు తేదీలు నిల్వ విధానం ప్యాకేజింగ్ తదితర అంశాలను పరిశీలించాలని ఆదేశించారు నాణ్యతా ప్రమాణాలు పాటించని ఆహార పదార్థాల విక్రయాలను నిరోధించి నిబంధనలు ఉల్లంఘించే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రజలకు



అందించే తాగునీటి శుభ్రత నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు నీటి వనరులు సరఫరా వ్యవస్థలు తాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు జిల్లాలో ఆహార భద్రతను మరింత పటిష్టం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని సమగ్ర కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచించారు ఆహార భద్రత నిబంధనలపై వ్యాపార సంస్థల నిర్వాహకులకు ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనల అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు ఈ జిల్లా అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష డిపివో మదన్ మోహన్ డిడబ్ల్యూఓ భాస్కర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు దిశా నిర్దేశం చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**కోరుట్ల అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల మండలంలోని పైడిమడుగు అయిలాపూర్ యూసుఫ్ నగర్ గ్రామాల్లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సోమవారం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సందర్శించారు ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులతో ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడారు విద్యార్థుల చదువు పాఠశాలలో విద్యా వాతావరణం వారికి అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమని ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదవాలని సూచించారు పరీక్షలకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధమై మంచి మార్కులు సాధించాలని తెలిపారు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ చదువుతో పాటు క్రమశిక్షణ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ సూచించారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు



మెంబర్లు గ్రామ ప్రముఖులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- పలు సమస్యలపై వినతుల స్వీకరణ
- రెవెన్యూ డివిజన్ అధికారి ఎల్ జీవాకర్ రెడ్డి
- ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య 4

**కోరుట్ల అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి)**

ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ డివిజన్ అధికారి ఎల్ జీవాకర్ రెడ్డి అధికారులను ఆదేశించారు సోమవారం కోరుట్ల ఆర్డిఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డిఓ ఎల్ జీవాకర్ రెడ్డి డివిజన్ పరిధిలో గల వివిధ మండలాల తహసిల్దార్ తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను స్వీకరించారు ఈ సందర్భంగా ఆర్డీఓ ఎల్ జివాకర్ రెడ్డి మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్లోని వివిధ మండలాల నుండి ప్రజల సమస్యలు విన్నవించుకోవడానికి ప్రజావాణికి వస్తారని అధికారులు వారి శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా తేదీ 5 10 2026 సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం నాలుగు ఫిర్యాదులు వినతులు వచ్చాయని అందులో



రెవెన్యూ 2 మున్సిపల్ శాఖ 1 డి ఎల్ పి ఓ ఒకటి వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు ఇట్టి ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల 30 నిముషాల నుండి 1 గంట 30 నిమిషాల వరకు జరుగును ఇట్టి కార్యక్రమములో డివిజన్ స్థాయి అధికారులు డిఎల్పిఓ డివై డిఎంహెచ్వో ఏడిఏ డి ఈ ఎలక్ట్రిసిటీ సిడిపిఓ డిఈ ఆర్ అండ్ బి డి ఈ ఈ ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ హౌసింగ్ ఏడీఈ టిజిఎన్పిడిసిఎల్ డిటిడిఓ హెచ్ డబ్ల్యు ఓ ఏఈఈ ఇరిగేషన్ హెచ్ఈఓ ఐసిడిఎస్ పాల్గొనడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిజిఎన్పీడీసీఎల్ ఏ డి ఈ భూమేశ్వర్ డిపిఓ పిఆర్ కే ధనలక్ష్మి వివిధ శాఖల జిల్లా అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల కాలనీకి మహర్దశ!

- మూడు బోర్లు.. కొత్త విద్యుత్ స్తంభాలు.. వీధిదీపాలకు చర్యలు
- జర్నలిస్టులు ప్రజలు–ప్రభుత్వానికి వారధులు
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, అక్టోబరు 05 (వుదయం ప్రతినిధి) :**

వేములవాడలో నూతనంగా ఏర్పడుతున్న జర్నలిస్టుల కాలనీకి అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.సోమవారం జర్నలిస్టుల నివాస గృహాల సముదాయాన్ని సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వేములవాడ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ చైర్మన్ సయ్యద్ లాయక్ పాషా ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనకి గజమాల వేసి సత్కరించడంతో పాటు శాలువాతో ఘనంగా సన్మానించారు, జర్నలిస్టుల కాలనీ అభివృద్ధికి సహకరిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆది శ్రీనివాస్ నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులను ప్రారంభించారు. జర్నలిస్టులు ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న నేపథ్యంలో కాలనీలో తాగునీరు, విద్యుత్, వీధిదీపాలు తదితర మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నీటి సమస్య పరిష్కారానికి మూడు బోర్లు ఏర్పాటు చేయడంతో పాటు మోటార్లు బిగించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వైర్లు, వీధిదీపాలు బిగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గతంలో విద్యుత్ స్తంభాలు, వైర్ల కోసం భారీగా ఖర్చు చేయాల్సి వచ్చేదని, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీసుకున్న సరళీకృత నిర్ణయాలతో ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్ సదుపాయం సులభతరమైందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు కిలోమీటర్ పరిధిలో విద్యుత్ స్తంభాలు, వైర్లు ఉచితంగా ఏర్పాటు చేసే విధానం అమల్లో



ఉందన్నారు. ఇప్పటికే ఎన్‌పీడీసీఎల్ పరిధిలో సుమారు 2,800 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జర్నలిస్టుల కాలనీలో వనమహోత్సవం నిర్వహించి పెద్దఎత్తున మొక్కలు నాటాలని ఆది శ్రీనివాస్ సూచించారు. వేణుగోపాలస్వామి ఆలయానికి సమీపంలో, గుట్ట ప్రాంతం పక్కన ప్రకృతి రమణీయ వాతావరణంలో కాలనీ ఏర్పడుతున్నందున పచ్చదనం పెంచితే నివాసానికి మరింత ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు.

**ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చేది మీడియానే..**

జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆది శ్రీనివాస్ అన్నారు. దేశంలో జర్నలిజానికి ఫోర్త్ ఎస్టేట్‌గా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల గౌరవం, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. జర్నలిస్టుల అకాడమీ చైర్మన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమం, గౌరవం కోసం రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు,కాలనీ నిర్మాణ సమయంలో ఎదురయ్యే సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

# ఇంట్లో చొరబడి బంగారం వెండి చోరీ

**రామడుగు, 05 అక్టోబర్ (వుదయం ప్రతినిధి)**

ఇంట్లో చొరబడి బంగారం వెండి చోరీ చేసిన ఘటన రామడుగు మండల కేంద్రంలో చోటు చేసుకుంది పోలీసుల వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఎండి ఉస్మాన్ ఖాన్ కుటుంబ సభ్యులతో కలిసి కరీంనగర్ ఫంక్షన్ కి వెళ్లారు. సోమవారం ఇంటికి తిరిగి వచ్చేసరికి తలుపులు తెరిచి ఉండగా ఇంట్లో చోరీ జరిగినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి పోలీసులకు చేరుకొని సంఘటనకు సంబంధించిన ఆధారాలను సేకరించగా రెండున్నర తులాల బంగారం, 36 తులాల వెండి ఆభరణాలు కొంత నగదు దొంగిలించినట్లు గుర్తించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై కె.రాజు తెలిపారు.



# కబడ్డీ పోటీలను పరిశీలించిన కలెక్టర్

**వేములవాడ, అక్టోబరు 5 (వుదయం ప్రతినిధి) :**

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేములవాడ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బాల, బాలికల కబడ్డీ పోటీలను జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ సోమవారం పరిశీలించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి పోటీలను వీక్షించిన కలెక్టర్.. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. పోటీల నిర్వహణ తీరును, వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారుల వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పోటీల నిర్వహణకు చేసిన ఏర్పాట్లపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ నరాల శేఖర్, వేములవాడ ఆర్డీవో కేఎస్‌బీ కుమారి, తహసీల్దార్ జయంత్, కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వేధింపులపై మౌనం వద్దు.. షీ టీమ్‌కు సమాచారం ఇవ్వండి

**పెద్దపల్లి, అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి)**

వేధింపులకు గురైతే భయపడకుండా వెంటనే షీ టీమ్‌ను ఆశ్రయించాలని పెద్దపల్లి షీ టీమ్ సభ్యులు విద్యార్థులకు సూచించారు. రామగుండం సీపీ ఆదేశాల మేరకు షీ టీమ్ ఇన్‌చార్జి ఎస్ఐ ఎం. లావణ్య ఆధ్వర్యంలో పెద్దపల్లి శాంతినగర్‌లోని సింధూర ఐటీఐ కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీమ్ సభ్యురాలు స్నేహలత మాట్లాడుతూ.. తెలియని వ్యక్తులతో అప్రమత్తంగా ఉండటం, పోక్సో చట్టం, సోషల్ మీడియా ప్రభావం, టీనేజ్‌లో చోటుచేసుకునే శారీరక, మానసిక మార్పులు, మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సోషల్ మీడియాను బాధ్యతగా వినియోగించాలని, పరిచయం లేని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు.

మహిళలు, విద్యార్థుల భద్రత కోసం ప్రతిరోజూ బస్టాండ్‌లు, ప్రధాన చౌరస్తాలు, జనసమీకరణ ప్రాంతాలు, కళాశాలల వద్ద షీ టీమ్ నిఘా కొనసాగుతుందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు పాల్పడితే భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్



చేసి సమాచారం అందించాలని కోరారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో 100/112, ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయాలని సూచించారు. మహిళలు ప్రయాణ సమయంలో భద్రత కోసం T-Safe యాప్ను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రజిత, చైర్మన్ రోహిత్, ఉపాధ్యాయులు, షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండ

- ధర్మపురిలో 146 మంది లబ్ధిదారులకు సహాయ చెక్కుల పంపిణీ
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి,అక్టోబర్ 5(వుదయం ప్రతినిధి):**

ఆపదలో ఉన్న పేద,మధ్యతర గతి కుటుంబాలకు ముఖ్యమం త్రి సహాయనిధి ఒక పెద్ద భరో సానిస్తోందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమ వారం ధర్మపురిలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో నియోజక వర్గంలోని అర్హులైన నూట నల భై ఆరు మంది లబ్ధిదారులకు మొత్తం 49లక్షల21వేల400 రూపాయల విలువైన సహాయ చెక్కులను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మా ట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దే శంతో ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరో సా కల్పిస్తోందని తెలిపారు. ని యోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్క పేద వాడికి ప్రభుత్వ సంక్షే మ పథకాలు,సహాయ కార్యక్ర మాలు



ఎలాంటి ఆలస్యం లేకుం డా అందేలా ప్రత్యేక చొరవతీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి అర్హత గల లబ్ధిదారుడికి చేరేవ రకు నిరంతరం శ్రమిస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో స్థానిక ప్రజాప్రతినిధు లు,పార్టీ నాయకులు,కార్యక ర్తలు, సంబంధిత శాఖల అధి కారులు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కరీంనగర్ కలెక్టరేట్లో ఘనంగా గడ్డం వెంకటస్వామి(కాకా)జయంతి వేడుకలు

**కరీంనగర్ అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి):**

కార్మికులు, పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన కార్మిక పక్షపాతి, సామాజిక సేవకుడు గడ్డం వెంకటస్వామి (కాకా) అని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతిని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ తో పాటు పలువురు అధికారులు కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.దేశ ప్రగతికి కార్మికులే పునాది అనే బలమైన విశ్వాసంతో పనిచేసిన గొప్ప వ్యక్తి అని, కార్మికులకు డిగ్నిటీ ఆఫ్ లేబర్ గౌరవం లభించాలనే భావనతో వెంకటస్వామి చేసిన సేవలను పలువురు కొనియాడారు. సమాజంలోని అసమానతలను రూపుమాపేందుకు విశేషంగా కృషి చేశారని, ప్రతి మనిషి మనుగడకు ఆహారం, దుస్తులు, నివాసం అత్యంత ముఖ్యమైనవని గుర్తించి, పేదలు, గుడిసెల్లో నివసించే ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

# 2006 -2007 వ సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**20 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు సంతోషంతో ఆనందాలతో సాగిన ఆత్మీయ సమ్మేళనం**



**నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి, అక్టోబర్ 5**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20 సంవత్సరాల క్రితం ఒకే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు చాలా కాలం తర్వాత ఒకచోట చేరి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ విద్యాభ్యాసంలో పాఠశాల, అప్పటి ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహం, క్రమశిక్షణ, విలువలు తమ జీవితంలో ఎంతో ప్రభావం చూపాయని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించి, వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ, తమ వద్ద విద్యనభ్యసించిన విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడి మంచి స్థానాల్లో ఉండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల విజయమే ఉపాధ్యాయులకు నిజమైన సంతృప్తి అని పేర్కొన్నారు. పాఠశాల రోజుల్లో విద్యార్థులతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, 20 సంవత్సరాల తర్వాత అందరం ఒకచోట కలుసుకోవడం ఎంతో ఆనందంగా, భావోద్వేగంగా ఉందన్నారు. పాఠశాలలో గడిపిన బాల్య జ్ఞాపకాలు, స్నేహితులతో కలిసి గడిపిన సమయం, ఉపాధ్యాయుల మందలింపులు, ప్రేమాభిమానాలు ఇప్పటికీ తమ మదిలో చెరిగిపోలేదన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు భవిష్యత్తులోనూ పాఠశాలతో అనుబంధాన్ని కొనసాగిస్తూ, ప్రస్తుత విద్యార్థులకు తమవంతు సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించుకున్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులు సుమారుగా అక్షరాల 20000 రూపాయలు స్కూల్ బోర్డు తయారు చేపించి ఆరోజే స్కూలు ఆవరణంలో ఏర్పాటు చేశారని స్థానిక ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి తెలిపారు . 2004, 8వ తరగతిలో 140, మంది తో మొదలైన విద్యార్థులు తదుపరి పదవ తరగతి వచ్చేసరికి 106 మందితో పదవ తరగతి పరీక్షలు పూర్తిచేసుకుని 20 సంవత్సరాలుగా ఆయా ప్రాంతాలలో ఉద్యోగ బాధ్యతలలో గవర్నమెంట్ ఉద్యోగులుగా,వ్యవసాయ రంగం, వ్యాపార రంగం, ప్రైవేటు ఉద్యోగులుగా, స్థిరపడ్డారని విద్యార్థిని విద్యార్థులు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫోటోలు దిగుతూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఎంతో ఆత్మీయంగా ఆటపాటలతో ఉపాధ్యాయులు విద్యార్థులు నిత్య ప్రదర్శనలతో సాగిన ఈ సమ్మేళనం పూర్వ విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చదువు చెప్పిన గురువులు నార్కట్పల్లి మండల ఎంఈఓ కూకుట్ల నరసింహ,కవిత, వెంకట్ రెడ్డి, శంభు లింగం, సత్యబాబు, కృష్ణయ్య, విశ్రాంతి ఉపాధ్యాయులు వెంకటయ్య, జనార్ధన్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ 61 ఇండ్లపై ప్రజల్లో నెలకొన్న ఊహాగానాలను తొలగించండి

- అసలైన లబ్ధిదారులకే ఇండ్లు వచ్చేలా చూడండి
- లబ్ధిదారుల పక్షాన జిల్లా కలెక్టర్ ను కోరిన మాజీ కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ

**జగిత్యాల అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి)**

తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతిష్టాత్మకంగా తీసుకొని జగిత్యాల పట్టణంలో 4560 ఇండ్ల నిర్మాణం చేపట్టి పూర్తిస్థాయిలో నిర్మాణమైన 3722 ఇండ్ల పట్టాలను తేదీ 3 10 2023 రోజున అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది కానీ అప్పుడు ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు వేరే ఊర్లలో నివసించే 61 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ చేయడంతో ఆ సమయంలో ఎంక్వయిరీ చేసి ఆ 61 పట్టాలను రద్దు చేశారు తిరిగి వాళ్ళ రద్దు చేసిన పట్టాల స్థానంలో 61 మంది బడుగు బలహీన వర్గాలు ఇల్లు లేని నిరుపేదలకు ఎంక్వైరీ చేసి తేదీ 3 10 2023 రోజున ఉన్న తేదీతో పట్టాలను ఇచ్చి అధికారులు వాటిని ఆన్లైన్లో చేయడం మర్చిపోవడంతో వారు గత నెల నాలుగు తొమ్మిది 2026న హౌసింగ్ అధికారుల ఎంక్వైరీ కొరకు వెళ్లి మీ పట్టాలు ఆన్లైన్లో లేవు రద్దు చేస్తాం మీరు ఇల్లు ఖాళీ చేయాలని తెలియజేయడంతో గత నెల 7 9 2026న ప్రజావాణిలో దరఖాస్తులు ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటివరకు ఇట్టి సమస్య పరిష్కారం చేయలేరు ఇప్పటికైనా అధికారులు 61 మందికి సంబంధించి కేటాయించిన ఇంటి నెంబర్లను బహిర్గతం చేసి ప్రజల్లో నెలకొన్న భయాందోళన తొలగించాలని అధికారులు అక్కడ తాళం వేసి ఉన్న ఇండ్ల కు "×" మార్క్ రెడ్ కలర్ తో వేయడం ఆ ఇండ్లను తొలగించినట్లు చెప్పడంతో రెక్కాడితే కాని డొక్కాడని ప్రజలు పనులకు వెళ్లకుండా ఇంటి వద్దనే ఉండాల్సిన పరిస్థితి కావున ఈ 61



ఇంటికి సంబంధించిన పట్టాలను వెనువెంటనే ఆన్లైన్ చేసి సమస్యకు పరిష్కారం చూపాలని ఈ మధ్య వార్డులలో ఎమ్మెల్యే ప్రతి కౌన్సిలర్ను ఎల్ 2 కింద వార్డులో గల ఐదు నుండి ఆరు పేర్లను ఇవ్వాలని అడిగారని మరి అలాంటప్పుడు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న ప్రజల పరిస్థితి ఏంటని అక్కడ కౌన్సిలర్ వాళ్లకు కావాల్సిన వారివి అనుకూలంగా ఉన్న వారి పేర్లు ఇచ్చి అసలు లబ్ధిదారులను పక్కన పెట్టడం జరుగుతుంది ఇప్పటికైనా దీనిపై విచారణ జరిపి కేవలం ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చి ఆన్లైన్లో చేసుకున్న అసలైన లబ్ధిదారులకు ఇల్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని గత వారం పది రోజుల నుండి నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద 500 ఇండ్లు కేటాయింపులో తిరుగుతూ ఖాళీగా ఉన్న ఇండ్ల కొరకు కొంతమంది ప్రజలు వెళ్లి గుర్తించడం జరుగుతుంది మీకు వివరాలు ఎందుకు అని అక్కడున్న ప్రజలు అడిగితే ఖాళీగా ఉన్న ఇండ్లను గుర్తించి చెప్పితే ఆ ఇందులో ఉండేందుకు మాకు పట్టాలు ఇస్తామని అధికారులు చెప్పడం జరిగిందని వాళ్లు చెప్పుతున్నారంటా ఇట్టి పరిస్థితులకు కారకులు ఎవరు ? వేటిమీద కూడా పూర్తిస్థాయి విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని అసలు లబ్ధిదారులకు మాత్రమే పట్టాలు పంపిణీ చేయాలని అది కూడా గతంలో జరిగిన పద్ధతిలో ఉన్నతాధికారుల సమక్షంలో డ్రా తీసి మాత్రమే పంపిణీ చేయాలని లబ్ధిదారులు అందరి పక్షాన జిల్లా కలెక్టర్ ను కోరినట్లు జయశ్రీ తెలిపారు.

# హరిపురంలో పండుగ వెలుగులు

**బతుకమ్మ,దసరా వేడుకల నేపథ్యంలో ఎల్ఈడీ బల్బుల ఏర్పాటు**

**ముత్తారం అక్టోబర్ 05(వుదయం ప్రతినిధి):**



బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాలను పురస్కరించుకొని ముత్తారం మండలం హరిపురం గ్రామంలో ప్రత్యేకంగా ఎల్ఈడీ వీధి దీపాలను ఏర్పాటు చేశారు.గ్రామ సర్పంచ్ మెంగని సమత తిరుపతి ఆధ్వర్యంలో గ్రామంలోని వివిధ వాడల్లో ఉన్న విద్యుత్ స్తంభాలకు సిబ్బందితో కలిసి ఎల్ఈడీ బల్బులు అమర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మెంగని సమత తిరుపతి మాట్లాడుతూ,పండుగల సమయంలో గ్రామ ప్రజలు రాత్రివేళల్లో సౌకర్యవంతంగా సంచరించేందుకు,భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.గ్రామంలో వెలుతురు సమస్యలు లేకుండా అన్ని ప్రధాన వీధులు,కాలనీలలో విద్యుత్ దీపాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు.పండుగల సందర్భంగా గ్రామం ఆహ్లాదకరమైన వాతావరణంలో కళకళలాడేలా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని,ప్రజలు కూడా పరిశుభ్రత పాటిస్తూ ఉత్సవాలను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. గ్రామస్తులు సర్పంచ్ చేపట్టిన చర్యలను అభినందిస్తూ,పండుగల వేళ గ్రామంలో మెరుగైన వెలుతురు అందుబాటులోకి రావడం ఆనందంగా ఉందని తెలిపారు.

# నల్గొండ కలెక్టర్ కు వినతి పత్రం సుమారు రూ.4,97,000 బకాయి

**పుట్టలగడ్డతండా గ్రామ మాజీ సర్పంచ్ రుపావత్ భాష నాయక్**

**నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 05**

నల్గొండ జిల్లా దామచర్ల మండలం పుట్టల గడ్డ తండా గ్రామపంచాయతీ నేడు పుట్టలగడ్డతండా గ్రామ మాజీ సర్పంచ్ రుపావత్ భాష నాయక్క లెక్టర్ కి సమర్పించిన వినతిపత్రంగా లేఖలో గ్రామపంచాయతీకి సంబంధించిన అభివృద్ధి పనులు/పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించాల్సి ఉన్న విషయం ప్రధానంగా ప్రస్తావించబడింది. లేఖలో M.B. No. B/231/2022, M.B. No. B/1033/2022, M.B. No. B/1030/2022 అనే మెజర్‌మెంట్ బుక్ నంబర్లు స్పష్టంగా ఉన్నాయి. ఈ పనులకు సంబంధించి సుమారు రూ.4,97,000/- బకాయి/చెల్లించాల్సిన మొత్తం ఉందని సంబంధిత పనులు పూర్తయినప్పటికీ వాటికి సంబంధించిన బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతోందని ఫిర్యాదు/విన్నపం చేశారు. అధికారులు పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేఖలో జిల్లా స్థాయి అధికారులు, ముఖ్యంగా DPO (District Panchayat Officer) కార్యాలయానికి సంబంధించిన చర్య అవసరమని సూచన ఉంది. చివరలో 03 M.B. జిరాక్స్ కాపీలు జతపరిచినట్లు పేర్కొనబడింది. లేఖపై అధికారుల రాత లేఖపై నీలిరంగు పెన్నుతో: "DPO, Nalgonda clear pending Bills on priority." అని రాసి ఉంది.

అంటే ఈ లేఖను నల్గొండ DPOకి పంపించి, పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రాధాన్యతగా పరిశీలించి క్లియర్ చేయాలని అధికారికంగా గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతూ వినతి పత్రం అందజేశారు.

# సబ్-ఇన్ స్పెక్టర్ పోలీస్ కానిస్టేబుల్స్ ఉచిత ప్రీలిమినరి ఎగ్జామినేషన్ రెసిడెన్సియల్ కోచింగ్

**మూడు నెలల పాటు శిక్షణ**

**జగిత్యాల అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి)**

పోలీసు శిక్షణా సంస్థలలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సబ్-ఇన్స్పెక్టర్ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాల కొరకు జగిత్యాల జిల్లాలోని అర్హులైన ఎస్సి ఎస్టి బిసి మైనారిటీ నిరుద్యోగుల అభ్యర్థులకు మూడు నెలల పాటు ఉచిత ప్రీలిమినరి ఎగ్జామినేషన్ రెసిడెన్సియల్ శిక్షణకు డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థుల నుండి ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తులు కోరబడుచున్నవి అభ్యర్థుల ఎంపిక స్టడీ సర్కిల్ రిజర్వేషన్ రేషియో ప్రకారం డిగ్రీ మార్కుల ఆధారంగా ఎంపిక చేయబడును అభ్యర్థులు తమ దరఖాస్తుతో పాటు వారు దరఖాస్తు చేసిన ఎస్ఐ పిసి రిజిస్ట్రేషన్ ఫారం ఎస్ ఎస్ సి ఇంటర్మీడియట్ డిగ్రీ టీసీ కులం ఆదాయం నివాస హానరరీ డైరెక్టర్ టీ జీ ఎస్ సి స్టడీ సర్కిల్ తులసినగర్ జగిత్యాల నందు సమర్పించవలెను ఆఫ్ లైన్ దరఖాస్తులు స్వీకరణకు చివరి తేది 7 10 2026 సాయంత్రం 5 గంటల వరకు ఇతర వివరముల కొరకు 6303554770 ఫోన్ నెంబర్ను సంప్రదించగలరు